RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :118 బుధవారం , ఆగష్టు 13, 2025, పేజీలు -20 వెల :5/-







# చందానగర్‌లో భారీ దోపిడీ

## రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు ముమ్మరం

- ఖజానా జ్యూవెలర్స్‌పై కాల్పులు
- బంగారం, వెంటి, నగదు అపహరణ

హైదరాబాద్,ఆగస్ట్12: హైదరాబాద్ మహా నగరంలో ఓ జ్యూవెలరీ షాపులో కాల్పులు జరిపిన దుండగులు భారీ దోపిడీకి ఒడిగట్టారు. చందానగర్‌లోని ఖజానా జ్యూవెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు. - మిగతా2లో

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## హైదరాబాద్ విద్యార్థిని శ్రీజావర్మ దుర్మరణం

హైదరాబాద్,ఆగస్ట్12: 2లో




అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని మృతి చెందింది. ఎంఎస్ కోసం అమెరికా వెళ్లిన శ్రీజావర్మ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. శ్రీజావర్మ ఈ మధ్యే ఎంఎస్ పూర్తి చేసింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వచ్చి భోజనం చేసేందుకు కారులో రెస్టరంట్‌కు వెళ్లింది. భోజనం చేసి తిరిగి వస్తుండగా ఆమె వాహనాన్ని ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీజా వర్మ తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో శ్రీజా వర్మతో పాటు ఆమె స్నేహితురాలు కూడా ఉన్నట్లు- సమాచారం. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా రామారుకల గ్రామానికి చెందిన శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజా వర్మ, శ్రేయా వర్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



# బిఆర్‌ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

## భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసినట్లు ప్రకటన
## త్వరలోనే మళ్లీ సభ నిర్వహణ తేదీ ప్రకటిస్తామన్న గంగుల

కరీంనగర్,ఆగస్ట్ 12: కరీంనగర్ వేదికగా బిఆర్‌ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను వాయిదా వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్‌ఎస్ పార్టీ కదనభేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు- ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కదన భేరి సభను వాయిదా వేసినట్లు- తెలిపారు · మిగతా2లో

# 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

-అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష
-కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు


2లో

# తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

-ఉరుములు,మెరుపులతో వానలు పడతాయ్ -ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు -ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ -భారీగా నీటి చేరికతో సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదలనీట మునిగిన వరంగల్ జంటనగరాలు -మత్తడి పోస్తున్న పలు గ్రామాల చెరువులు -పొంగి ప్రవహిస్తున్న ఆకేరు వాగు 2లో

# రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

-వనరులను సద్వినియోగం చేసేలా ప్రణాళికలు
-అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సౌకర్యాలు
-అటవీశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



హైదరాబాద్,ఆగస్ట్ 12: రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. · మిగతా2లో

# మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

## పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన



నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలు పాక్‌కు చాలా నష్టం కలిగించాయి. 2లో

# మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు

-ఇద్దరం అన్నదమ్ములం సమర్థులమే అని వ్యాఖ్య-
-ఖమ్మంకు లేని నిబంధన నల్లగొండకే ఎందుకో-


వివరాలు 2లో



# రేవంత్‌రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్

## బిసి రిజర్వేషన్లతో పాటు...స్థానిక ఎన్నికలు
## గెలుపు కోసం బిఆర్‌ఎస్, బిజెపిల వ్యూహాలు

హైదరాబాద్,ఆగస్ట్12: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య వంటి సమస్యలు ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమయం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటుంది.దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మంత్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉంది. సొంతంగా సమీక్షలు, పాదయాత్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతున్నారు. జూబ్లీహిల్స ఉప ఎన్నికలో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలలం చేసుకోవాల్సి ఉంటుంది. · మిగతా2లో

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

## -సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత-

హైదరాబాద్,ఆగస్ట్12: సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రశ్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రశ్మీ పెరుమాళ్.విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రశ్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని




పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు- డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ ఒ÷ఎఎ పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రశ్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని... మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా స్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు- ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు. 9 నెలల తర్వాత వైజాగ్‌లో డెలివరీ చేసి.. ఆ శిశువును సరోగసీ ద్వారా పుట్టిన పాప అని చెప్పి దంపతులకు అప్పగిస్తారని నార్త్ జోన్ డీసీపీ రశ్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

# ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి

## లంచం తీసుకుంటుండగా పట్టివేత



వికారాబాద్,ఆగస్ట్ 12(ఆర్‌ఎన్ఎ): తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ గుబులు పుట్టిస్తోంది. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. తాజాగా వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులకు ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు . నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి మహిళా ఉద్యోగి సుజాత 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది . కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ప్రభుత్వం ఫ్రీహ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ ఫ్రీ నంబర్ కు, వాట్సాప్ నంబర్ ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.




# బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు

హైదరాబాద్, ఆగస్టు 12 కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇవాళ (మంగళవారం) లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్ఠను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల(ఆగస్టు) 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరఫు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హెూదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్ఠను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు మాజీ మంత్రి కేటీఆర్. 2లో

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

శ్రీనివాస్ వర్మ దంపతులు బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం నగరానికి వలస వచ్చారు. మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీకృష్ణానగర్‌లో నివాసముంటున్నారు. శ్రీనివాస్ వర్మ డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. ఆయన భార్య ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. వీరి పెద్ద కుమార్తె శ్రీజా వర్మ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. శ్రీనివాస్ వర్మ చిన్న కుమార్తె శ్రేయా వర్మ సైతం ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లింది. ఈ వార్త తెలియడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

## బిఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

-మొదటిపేజీ తరువాయి

అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. తొలుత ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కదన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంనిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది. అయితే వర్షాల కారణంగానే బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు- జరుగుతున్నాయని, అయితే.. వాతావరణ శాఖ చెప్పిన అంశాలను పరిగననలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా పేర్కొన్నారు. భేరి ఎప్పుడు నిర్వహించే విషయాన్ని.. తదుపరి ప్రకటిస్తామని, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని ఆ ప్రకటనలో కోరారు.

## రేవంత్‌రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్

-మొదటిపేజీ తరువాయి

ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడు కుంటారు. అలాగే పదిమంది ఎమ్మెల్యలే వ్యవహారంలో తేడావచ్చి ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. అందుకే సాధారణ ఎన్నికల కన్నా, ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికలు సవాల్‌గా మార నున్నాయి. బిసి రిజర్వేషన్లు ప్రకటించి, కేంద్రానిదే తప్పంటూ బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు కూడా ఫలించవని తెలుసుకోవాలి. బిజెపి ఈ విషయంలో రేవంత్‌ను చెండాడేందుకు ఇప్పటికే రకరకాలుగా విమర్శలు చేస్తోంది. రిజర్వేషన్ల గండం ఎలా గట్టెక్కుతారన్నది కూడా ఇక్కడ ముఖ్యమే. చావోరేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం కావాల్సిన తరుణమిది. రానున్న ఎన్నికలో ఎక్కడ ఓటమిపాలైనా రేవంత్‌రెడ్డి ప్రతిష్టకే భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. జూబ్లీహిల్స్‌కు సంబంధించి ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇకపోతే జూబ్లీహిల్స్ రాజకీయం క్షేత్రస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ఉప ఎన్నికల పోరును కార్యక్షేత్రంలోనే తేల్చుకునేందుకు సమాయత్తమవుతున్నాయి. విపక్ష బిఆర్ఎస్ కూడా ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

## బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలు ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోపాటు ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే కేంద్రమంత్రి పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లైంట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకూ ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపై అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీసులో కేటీఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీసులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబసభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీసులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు.

## 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# చందానగర్‌లో భారీ దోపిడీ

-మొదటిపేజీ తరువాయి

షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌడ్ల కాల్పులు జరిపారు దుండగులు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి కేటుగాళ్లు ఉడాయించారు. షాపు సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు- గుర్తించారు. ఈ మేరకు జిల్లా సరిహద్దు పోలీసులను అలర్ట్ చేశారు. కాగా, నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ వెల్లడించారు. కెపిహెచ్‌బిలో దోపిడీకి పాల్పడిన ముఠానే ఖజానా జ్యువెలర్స్‌లోనూ కాల్పులు జరిపి దొంగతనం చేసినట్లు- తెలిపారు. 20 తులాల బంగారం, రూ.3లక్షలను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా, ఖజానా జ్యువెలర్స్‌లో భారీగానే గోల్డ్ చోరీ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఎదురుతిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఆరుగురు దుండగులు.. రెండు రౌండ్ల ఫైరింగ్ జరిపారు. తొలుత తుపాకీతో బెదిరించిన దుండగులు.. సిబ్బందిని లాకర్ కీ అడిగారు. వారు కీ ఇవ్వకపోవడంతో డిప్యూటీ- మేనేజర్‌పై కాల్పులు జరిపారు. లోపల బంగారు ఆభరణాలకు సంబంధించిన స్టాల్స్ విరగ్గొట్టి సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడ్డారు. నగల దుకాణ సిబ్బంది భయంతో పోలీసులకు కాల్ చేశారు. ఈక్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి దుండగులు పారిపోయారు. నిందితుల కోసం పది బృందాలను ఏర్పాటు-చేసి గాలిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు దొంగల ముఠా దుకాణంలో చొరబడిందని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బంగారు ఆభరణాలు ఉన్న కౌంటర్లను దుండగులు తెరవలేకపోయారని పేర్కొన్నారు. వెండి ఆభరణాలు ఉన్న కౌంటర్లు ధ్వంసం చేసి వెండి వస్తువులు ఎత్తుకెళ్లారని తెలిపారు. వెండి ఎంత ఎత్తుకెళ్లారనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదన్నారు. బుల్లెట్ గాయమైన డిప్యూటీ- మేనేజర్ పరిస్థితి బాగానే ఉందని వివరించారు.

# తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

హైదరాబాద్,ఆగస్ట్ 12(ఆర్ఎన్ఎ):

తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, ఆరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం- ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గొల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గొల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలో బుధవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్ధిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అందుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ - టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సీఎం ఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు- చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అటవీ శాఖలో అధికారుల కొరతపైనా సీఎం ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు. అటవీ శాఖలో ప్రమోషన్లు... ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎలుసింగ్ మేరు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు

నల్గొండ,ఆగస్ట్12:

మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మరోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినేట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో కలిసి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన నియోజకరవ్గం మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తనకు అన్యాయం జరిగినట్లేనని రాజ్ గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని.. గత ప్రభుత్వానికి చెప్పానని.. ఈ ప్రభుత్వానికి కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది, మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ.. అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని కోరారు. తనకు మంత్రి పదవి ఇస్తామన్నమాట ఆలస్య మైందని.. సమీకరణాలు కుదరటం లేదని ఇప్పుడు ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. తనకు మంత్రి పదవి ఇవ్వడం ఎందుకు కుదరటం లేదు.. ఆ సమీకరణలు రాకుండా ఎవరడ్డుకుంటున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే సమయంలో మంత్రి పదవి ఇస్తాననే తీసుకున్నారని గుర్తుచేశారు. అప్పుడు తాము ఇద్దరం అన్నదమ్ములం కాంగ్రెస్‌లోనే ఉన్నామని తెలియదా అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో మంత్రి పదవి ఇస్తానని రెండోసారి హామీ ఇచ్చారని.. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలో తాము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని గుర్తులేదా అని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రశ్నించారు.ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా కొంతమంది నేతల పరిస్థితి ఉందని విమర్శించారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు కదా అని ప్రశ్నించారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా అని నిలదీశారు. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి పదవి ఇవ్వడానికి ఆలస్యమైనా సరే తాను ఓపిక పడుతానని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చారు.. ఇచ్చినప్పుడు ఇవ్వండి. ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి హామీ ఇచ్చినప్పుడు తెలియదా? అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి? ఆలస్యమైనా సరే ఓపిక పడుతున్నా? అని అన్నారు.

## మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీమంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్ధానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు మీతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సింధు నదీ జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది. దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామని అన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు. ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్‌ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతారహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్ చేసింది. పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.తాజాఆ బిలావల్ భుట్టో వ్యాఖ్యలుకూడా ప్రజలను రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

# భవితకు నవోదయం మన కోదాడలో

-ఫలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కృషి-

-19.12 ఎకరాల్లో శాశ్వత భవనం ఏర్పాటు -

-భవన నిర్మాణానికి 50 కోట్లు మంజూరు -

కోదాడ: ఆగష్టు12( తెలంగాణ పత్రిక ):



గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సామాజిక అంశాలు,మానవతా విలువలు నేర్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జవహర్ నవోదయ విద్యాలయం కోదాడ పట్టణంలో ఏర్పాటు చేయునట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామీణ భారతంలో ప్రతిభ ఉండి ఆర్థిక పరిస్థితి సహకరించక అవకాశాలు లేని విద్యార్థులను ఈ నవోదయ విద్యాలయ సంస్థల ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుంది. సూర్యాపేట జిల్లాకు మంజూరు చేసిన నవోదయ విశ్వ విద్యాలయాన్ని కోదాడలో ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినది. పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ వద్ద ఉన్న కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన స్థలంలో 19.12 ఎకరాల స్థలాన్ని నవోదయ స్కూలుకు కేటాయించారు.ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఉచిత భోజనం,వసతి,పాఠ్యపుస్తకాలు, దుస్తులు ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసి విద్యాసంస్థల్లో విద్యను అందించనున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాల్లో సి బి ఎస్ సి సిలబస్ లో బోధన అందిస్తారు. పాఠశాలలో అకాడమిక్ బ్లాక్, అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ తో పాటు, బాల బాలికలకు వేరువేరు వసతి గృహాలు,పాఠశాల సిబ్బందికి నివాస సముదాయాలు, క్రీడా మైదానం వంటి సదుపాయాలు ఆవరణలో ఉండబోతున్నాయి.ఈ విద్యాలయం భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 50 కోట్లు మంజూరు చేసినది.త్వరలోనే టెండర్ల ప్రక్రియను ఏర్పాటుచేసి నిర్మాణ పనులను రెండేళ్లలోపే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ నవోదయ విద్యాలయానికి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరించను న్నారు. కోదాడ నియోజకవర్గానికి నవోదయ విద్యాలయ మంజూరుకు కృషి చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లకు నియోజకవర్గ ప్రజలు, విద్యావంతులు హర్షం వ్యక్తం చేశారు.

# భారతదేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

విద్య హక్కు – అందరికీ హక్కు

విద్యార్థి ఐక్యం – దేశానికి బలమైన పునాది

బోథ్ మండల అధ్యక్షులు మున్సిఫ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ – ఆగష్టు 12 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్, మండలం లో ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) స్థాపన దినోత్సవాన్ని మన బోథ్ మండలంలో మంగళవారం రోజు నా.. ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల..ఏఐఎస్ఎఫ్.. అధ్యక్షులు మున్సిఫ్ స్వయంగా హాజరై ఏఐఎస్ఎఫ్...జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడిన మున్సిఫ్ , ఏఐఎస్ఎఫ్ భారతదేశంలో ఏర్పడిన మొదటి విద్యార్థి సంస్థ అని గర్వంగా తెలిపారు. 1936లో స్థాపించబడిన ఈ విద్యార్థి సంఘం దేశంలోని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, విద్యలో సమానత్వం కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తూ వస్తోందని అన్నారు.స్వాతంత్ర్య సమరంలో విద్యార్థులను ముందుకు నడిపిన చారిత్రాత్మక శక్తి ఏఐఎస్ఎఫ్ అని గుర్తు చేశారు. ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులు దేశ భవిష్యత్తు. వారిలో చైతన్యం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించుకోవాలి. ఏఐఎస్ఎఫ్ కేవలం విద్యాసంస్థల సమస్యలకే పరిమితం కాకుండా, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రతి విద్యార్థి హక్కు రక్షణ కోసం, ఉపాధి అవకాశాల కోసం, ఉచిత మరియు నాణ్యమైన విద్య కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని అన్నారు. కార్యక్రమంలో మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు, సభ్యులు మాట్లాడి, ఏఐఎస్ఎఫ్ చరిత్రను స్మరించుకున్నారు. దేశంలో విద్యా వ్యవస్థను బలపరిచే విధంగా, సామాజిక అసమానతలను తగ్గించే విధంగా విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ప్రారంభంలో జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు నినాదాలు గర్జించారు. "విద్య హక్కు – అందరికీ హక్కు", "విద్యార్థి ఐక్యం – దేశానికి బలమైన పునాది" వంటి నినాదాలతో వేదిక ఉత్సాహంగా మారింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ స్థాపకులు, పూర్వ నాయకులు, మరియు ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ మాజీ అధ్యక్షుడు బి గోవర్ధన్. అధ్యక్షుడు. మున్సిఫ్. నరేష్. కార్తీక్. ముక్రమ్ విద్యార్థులు శివ. అరుణ్. సిద్ధార్థ్. నిశాంత్ పాల్గొన్నారు

## అల్పాహారం విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ : ఆగస్టు 12(తెలంగాణ పత్రిక)



మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ నివాసగృహంలో అల్పాహారం విందుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజన్ గౌడ్ వారి సోదరుడు కౌడిన్య సంఘం రాష్ట్ర ప్రభుత్వ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది కే ఎల్ ఎన్ ప్రసాద్ గౌడ్ , కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజన్ గౌడ్ తల్లిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇరువురు సోదరులకు సూచించారు. ఈ సందర్భంగా అంజన్ గౌడ్ గత కొన్ని ఏండ్లుగా జర్నలిస్టులు పడుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పనిసరిగా ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. గత ప్రభుత్వ%శీ% హయాంలో జర్నలిస్ట్ లకు ఎలాంటి మేలు జరగలేదని కేవలం ఉత్తమ్ పద్మావతి దంపతుల వల్లనే జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారం అవుతాయని అంజన్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి, కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, నాయకులు ఎడవెల్లి బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, తుమాటి నాగిరెడ్డి,కోసూరి నరేష్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

రాయికల్ ఆగష్టు 12(తెలంగాణ ప్రతిక):



అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ప్రతిభ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్నేషనల్ ప్రతిభ అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగాధరి సురేష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేసిన వారికి విశ్వమాత మదర్ థెరిస్సా ఇంటర్నేషనల్ ప్రతిభ పురస్కారం, తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ నేషనల్ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య ఉత్తమ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య సమర యోధుడు కొమురం భీమ్ ఉత్తమ ప్రతిభ పురస్కారం , సమరయోధురాలు చాకలి ఐలమ్మ ఉత్తమ ప్రతిభ పురస్కారం తదతర మహనీయులు పేరిట పురస్కారాలతో సత్కరించి , వారి సేవలను అభినందిస్తూ వారిని ప్రోత్సహించడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు.సామాజిక సేవా, పర్యావరణ సంరక్షణ, చెట్ల పెంపకం, కాలుష్య నివారణ, ఆధ్యాత్మికం,జానపద, శాస్త్రీయకళలు, సాహిత్యం,సంగీ,గానం, నాట్యం,చిత్రకళ, ఫోటో గ్రఫీ,నీటిని, దర్శకత్వం,విద్య, వైద్యం,క్రీఙూ, వృత్తి కళ, సినిమా రంగం షార్ట్ ఫిలిం, యూట్యూబర్స్,గ్రామ సేవా సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ఎంపీటీసీలు,నాటన రంగం తదితర రంగాలకు చెందిన వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆగష్టు 20 తేదీ 2025 వరకు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. అవార్డును ప్రధానం అందించే వేదిక రవీంద్ర భారతి 28-8-2025 తేదీన మధ్యాహ్నం 12 గంటల నుండి 5 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.మరికొన్ని వివరాలకు 6302908528 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.షరతులు వర్తిస్తాయని తెలిపారు.

# పెండింగ్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

-పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు12 ( తెలంగాణ పత్రిక )



జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.సిసి రోడ్లు, ఆసుపత్రి మరమ్మత్తులు, సబ్ సెంటర్ల నిర్మాణం పనులు పురోగతి వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పూర్తిచేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం గా ఏర్పాటు చేయాలి.

గుండాల, తెలంగాణ పత్రిక:



నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మోత్కూరు మండలాన్ని ఆత్మకూరు అడ్డగూడూరు మోత్కూర్ గుండాల మోటకొండూర్ మండలాలతో నూతన మోత్కూర్ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభుదాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో మారుమూల ప్రాంతమైన మోత్కూర్ మండలాన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతర బోయిన సత్యనారాయణ, కొయ్యలకర్ జహంగీర్, కలిమెలా నర్సయ్య, లింగస్వామి, ఎస్ మస్తాన్, స్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దంతానపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్వాహకం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 11 :-



ఎవరు డబ్బులు ఇస్తే వాళ్ళ వాడకే చెత్త ట్రాక్టర్ పంపిస్తున్న కార్యదర్శి దొంగ చాటుగా డబ్బులు తీస్కొని రాత్రి ట్రాక్టర్ పంపిపించి చెత్త లేపుతున్న పంచాయతీ కార్యదర్శి ఎవరీ మాట వినని కార్యదర్శి ఎవరైనా ఎందుకు ఇలా చేస్తున్నారు అని గ్రామ ప్రజలు అడిగేతే నాకు అధికారం ఉంది మీ దిక్కున్న చోటు చెప్పుకోండి అని సమాధానం ఉస్తున్న పంచాయతీ కార్యదర్శి నాకు ఎవరు ఎం చేయలేరు అని సమాధానం చెపుతున్న పంచాయతీ కార్యదర్శి ఈ విషయం పైన జిల్లా అధికారులు వెంటనే స్పందించి తాగు చర్యలు తీసుకోవాలి లేని పక్షం లో........

## అర్హులైన రైతన్నలు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

-మండల వ్యవసాయ అధికారి గోపి కాంత్

వాంకిడి ఆగష్టు 12 (తెలంగాణ పత్రిక) :-



అర్హులైన ప్రతి రైతు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గోపికాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టా భూమి కలిగిన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. ఈ పథకం 14 ఆగస్టు 2018 నుంచి అమలులోకి వచ్చిందని, ఆపద సమయాల్లో వేలాది మంది రైతు కుటుంబాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరిందని తెలియజేశారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు పట్టాదారు రైతులకు బీమా పథకం అమలు కానుందని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.5 లక్షల వంతున ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన తెలిపారు. పథకానికి దరఖాస్తు చేసుకోవడం కోసం రైతులు ఈ నెల 13 తేదీ లోపు రైతు పేరిట ఉన్న పట్టాదారు పాసు పుస్తకం నకలు,రైతు ఆధార్ కార్డు నకలు, నామినీ ఆధార్ కార్డు నకలు రైతు బీమా ఫారం తో జత చేసి, స్వతహాగా రైతు మండల వ్యవసాయ కార్యాలయం లో వ్యవసాయ విస్తరణ అధికారికి ఇవ్వాలని సూచించారు. ఇదివరకే రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు రేషవేణి మహేష్ ఎంపిక

తెలంగాణ పత్రిక ఆగష్టు 12 ధర్మారం



ఢిల్లీలోని ఎర్రకోటలో ఆగస్టు 15న జరిగే 78 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల చారిత్రాత్మక కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేషవేణి మహేష్ తెలంగాణ రాష్ట్ర యువ ప్రతినిధిగా ఆహ్వానం అందింది. సామాజిక సేవా రంగంలో చేస్తున్న కృషికి నెహ్రూ యువ కేంద్ర, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ, భారత ప్రభుత్వం ఎంపిక చేసింది. దేశం నలుమూలల నుంచి 100 మంది యువకులను మేర భారత్ వాలంటీర్లుగా ఎంపిక చేసింది. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి సాయి చరణ్ మరియు మహేష్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలోను ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మేరీ మాటి, మేరీ దేశ్ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి ప్రాతినిధ్యం వహించారు. ఈ అవకాశం కల్పించిన అధికారులకు, దన్యవాదాలు తెలిపారు. అవకాశం పత్తిపాక గ్రామం యువకునికి వచ్చినందుకు యువశక్తి యూత్ సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు

## ప్రతినిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తా

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు, ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఉన్న డివిజన్ లలో మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న పనులు, కొత్తగా ప్రారంభమయ్యే పనుల మంజూరు కోసం ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్ళి వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో జిల్లా మెడికల్ అధికారులు ఆకస్మిక తనిఖీల వాళ్ళ డాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకొని సంబంధిత జిల్లా మెడికల్ అధికారులతో మాట్లాడి వాళ్ళ సమస్యను పరిష్కరించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో మరో అవినీతి తిమింగళం

**పెద్దపల్లి ప్రతినిధి ఆగష్టు 12 ( తెలంగాణ పత్రిక )**



పెద్దపల్లి జిల్లాలో అవినీతి సర్వేయర్ ఏసీబీ వలకు చిక్కారు. ల్యాండ్ సర్వే కోసం రూ10000 వేలు లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ పట్టుబడ్డారు పెద్దపల్లి మండల సర్వేయర్ సునీల్ ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. పక్కా సమాచారంతో మంగళవారం పెద్దపల్లి తహలాసిల్దార్ కార్యాలయంపై దాడి జరిపారు ఏసీబీ అధికారులు. బాధితుడి నుండి రూ. 10000 వేలు లంచం డిమాండ్ చేసిన సర్వేయర్.. డబ్బును తన అసిస్టెంట్ కు పంపమని కోరినట్లు తెలిపాడు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం నాగార్జున రెడ్డి అనే రైతు భూమి సర్వే చేసి పంచానమా ఇవ్వడానికి 10 వేలు సర్వేయర్ సునీల్ డిమాండ్ చేయగా సదరు రైతు ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు సర్వే యర్ సునీల్ అకౌంట్ ఫోన్ పే ద్వారా 10000 రూపాయలు ట్రాన్స్ఫర్ చేశారు. ఏసీబీ అధికారులు పకడ్బందీగా పట్టుకున్నారు.

## ఎల్లమ్మా చల్లంగ చూడవమ్మా

**-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి 8 వ వార్డు చంద్ర శేఖర్ రెడ్డి నగర్ శ్రీ ఎల్లమ్మ తల్లి కల్యాణం బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాస బోనాల జాతర కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, మునిసిపల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు కోల వేరేశం, వేణు గౌడ్, ఆకుల అశోక్, బాలకృష్ణ, కృష్ణ, లింగం గౌడ్, ఆనంద్, సాయి, అశోక్ గౌడ్, శ్రీనివాస్, రాము, జలంధర్, రాజ్ కుమార్, మునిసిప్పల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఆనబోయిన శ్రీకాంత్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండలం ను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి.

**గుండాల, తెలంగాణ పత్రిక:**



నూతన నియోజకవర్గాల ఏర్పాటులో భాగంగా 2026లో కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గుండాల మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసి అభివృద్ధి దిశలో నడిపించాలని జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఖలీల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలోవెనుకబడిన ప్రాంతమైన గుండాల మండలాన్ని గుర్తించి ప్రతి ఒక్కరు మండలఅభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

## సీ.యం రిలీఫ్ ఫండ్ చెక్కను అందచేసిన మందమర్రి కాంగ్రెస్ నాయకులు.

**మందమర్రి టౌన్ ఆగష్టు 12 (తెలంగాణ పత్రిక )**



మందమర్రి బి 1 క్యాంప్ కార్యాలయంలో మంత్రి వివేక్, ఆదేశాల మేరకు క్యాతనపెల్లి మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ కు చెందిన నిమ్మ రాజ్ కుమార్ కు 60,000/- రూ// చెక్కును అందించిన కాంగ్రెస్ నాయకులు.

# కేసీఆర్ పాలనలో పచ్చగా మారిన పల్లెలు

**-నేడు కాంగ్రెస్ పాలనలో అధ్వానంగా మారాయి**
**-కాంగ్రెస్ పాలన.. వద్దు.....కేసీఆర్ పాలనే... ముద్దు**
**-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 12 :-**





ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటినా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ..... నాడు బిఆర్ఎస్.. హయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయం లో పచ్చగా మారిన పల్లెలు నేడు కాంగ్రెస్ పాలనలో .. ఎడారిగా మారుతున్నాయి అని అన్నారు. ప్రజలు పల్లెలలో దోమల బెడదతో మలేరియా,చికెంన్ గుణ్య, విష జ్వరతో మళ్ళీ మంచానికి పరిమితం అవుతున్నారు. గత కేసీఆర్ హయంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు ఉండేవి గ్రామలు పచ్చదనం పరిశుభ్రతతో కళ కళలాడేవి ఇప్పుడు ఉన్న పరిస్థితి ఎక్కడ చూసినా విష జ్వరాలు ఎండిపోయిన పల్లె ప్రకృతి వనలు మురుగున పడ్డ గ్రామపంచాయతీ పాలనలె ఉన్నాయి అని అన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి,పాలన పై నిబద్ధత ఉంటే హామీ ఇచ్చిన విధంగా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి, గత రబీ కాలం నాటి రైతు బంధు రైతులకు వేసి,ఆరు గ్యారంటీలు అమలు చేయాలి అని అన్నారు..!!ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు,లిమండల కన్వీనర్ అల్లూరి శివ రెడ్డి,మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,అనిల్ అన్న యువ సైన్యం అధ్యక్షులు దేవేందర్ రెడ్డి,వీడీసీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,ఆదిముల్లా భూషణ్,ప్రతాప్ సింగ్,సురేందర్ రాథోడ్,గులాబ్ సింగ్,సంతోష్ సింగ్, వివిధ గ్రామాల సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**-ఆరోగ్యమే మహాభాగ్యం**
**-ఇచ్చోడ పీహెచ్ డా.. కిరణ్ కుమార్**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 12 :-**





ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలం లోని బాదిగూడ, ధాబా(కే) యందు మెడికల్-హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జలుబు దగ్గు జ్వరములను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరిగింది మరియు రక్తపోటు (బీపీ) మధుమేహం(షుగర్) వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది. గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని చెప్పడం జరిగింది. అలాగే వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్లు,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు. అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రశాంత్ ఎమ్మెలప్వా, ఉత్త0( హెచ్ఎస్ ) రాథోడ్ కైలాష్, సుభాష్ (హెల్త్ అసిస్టెంట్) వసంత్ సుభాష్ (బ్రీడింగ్ చాకర్స్ Chakkar,మరియుఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎదులాపురం జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

**- యూనివర్సిటీ ఏర్పాటు చెయ్యాలి అని వినతి పత్రం అందజేత**
**-మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్.**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 12 :-**



ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ బోథ్ మండల కేంద్రానికి చెందిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్, ఆర్ఐ సునీత లకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ అక్షర క్రమంలో ముందున్న ఆదిలాబాద్ జిల్లాలో నేటికీ యూనివర్సిటీ లేకపోవడంతో ఈ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, వరంగల్, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి చదువుకునే ఆర్థిక స్థోమత లేక మధ్యలోనే చదువును ఆపివేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పాత పది ఉమ్మడి జిల్లాల్లో యూనివర్సిటీ లేని ఎకైక జిల్లాగా ఆదిలాబాద్ నిలవడం బాధాకరమని ప్రభుత్వం తక్షణమే స్పందించి యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరారు. యూనివర్సిటీ ఏర్పాటు అయ్యే వరకు తమ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపడుతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో విక్రమ్ రాథోడ్,చంద్రకాంత్,విశాల్,ఆదిత్య,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు సీట్ల కేటాయింపు

**-జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్**

**పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు12 ( తెలంగాణ పత్రిక )**

2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తి చేశామని జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట) నందు ప్రవేశాల కొరకు లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ,జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేసామన్నారు. ఒకటవ తరగతిలో రాంపల్లి గ్రామానికి చెందిన కాదాసీ సిసిర, మేడిపల్లి గ్రామానికి చెందిన దొబ్బిలల అద్విత్ కుమార్ లను లక్కీ డ్రాప్ ద్వారా ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి మాధవి, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ కే నరేందర్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్**

**సదాశివపేట,ఆగస్టు 12, ( తెలంగాణ పత్రిక )**



సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను ఈనెల 20 నుండి 22 వరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజుల రామారావు మహారాజ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ తెలిపారు. మంగళవారం సదాశివపేట లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్ లను సిపిఐ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను ఈనెల 20వ తేదీ నుండి 22 వరకు హైదరాబాద్ గాజులరామారం మహారాజా గార్డెన్ లో జరగనున్నాయన్నారు. ఈ సమావేశానికి సంగారెడ్డి జిల్లా సదాశివపేట కొండాపూర్ మునిపల్లి మండలాల నుంచి సిపిఐ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుల లక్ష్మి, శివలీల బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## MLA మేఘన్న చేయూత

**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ ఆగస్టు 12**







మండల పరిధిలోని నాగరాల గ్రామంలో మొదటి సెంటర్ కు చెందిన ఏర్రోళ్ళ బాలమ్మ తేది 12/08/2025 నాడు ఉదయం మరణించడం జరిగింది.నాగరాల రెండవ సెంటర్ కు చెందిన పాటుమీది నర్సింహ్మామరణించడం జరిగింది. మూడవ సెంటర్ కు చెందిన మధుగని సాయమ్మ మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న నాయకులు నరేందర్ రెడ్డి వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికిసానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా MLA మేఘా రెడ్డి చెప్పగా నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డీ చేతులు మీదుగా ప్రతి కుటుంబానికి 5000 వేలు చోప్పున మూడు కుటుంబాలకు కలిపి 15000 వేల రూపాయలు ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది.మృతుని కుటుంబాలకి కాంగ్రెస్ పార్టీ ప్రభుతం ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపునఆకుటుంబాన్ని ఆదుకుంటామని నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఆ ఈ కార్యక్రమంలో శివనారాయణ శంకర్ శేఖర్ గోవిందు భాను ఎల్లస్వామి సి.కురుమయ్య సత్తి బాలకృష్ణి తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల- మిర్యాలగూడ ఆర్టీసీ టికెట్ల ధరలు పునః సమీక్షించాలి

-సిపిఐ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల: ఆగస్టు 12 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల మిర్యాలగూడకు కేవలం 15 కిలోమీటర్ల దూరం కి వసూలు చేస్తున్న టికెట్ ధరలను పునః పరిశీలించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మిర్యాలగూడ డిపో మేనేజర్ కు మరియుఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో పట్టణ ప్రజా సంఘాలకు చెందిన నాయకులతో కలిసి ఆర్టిసి బస్సు ముందునిలబడి నిరసన తెలియజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడకు 15 కిలోమీటర్ల దూరంకి పల్లె వెలుగు బస్సు చార్జీ 50 రూపాయలుగా, ఎక్స్ప్రెస్ చార్జీ 60 రూపాయలుగా డీలక్స్ చార్జీ 70 రూపాయలుగా లగ్జరీ బస్సు చార్జి 95 రూపాయలుగా వసూలు చేస్తున్నారని అదే నేరేడుచర్ల నుంచి కోదాడకు 35 కిలోమీటర్ల దూరంకి కేవలం 40 రూపాయలు చార్జి మాత్రమే వసూలు చేస్తున్నారని ఇది ఎక్కడ విడ్డూరమని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఆర్టీసీ ఎండి సజ్జనార్ జోక్యం చేసుకొని టిక్కెట్ల ధరలను పరిశీలన చేసి నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడకు 30 రూపాయలు చార్జీ మాత్రమే వసూలు చేయాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు గాను పురుషులపై ఇంత భారం మోపడం సమంజసం కాదని మహిళల ఉచిత ప్రయాణం వల్ల బస్సులో కూడా పురుషులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉచిత ప్రయాణం చేసే వారు సీట్లలో కూర్చుంటే టికెట్ కొన్నవారు నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుందని అందుకొరకు లేడీస్ స్పెషల్ బస్సులు వేయాలని ఆ బస్సులోనే ఉచిత ప్రయాణం కొనసాగేలా చూడాలని ఆయన అన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు రాపోలు నవీన్ నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సామాజిక కార్యకర్త యారవ సురేష్ తక్కెళ్ళ నాగార్జున రామ్ సైదులు ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ , ఎస్.కె నాగుల్ మీరా బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# మండలం లో విద్యుత్ సరఫరా కట్

వాంకిడి ఆగస్ట్ 12 (తెలంగాణ పత్రిక):-ఎ

వాంకిడి మండలంలో మరమ్మతుల పేరిట అప్రకటిత విద్యుత్ కోతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమయం సందర్భం లేకుండ విద్యుత్ అధికారులు పగలు రాత్రి తేడా లేకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. దీంతో అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇష్టానుసారం విద్యుత్ సరఫరాను గంట నుంచి రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారు.దాంతో మండల కేంద్రంలోని వ్యాపారుస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆన్లైన్ షాప్ ల్లో,మీ సేవ కేంద్రాల్లో పనులు ఆలస్య మవుతున్నాయని మండల ప్రజలు వాపోతున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా ఉంటేనే తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని, లేకుండా నీటి కష్టాలు తప్పవని ఆయా గ్రామాల మహిళలు వాపోతున్నారు. సాయంత్రం వంట చేసే సమయంలో విద్యుత్ కోతలు ఉండటంతో సరిగా వంట చేయలేక ఇబ్బంది పడుతున్నామని మహిళలు వాపోతున్నారు. రాత్రి సమయంలో కూడా కోతలు విధించడం వలన ఉక్కపోత భరించలేక ఉక్కిరి బిక్కిరి అయ్యి , దోమ లతో వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు . చిన్నచిన్న గ్రామాల అయితే పరిస్థితి ఇంకా చాలా దారుణంగా నెలకొన్నది. గ్రామాలలో విద్యుత్ కోతలు గంటల తరబడి లేక పోతే పగలు పోతే సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా చేయడం లేదని మండలంలోని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్యుత్ శాఖ అధికారులను ఫోన్లో అడిగితే నేను ఈరోజు విధులకు హాజరు కాలేదు.వేరే వాళ్ళ కు చేయండి అంటారు.ఇంకో అధికారికి ఫోన్ చేస్తే నేను ఇక్కడ లేను వేరే గ్రామానికి వెళ్ళాను అని నాకేమీ తెలియదు అని సమాధానం దాటి వేస్తున్నారు. నెలల తరబడి మరమ్మతులు చేస్తూంటే ఎలా అని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ఎటువంటి కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.



# స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

నేరేడుచర్ల: ఆగస్టు 12 తెలంగాణ పత్రిక

స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. మంగళవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో స్పందన జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ 90ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.... చదువుతూ పోరాడు- చదువుకై పోరాడు అని భారత దేశంలో విద్యార్థుల కొరకు ఏర్పాటు చేయబడ్డ తొలి సంఘం ఏఐఎస్ఎఫ్ అని...అది విద్యార్థి ఉద్యమ పోలికేక అని స్వాతంత్ర ఉద్యమంలో ఆ తరువాత అనేక ప్రజా ఉద్యమాలలో కార్యకర్తలు ఆత్మబలిదానం చేశారని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించి విశాఖ ఉక్కు




సాధనలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు ఆత్మబలిదానం వల్లనే సాధించబడ్డదని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కళాశాలను ప్రభుత్వం తమ ఆధీనంలోకి తెచ్చుకొని ఆయా కాలేజీల్లో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం బకాయివున్న నాలుగు వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమర్రాజు వెంకట్ మాట్లాడుతూ.... నేటి తరం విద్యార్థులు, నాటి పోరాట యోధుల వారసులని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రయత్నం చేస్తున్నదని విద్యను కాషాయీకరణ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను సహించబోమని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, దళిత నాయకుడు యేసుమళ్ళ సతీష్, తులసి అభ్యాస్ సాయి రఘు సందీప్ , యశ్విత రూప మైధిలి తేజశ్రీ పాల్గొన్నారు.

# పల్లెరాములుకు స్టార్ ఆఫ్ తెలంగాణ జాతీయస్థాయి పురస్కారం

-3 వేల పైన షార్ట్ ఫిల్మ్స్ నిర్మించి నటన

-తెలంగాణ యాస బాషలతో ప్రజలను చైతన్య పరుస్తూ షార్ట్ ఫిల్మ్స్

నర్సంపేట ఆగస్టు 12 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నర్సంపేట మండలానికి చెందిన పల్లెరాములును స్టార్ ఆఫ్ తెలంగాణ జాతీయస్థాయి పురస్కారం వరించింది.సోషల్ మీడియా వేదికగ మూడు వేలకు పైగ షార్ట్ ఫిల్మ్స్ నిర్మించి తెలంగాణలోని పల్లేల జీవిత విదానాలు, యాస బాషలతో ప్రజలను చైతన్య పరుస్తున్నారు.వీటిని గుర్తించిన జాతీయ స్థాయి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్విస్ వారు ఆదివారం హైదారాబాద్ రవింద్రభారతిలో పల్లె రాములుకు స్టార్ ఆఫ్ తెలంగాణ జాతీయస్థాయి పురస్కారాన్ని అందచేశారు. ఇందులో బాగంగ పల్లె రాములుకు జాతీయ



పురస్కారాన్ని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్విస్ జాతీయ అద్యక్షుడు కొంపెల్లి సత్యనారాయణతో పాటు స్వర్ణగిరి దేవాలయ అదినేత మనేపల్లి రామారావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.సామాజిక స్పృహను కల్పించే విదంగ లఘుచిత్రాలను చేస్తున్నందుకు గాను ఈ అవార్డును



అందచేస్తున్నట్లు అద్యక్షులు కొంపెల్లి సత్యనారాణ తెలియజేశారు.తనకు జాతీయ స్థాయి స్టార్ ఆఫ్ తెలంగాణ పురస్కారాన్ని అందచేసినందుకుగాను పల్లే రాములు హ్యూమన్ రైట్స్ నిర్వాహకులకు దన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పల్లెరాములు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామీణ హితివృత్తాలు,జీవన విధానం,రైతులు,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సినిమాలు తీసే ఆలోచనలు ఉన్నట్లు ప్రకటించారు.

# సారంగాపూర్ కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 12

సారంగాపూర్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) స్థానిక శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల బోధన తరగతులు, భోజన వసతులు, వసతి గృహనిర్వహణ,స్టోర్ రూమ్ ,వంట గది శుభ్రత, విద్యార్థినుల హాజరు, తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థినుల అభ్యాసం, సౌకర్యాలపై అధ్యాపకులతో చర్చించి,విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ,చిన్న చిన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని,ఆదేశించారు.పాఠశాలలో సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే సందర్శనతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో గంగాధర్, ఎం.ఈ.ఓ కిషోర్, సీఐ సుధాకర్, ఎస్ఐ గీత, మండల ప్రజాప్రతినిధులు, ప్రధాన ఉపాధ్యాయులు వాణి,ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులు దురదృష్టకరం

-రేవంత్ రెడ్డి పాలనలో హిందువులకు స్వేచ్ఛ లేదు -

-అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు -

కోదాడ : ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)



హైదరాబాద్ నగరంలోని పెద్దమ్మగుడి వద్ద కుంకుమ అర్చన కార్యక్రమానికి హిందూ సంఘాల పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కోదాడ బిజెపి నాయకులు బయలుదేరుతున్నారు అనే ముందస్తు సమాచారంతో అరెస్టు చేసి కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెద్దమ్మగుడి దగ్గర కూల్చివేతలు చేపట్టడాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించడం జరిగింది , ఈ నేపథ్యంలో హిందూ సంఘాల పిలుపుమేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకోవడం తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టకరమణి భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వేచ్ఛ లేదని బిజెపి నాయకులు ఆరోపించారు..ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బిజెపి నాయకులు కోదాడ మండల అధ్యక్షుడు గాదరి పుల్లారావు,బీజేపీ జిల్లా నాయకులు మల్లెబోయిన వెంకటేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరగాని రాధాకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి బోయిన జ్ఞానేంద్ర, బిజెపి సీనియర్ నాయకులు భూమా శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# గొండ్రియాల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు దాతల సహకారం అభినందనీయం

-50, వేల విలువ గల 120 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ వైట్ డ్రెస్సులు బహుకరణ

-రిటైర్డ్ డిఏఓ చందు గురువయ్య

అనంతగిరి : ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)



అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన రిటైర్డ్ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ చందు గురవయ్య మంగళవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 50 వేల విలువ గల స్పోర్ట్స్ వైట్ డ్రెస్సులను సుమారు 120 మంది విద్యార్థులకు వారి బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పాఠశాల హెచ్ఎం తల్లాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ. దాతల ప్రోత్సాహం వల్ల పాఠశాలలు అనేక భౌతిక వనరులు సమకూరుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దాత గురువయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేసే ఈ సహాయము నాకు చాలా ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా దాత గురువయ్యను ఘనంగా శాలువా తో ఏఏపిసి చైర్మన్ గొట్టే ముక్కుల లతా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి, ఎల్లయ్య, లక్ష్మీ నరసయ్య, ఉపేందర్, విజయ్ కుమార్, రఫీ, వేణుగోపాల్, వెంకటరత్నం, మరియు పిడి శ్రీధర్ లు పాల్గొన్నారు.

# అభిషేక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

మంగపేట,ఆగస్ట్ 12(తెలంగాణ పత్రిక)



మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన బూర్గుల అభిషేక్ (23) ఇటీవల గౌరరం వాగులో మునిగి మృతి చెందారు. మృతుని కుటుంబానికి ఆ గ్రామస్థులు అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా అ కుటుంబానికి అండగా ఉండాలని బుచ్చంపేట గ్రామ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయగా స్పందించిన దాతలు తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం గ్రామస్థులు ఆ కుటుంబాన్ని పరామర్శించి, దాతల ద్వారా సేకరించిన 48,850/- రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉగ్గుమల్ల గణేష్, మద్దెల లక్ష్మయ్య, మండల రమేష్, పన్నాల నాగరాజు, పూజారి యాకంతం గౌడ్, పొన్నెబోయిన నాగేష్, పిట్టల సతీష్, బూర్గుల శ్రీధర్, చిట్టిమల్ల సాయి వంశి, పల్లె విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల పట్టణంలో ఘనంగా చెన్న దేవేందర్ పుట్టినరోజు వేడుకలు

కొడిమ్యాల, ఆగస్టు 12 ( తెలంగాణ పత్రిక ).



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ చౌరస్తాలో గ్రామ యువకుల ఆధ్వర్యంలో పద్మశాలి మాజీ అధ్యక్షుడు చెన్న దేవేందర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా పద్మశాలి సభ్యులు, యువకులు ఆయనను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, మిత్రులు, బంధువులు, కుల పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, స్నేహభావంతో పుట్టినరోజు వేడుకను మక్కువతో నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్న దేవేందర్ మాట్లాడుతూ ఈ ప్రేమాభిమానానికి నేను ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, యువత, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కొంతమంది పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి (CMRF) ని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ గాజులరామారం వాసులు లాకోటి విజేందర్ కి రూ - 60,000/-, ముహమ్మద్ ఇలియాస్ కి రూ 18,500/-, యాస్మిన్ సుల్తానా కి రూ . 20,000/-, అంజి రెడ్డి బస్తి వాసులు తెల్ల రామకృష్ణ కి రూ . 27,000/-, 132 రంగారెడ్డి వాసులు కావడి బాల్ రెడ్డి కి రూ 30,000/- చెక్కులను అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, సంజీవ రెడ్డి, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బల్ రాజ్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, గణేష్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గఫ్ఫార్, ఎండి నయీమ్, రహీమ్, ఖలీమ్, హరి కిరణ్, కరణ్, నర్సింహా రెడ్డి, అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితోనే అనుమతులు

**జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)**



ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కృషితోనే ప్రభుత్వం భారీ వాహనాల రాకపోకలకు అనుమతులు ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం అన్నారు. భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ, వారు మంగళవారం జన్నారం పట్టణంలోని బస్టాండ్ నుండి ప్రధాన రహదారి మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### కోనాపూర్ శివారులో ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం

## అధికారులు అడ్డుకొని నివారణ

**కోడిమ్యాల ఆగస్టు 12. (తెలంగాణ దినపత్రిక)**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామశివారు ప్రాంతంలో గల సర్వే నెంబర్లు 192 మరియు 348లో ప్రభుత్వానికి చెందిన భూమిని కొంతమంది గ్రామస్తులు అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది.ఈ సమాచారం ఆధారంగా అక్కడికి చేరుకున్న మండల సర్వేయర్ మరియు అటవీ శాఖ అధికారులు చర్యలకు పాల్పడి ఆక్రమణ యత్నాన్ని అడ్డగించారు.అధికారులు వెంటనే స్పందనతో భూమి ఆక్రమణను నివారించగలిగామని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ అధికారులు సంబంధిత భూభాగాన్ని సర్వే చేయడంతోపాటు, భవిష్యత్తులో ఇలాంటి ప్రయత్నాలను అరికట్టేందుకు తగు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

## చాయ్ మెలోడీస్ ను ప్రారంభించిన భరత సింహారెడ్డి

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి చింతల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ మెలోడీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చాయ్ మెలోడీస్ టీ పాయింట్ ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి రుచికరమైన టీ ని అందిస్తూ ఛాయ్ మెలోడీస్ కస్టమర్లను ఆకర్షిస్తూ దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నార్లకంటి దుర్గయ్య, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, సోమరాజు, పాపయ్య, నాగదీప్ గౌడ్, అర్జున్ ముదిరాజ్, మహేష్, తేజ, అర్జున్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**-విధులకు హాజరు కాని డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు**





సంగారెడ్డి జిల్లా సదాశివపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ విధులకు హాజరు కాని డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం సదాశివపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నాణ్యత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు ఉదయం సమయంలో ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవేశించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ సమయంలో ఉద్యోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించి, విధులకు హాజరు కాని కొంతమంది డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో సమయానికి హాజరయ్యేలా సూచనలు చేశారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరయ్యేలా బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు మెడిసిన్ రిజిస్టర్ను పరిశీలించిన కలెక్టర్ , రోగులకు ఇవ్వాల్సిన మందుల చీటీని డాక్టర్లు పద్ధతి ప్రకారం కాకుండా తెల్ల కాగితంపై రాసి ఇస్తున్నారని గుర్తించారు. అలా రాయడం పారదర్శకత కాదని స్టాండర్డ్ ప్రిస్క్రిప్షన్ ప్యాడ్లను ఉపయోగించాలని వైద్యులకు సూచించారు. మందుల సరఫరా, స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులు నిల్వలో ఉన్నాయా,రోగులకు అందించే ఔషధాల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని,ఆదేశించారు . ఆసుపత్రి లో పేషెంట్లకు అందిస్తున్న భోజన మెనూ, వంట నాణ్యత, పరిశుభ్రతను ప్రత్యక్షంగా పరిశీలించారు చేశారు. ఆహారం రుచి, నాణ్యతను పరిశీలించి, భోజనం సమయానికి అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పేషెంట్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. మందులు సమయానికి అందుతున్నాయా, డాక్టర్లు, నర్సులు సరైన సమయానికి అందుబాటులో ఉన్నారా, శుభ్రత, ఆహారం వంటి అంశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని, నిరంతర శుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ ... జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి వైద్య సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నందున, వారికీ అందిస్తున్న వైద్యసేవల నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి ,మండల పరిషత్ అధికారిణి లక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఉమ , వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యం లో ప్రజలు అప్రమత్తం గా ఉండాలి







**-కలెక్టర్ డా.సత్య శారద**

**-ఎమర్జెన్సీ ప్లాన్ లో భాగం గా ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు....**

**-ఆపత్కాలం లో బల్దియా టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్న కమిషనర్...**

**-బల్దియా కమిషనర్ తో కలిసి వరంగల్ పరిధి లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్....**

**వరంగల్ జిల్లా ఆగస్టు 12 తెలంగాణ పత్రిక**

భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యం లో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు జలమయమైన వరంగల్ నగరం లోని పలు ప్రాంతాలలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం గా చర్యలు చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధి లోని నాలుగు మండలాలలైనా వరంగల్ సంగెం ఖిలా వరంగల్ వర్ధన్నపేట లలో అత్యధిక వర్షపాతం నమోదు కావడం జరిగిందని, అత్యధికంగా సంగెం మండలంలో 24 సెంటీమీటర్ల వర్షపాతం, ఖిలా వరంగల్ మండలం లో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని జలమయమైన లోతట్టు ప్రాంతాలైన సాయి గణేష్ కాలనీ, గాంధీ నగర్,డి కే నగర్,లెనిన్ నగర్, అగర్తల చెరువు ప్రాంతం, మైసయ్య నగర్, గిరి ప్రసాద్ కాలనీ, పద్మ నగర్, శాకారాశికుంట తదితర ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో సందర్శించడం జరిగిందని వర్షపు నీరు బయటకు వెళ్లే స్ట్రాం వాటర్ డ్రైన్ లు ఇరుకుగా ఉండడం వల్ల నీటి ప్రవాహం లో ఇబ్బందుకు ఏర్పడు తున్నాయని, ఖిలావరంగల్ నుండి వరంగల్ వరకు జీ డబ్ల్యు ఎం సి తరపున అట్టి నాలా ను విస్తరించడానికి పనులు కొనసాగుతున్నాయని, లోతట్టు ప్రాంతాలలో ఎమర్జెన్సీ ప్లాన్ కింద చర్యలు చేపట్టడం జరుగుతుందని మంగళవారం రాత్రి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆదేశాల మేరకు లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజల కోసం ఆహారంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితులు నేపథ్యంలో పిల్లలను పాఠశాలకు పంపించవద్దని ముఖ్యంగా భారీ వర్షాలు కురిసే క్రమంలో ప్రాణహాని ఉంటుందని కావున పిల్లలను చేపల వేటకు వెళ్లకుండా తల్లిదండ్రులు నియంత్రించాలని, విద్యుత్ సంబంధ వస్తువులను తాగకుండా ఉండాలని వర్షాలు కురిసే క్రమంలో ఎర్తింగ్ వచ్చే అవకాశం ఉంటుందని భారీగా నీరు నిలిచి ఉండే లోతట్టు ప్రాంతాలకు విద్యుత్తు నిలిపివేయడం జరిగిందని, ఒకరోజు పునరవస కేంద్రాలలో ఆవాసం పొందడం వల్ల కలిగే నష్టం ఏమీ లేదని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ వారు అందజేసిన సాటిలైట్ ఇమేజ్ లో మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని సమాచారం అందిందని ప్రజలు అప్రమత్తం గా ఉండాలని కలెక్టర్ అన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యు ఎం సి తరపున డి ఆర్ ఎఫ్ బృందాలు అప్రమత్తం గా ఉన్నాయని ప్రతి వార్డులో జవాన్ తో పాటు ప్రత్యేక మాన్ సూన్ బృందాలు అందుబాటులో ఉన్నాయని అంతే కాకుండా ఇంజనీరింగ్ బృందాలు కూడా క్షేత్ర స్థాయి లో సంసిద్ధం గా ఉన్నారని వర్షపు నీటిని వేగవంతంగా బయటకు పంపించడానికి కచ్చా కాలువల ద్వారా పంపించడం జరుగుతుందని,శాశ్వత పరిష్కారం కోసం నాలా ను విస్తరించడం తో పాటు డ్రైన్ ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సమీప ప్రాంతాల్లో ఉన్న పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని ప్రస్తుతం 6 పునరావాస కేంద్రాలు ఎస్ ఆర్ నగర్ లో శుభం గార్డెన్,గాంధీ నగర్, మైసయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో,డి కే నగర్ లో బీరన్నకుంట హై స్కూల్ ,గిరి ప్రసాద్ నగర్ లోని కమ్యూనిటీ హాల్,ఏం ఎన్ నగర్ లోని మార్వాడీ హాల్ లో లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం ఆయా కేంద్రాలలో ప్రజలు ఆవాసం పొందుతున్నారని ఉదయం సుమారు 1300 మందికి అల్పాహారం అందజేయడం జరిగిందని లంచ్ తో పాటు డిన్నర్ కూడా అందజేస్తామని ప్రజల అవసరాల కోసం వరంగల్,హన్మకొండ కలెక్టరేట్ లతో పాటు బల్దియా ప్రధాన కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ : 18004251980,మొబైల్ నంబర్: 9701999676 అందుబాటు లోకి తెచ్చామని ప్రజలు ఈ నంబర్ లలో సంప్రదించాలని జీ డబ్ల్యు ఎం సి తరపున 2 డిఆర్ఎఫ్ బృందాలు 24ఐ7 మూడు షిఫ్టులలో పనిచేస్తున్నాయని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లోస్థానిక కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, మారుపల్ల రవి, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి,డి ఏం%డ%హెచ్ ఓ సాంబశివరావు ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ గౌతమ్ రెడ్డి, ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శ్రీధర్ రెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంతోష్ బాబు డిఎఫ్ ఓశంకర్ లింగం, తహసీల్దార్ లు మహమ్మద్ ఇక్బాల్ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 12**



ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని. బీజేపీ కథలాపూర్ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి అన్నారు. దేశ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా మంగళవారం రోజున కథలాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కథలాపూర్ బస్టాండ్ నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై,వందేమాతరం అని నినాదాలు చేస్తూ పాదయాత్ర చేపట్టినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలన్నారు. జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కులం,మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒకటే అని తెలిపారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ గోపాడి సురేందర్ రావు,సంధ్యాడపు వెంకటేష్,మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ,మండల కన్వీనర్ కథలాపూర్ మహేష్,ప్రధాన కార్యదర్శి గడ్డం జీవన్ రెడ్డి, నరెడ్ల రవి,సీనియర్ నాయకులు గాంధారి శ్రీనివాస్,బద్రి సత్యం బండ అంజయ్య,అరె శివ,యాటకర్ల అశోక్,కాసోజి ప్రతాప్,ఆనంద్ రెడ్డి,నరేష్,జెలందర్,ప్రవీణ్, శ్రీకర్,సాయిరెడ్డి,రవి,నవీన్, గంగారెడ్డి,శ్రీను బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# మున్సిపాలిటీ పరిధిలో పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

-విద్యుత్ వృధా, అధికారుల నిర్లక్ష్యం
-నిత్యం వెలుగుల్లో, ఆన్ ఆఫ్ స్విచ్లు లేక పగలు కూడా వెలుగుతున్న వీధి దీపాలు
-పట్టపగలు వీధి దీపాలు- అధికారుల నిర్లక్ష్యానికి సాక్ష్యాలు

కోదాడ : ఆగస్టు 12 ( తెలంగాణ పత్రిక )

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని నయా నగర్ 16 వ వార్డు కృష్ణప్రియ థియేటర్ స్టేట్ వీధి లో గత 10 రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం వీధి దీపాలు వెలుగుల్లో ఆన్ ఆఫ్ స్విచ్లు లేక పగలు కూడా వెలుగుతున్న వీధి దీపాలు, వీధి స్విచ్ ఆన్ ఆఫ్ కంట్రోల్ బాక్స్ లో స్విచ్ ఆన్ ఆఫ్ చేయాలంటే ఇక అంతే సంగతి మనిషి పాణాలు గాలిలోకి పోవటం ఖాయం, అంతా విద్యుత్ వైర్ల షార్ట్ ఏజ్ మయం



పట్టించుకోని మున్సిపల్ అధికారులు, మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ వృధా అవుతుందని, ఈ సమస్యను అధికారులు పట్టించుకోకపోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం, మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య ఏర్పడుతుందని ప్రజలు



వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రజల ప్రభుత్వ సొమ్మును వృధా చేయకుండా కాపాడాలని తక్షణమే అధికారులు చర్యలు చేపట్టి విద్యుత్ లైట్ల సాంకేతికత లోపాన్ని సరి చేయాలని స్థానిక వీధి ప్రజలు కోరుతున్నారు.

# మహిళల, పిల్లల భద్రత కోసం షీ టీం

-మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్ఐ హైమ

మంచిర్యాల జిల్లా, తెలంగాణ పత్రిక, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 12:

రామగుండము సిపి ఆదేశాల ప్రకారం మంచిర్యాల జిల్లాలో ఇందారం నందు గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నందు మంగళవారం షి టీమ్ వారు విద్యార్థులకు డ్రగ్స్, షి టీమ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా షి టీమ్ ఎస్ఐ హైమ మాట్లాడుతూ.. డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు, జిల్లాలో ఉన్న షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్




టీజింగ్, టి - సేఫ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, పోక్, అక్ట్ సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో షి టీము కానిస్టేబుల్స్ శ్రావణ్, సతీష్, జ్యోతి, శ్రీలత, పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారుల అశ్లీల వీడియోల కేసులో ఇద్దరు అరెస్ట్

మందమర్రి టౌన్ ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక )

చిన్నారులకు సంబంధించిన అశ్లీల వీడియోలను సోషల్ మీడియా ప్లాట్ ఫారంలైన ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, ల లో షేర్ చేసిన కేసులో మందమర్రి పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులను, పోలీసులు అరెస్టు చేశారు. ఇటువంటి చర్యలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు. జాతీయ సంస్థ నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్( ఎన్ సి ఎం ఈ సి ) అందించిన సమాచారం ఆధారంగా, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఈ కేసును మందమర్రి పోలీసులకు అప్పగించింది. దీనిపై వెంటనే స్పందించిన మందమర్రి ఎస్సై రాజశేఖర్, సైబర్ చట్టం కింద రెండు కేసులు నమోదు, చేశారు.



అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి, దర్యాప్తు చేసి, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాకు వివరాలు వెల్లడించిన,ఇన్స్పెక్టర్ కె. శశిధర్ రెడ్డి, నాలుగు గోడల మధ్య కూర్చొని తమ మొబైల్స్ లో చిన్నారుల అశ్లీల వీడియోలు లేదా ఫోటోలు చూసిన ఇతరులకు పంపిన ఎవరికి తెలియదు అనే భ్రమలో చాలామంది ఉంటున్నారు కానీ, వారికి తెలియకుండానే వారు నేరస్తులుగా మారుతున్నారని తెలిసి చేసిన తెలియక చేసిన చట్టం దృష్టిలో ఇటువంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని స్పష్టం చేశారు. ఇంటర్ నెట్ లో చిన్నారుల అశ్లీలతను వెతకడం, షేర్ చేయడం, ఫార్వర్డ్ చేయడం లేదా ప్రచారం చేయడం అత్యంత తీవ్రమైన నేరాలని ఇటువంటి చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరి పైన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ సైబర్ పెట్రోలింగ్ ద్వారా నిఘా ఉంచి , వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. సమాజంలో చిన్నారుల రక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, సామాజిక మాధ్యమాల్లో బాధ్యత యుతంగా వ్యవహరించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అశ్లీల విషయాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

# ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య







-విధులకు హాజరుకాని డాక్టర్లపై తీవ్ర చర్యలు ఉంటాయన్న కలెక్టర్

సదాశివపేట, ఆగష్టు 12,(తెలంగాణ పత్రిక)

సదాశివపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నాణ్యత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఉదయం సమయంలో ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవేశించి అక్కడి పరిస్థితులను సమీక్షించడం జరిగింది. తనిఖీ సమయంలో ఉద్యోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించి, విధులకు హాజరుకాని కొంతమంది డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో సమయానికి హాజరయ్యేలా సూచనలు చేశారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరయ్యేలా బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మెడిసిన్ రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు ఇవ్వాల్సిన మందుల చిట్టిని డాక్టర్లు పద్ధతి ప్రకారం కాకుండా,తెల్ల కాగితంపై రాసిస్తున్నారని గుర్తించారు. అలా రాయడం పారదర్శకత కాదని స్టాండర్డ్ ప్రీస్క్రిప్షన్ ప్యాడ్ లను ఉపయోగించాలని వైద్యులకు సూచించారు. మందుల సరఫరా, స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులు నిల్వలో ఉన్నాయా, రోగులకు అందించే ఔషధాల సరఫరా లో ఏలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజనం మెనూ, వంట నాణ్యత, పరిశుభ్రత ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆహారం రుచి నాణ్యతను పరిశీలించి భోజన సమయానికి అందేలా చూడాలని సిబ్బంది సూచించారు. ఈ సందర్భంగా పేషంట్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. మందులు సమయానికి అందుతున్నాయా, డాక్టర్లు, నర్సులు సరైన సమయానికి అందుబాటులో ఉన్నారా, శుభ్రత ఆహారం వంటి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత లో ఎలాంటి లోపాలు ఉన్న వెంటనే సరి చేయాలని, నిరంతర శుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి వైద్య సిబ్బంది తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై పడుతున్నందున వారికి అందిస్తున్న వైద్య సేవలను నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో లక్ష్మి, కమిషనర్ ఉమా, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15 ఆగస్టు వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 12



15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.జగిత్యాల జిల్లాలోని 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పెరేడ్ గ్రౌండ్లో పనులను పూర్తి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ పనులు పూర్తి చేయాలని స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రజలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల డిఎస్పి రఘుచందర్, డిఆర్డిఏ పిడి రఘువరన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన,సంబంధిత అధికారులు

## డివిజన్‌లో ఓపెన్ నాల పనులు పరిశీలించిన బీజేపీ నాయకులు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ :



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గాజులరామారం డివిజన్ పరిధిలోని మహాదేవపురం ప్రాంతంలో జరుగుతున్న ఓపెన్ నాల విస్తరణ, మరమ్మత్తు పనులను బీజేపీ నాయకులు GHMC అధికారులతో కలిసి పర్యటించి, పనుల పురోగతిపై ఆరా తీశారు. అనంతరం రావుల శేషగిరి మాట్లాడుతూ, స్థానిక ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో మురుగునీరు నిలిచిపోకుండా, వరద ముప్పును తగ్గించేలా నాలను విస్తరించాలని, కాంక్రీట్ లైనింగ్ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని GHMC అధికారులకు సూచించారు. ప్రజలు చేసిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, (ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి)సిద్ధార్థ నాయుడు ప్రభాకర్ రెడ్డి సీతారాం ప్రసాదు, వెంకటేశ్వరరావు వెంకటరెడ్డి నవీను ప్రవీణ్ వేణు, రంగారావు,మరియు, సొసైటీ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## వైన్స్ పక్కన సిట్టింగ్ షాపులో మురిగిపోయిన చికెన్

మందమర్రి టౌన్ ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)



మందమర్రి పట్టణంలోని కనకదుర్గ వైన్స్ పక్కనున్న సిట్టింగ్ షాప్‌లో మురిగిపోయిన చికెన్‌ను రోస్ట్ చేసి విక్రయిస్తున్న ఘటన వెలుగుచూసింది. మద్యం సేవించేందుకు వచ్చిన పలువురు కస్టమర్లు రోస్ట్ ముక్కల్లో దుర్వాసనతో పాటు రంగు మారిన మాంసం గమనించి వ్యతిరేకించారు. ఈ విషయంపై సమాచారం అందుకున్న మందమర్రి మున్సిపల్ సిబ్బంది అక్కడికి చేరుకొని తనిఖీలు నిర్వహించారు. షాప్‌లో నిల్వ ఉంచిన మురిగిపోయిన చికెన్‌ను స్వాధీనం చేసుకుని, ఆహార భద్రతా నిబంధనలు ఉల్లంఘించినందుకు యజమానిపై చర్యలు తీసుకునే విషయాన్ని అధికారులు తెలిపారు. చెడిపోయిన మాంసాన్ని విక్రయించడం కస్టమర్ల ఆరోగ్యానికి ప్రమాదకరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఫుడ్ సేఫ్టీ విభాగం కూడా దృష్టి సారించి, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వన మహోత్సవం విజయవంతం చేయాలి

-నాటిన ప్రతి మొక్కను చెట్లు గా పెంచాలి
-డి ఆర్ డి ఏ. పి డి అప్పారావు



మోతె , ఆగస్టు 12 తెలంగాణ పత్రిక

నర్సరీలలో పెంచిన ప్రతి మొక్కను నాటి సంరక్షణ చేసి చెట్లు గా పెంచాలని ఇది మన అందరి పైన ఉన్న భాధ్యత అని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి అప్పారావు అన్నారు మంగళ వారం.మండల కేంద్రం తో పాటు రాఘవా పురం ఎక్స్ రోడ్డు లోని నర్సరీలు సందర్శించిన అనంతరం యం పి డి ఓ కార్యాలయం లో ఉపాధి హామీ సిబ్బంది తో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వన మహోత్సవం విజయ వంతం చేయాలని కోరారు 29 గ్రామాల లో ఏర్పాటు చేసిన నర్సరీలలో పెంచిన ప్రతి మొక్క ప్రతి ఇంటికి చేర్చి నాటిన మొక్కలు సంరక్షణ చేసేలా చూడాలని తెలిపారు సుమారు ఒక లక్ష పదహారు వేల మొక్కలను పూర్తి స్థాయిలో గట్ల వెంట ప్రభుత్వ స్థలాలు ఎక్కడఉంటే అక్కడ తప్పకుండ మొక్కలు నాటించాలని చెప్పారు ఈ కార్యక్రమం లో యం పి డి ఓ ఆంజనేయులు , ఏ పి ఓ నాగేష్ ఈ సి శ్రీహరి , టి ఏ ఉమ్లా నాయక్ , యఫ్ ఏ లు దోసపాటి లక్ష్మయ్య , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలోని పలు ఎరువుల కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనికి

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 12



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనకి చేయడం జరిగింది ఇందులో భాగంగా భూసనురావుపేట ఫ్యాక్స్, సిరికొండ ఫ్యాక్స్ లో తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా సంబంధిత రిజిస్టర్లను, బిల్లు బుక్కులను పరిశీలించడం జరిగింది రైతులకు ఉన్నటువంటి ఎకరాలను బట్టి నిర్ధారించుకున్న తర్వాతనే వీడియో బస్తాలను ఇవ్వాలని సూచించారు స్టాక్ రిజిస్టర్ లో తీసుకున్న బస్తాల సంఖ్య తో పాటు ప్రతి ఒక్క ఎకరాల వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు

## ఏటూరునాగారం గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో లైబ్రరీయన్ డే.

-లైబ్రరీయన్ రమాదేవి.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు12 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున ఆగస్టు 12వ తేదీన గ్రంథాలయ పితామహుడైన ఎస్సార్ రంగనాథన్ 133 వ పుట్టినరోజు సందర్భంగా లైబ్రేరియన్స్ డే జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తకాలు వెలకట్టలేని సంపద అనే పుస్తక పఠనం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించి విద్యార్థుల మేధాశక్తి పెంపొందించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ బి ప్రమీల తెలిపారు. కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లైబ్రేరియన్ పి .రమాదేవి మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## జేఎన్టీయూహెచ్ కళాశాలలో, టాస్క్ అవగాహన కార్యక్రమం నిర్వహణ




కొడిమ్యాల, ఆగస్ట్ 12 (తెలంగాణ పత్రిక)



జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు సమీపంలోని ఇంజనీరింగ్ కళాశాలలో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, బిటెక్ విద్యార్థుల కోసం టెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నోలెడ్జ్ ( టాస్క్) ఆధ్వర్యంలో అవగాహన మరియు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, టాస్క్ ద్వారా విద్యార్థులకు కలిగే లాభాలు, శిక్షణా అవకాశాలు గురించి వివరించారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్లేస్మెంట్ ట్రైనింగ్.కల్పించబడుతుంది.పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించబడుతుంది.ఉద్యోగ అవకాశాలు ప్రాప్తి చేయడానికి టాస్క్ ద్వారా అనేక మార్గాలు కల్పించబడతాయి.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. విశ్వనాథరాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శ్రీనివాస్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం సభ్యులు,తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.విద్యార్థులలో ఈ కార్యక్రమం పట్ల మంచి స్పందన కనిపించింది.

## విధుల్లో అలసత్వం వహించిన ఎస్సై, కానిస్టేబుల్? సస్పెన్షన్

కామారెడ్డి ,ఆగస్టు 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో విధుల్లో అలసత్వం వహిస్తున్న పోలీసులపై జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కొరడా ఝులిపిస్తున్నారు. గతంలో ఇద్దరు ఎస్సైలు, హోంగార్డులు, కానిస్టేబుళ్లపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. తాజాగా విధుల్లో అలసత్వం వహించిన ఓ ఎస్సై, కానిస్టేబుల్?పై చర్యలకు ఉపక్రమించారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని దోమకొండ కానిస్టేబుల్ విశ్వనాథ్?ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పిట్లంఎస్సై రాజును ఏఆర్ హెడ్ క్వార్టర్స్?కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఒకేసారి ఇద్దరు పోలీసులపై ఎస్పీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం శాఖలో చర్చనీయాంశంగా మారింది.

## బీసీలకు 42% రిజర్వేషన్ చట్టబద్ధంగా అమలు చేయాలి

-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక ఆగస్టు 12



బీసీ వర్గాలకు హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్‌ను చట్టబద్ధంగా అమలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీ నేత కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం సిరిసిల్ల లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కామారెడ్డి బహిరంగ సభలో అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీని విస్మరించి మోసం చేస్తున్నారు అని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ మాత్రం చిత్తశుద్ధితో ఎల్లప్పుడూ బీసీల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేసిందని రవి గౌడ్ తెలిపారు.స్థానిక ఎన్నికల్లో బీసీ ఓట్లు పొందడానికే కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ ముసుగులో కొత్త రాజకీయ ప్రయోగాలు చేస్తోందని ఆరోపించారు. "రాష్ట్రపతి ఆమోదం కోసం అని తప్పించుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్లి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదు" అని ఎద్దేవా చేశారు.మా వాటా మాకు కావాలి"మేము బీసీలు భిక్షవాళ్లం కాదు మా వాటా మాకు కావాలి" అని ఆయన స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విద్య, ఉద్యోగ రంగాల్లో కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. "స్థానిక సంస్థల ఎన్నికలు బీసీల రిజర్వేషన్ అమలయ్యాకే జరగాలి" అని ప్రధానంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వద్లూరి సాయి సూర్య, ముద్దమనీల్ గౌడ్, ఎస్.కె. అప్రోచ్, కోడం వెంకటేశం, వద్లూరికి వేణ, జమీర్, హరీష్, అమ్ము తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి ప్రెస్ క్లబ్ (ఐజేయు) అధ్యక్షునిగా మధు మహాదేవ్ ఎన్నిక

ధర్మపురి ఆగస్టు 12(తెలంగాణ ప్రతిక):



ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మధు మహాదేవ్ , ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కిషన్ ఎన్నికయ్యారు. స్థానిక కర్నె అక్కపెల్లి కళ్యాణమండపంలో రాష్ట్ర నాయకులు జె.సురేందర్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ సంపాదకులు సంగనభట్ల రామకృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాలచారి,ఆధ్వర్యంలో ఐ జే యు జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, సంపూర్ణ చారి మరియు కార్యవర్గ సభ్యుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ధర్మపురి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మధుమహదేవ్ , ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కిషన్ (నమస్తే తెలంగాణ రూరల్), ఉపాధ్యక్షులుగా క్యాదాసు స్వామి (జనం సాక్షి), ముత్తినేని శ్రీనివాస్ (బి ఆర్ కె న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా) సహాయ కార్యదర్శిగా బాకీ రాజన్న (క్రైమ్ న్యూస్), అక్కినపల్లి బాబు కుమార్ ( నవతెలంగాణ) ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడిపల్లి వెంకన్న (పవర్), కోశాధికారిగా కర్నే సంతోష్ ( క్యాపిటల్ ఇన్ఫర్మేషన్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మధు మహదేవ్ మాట్లాడుతూ యూనియన్ నియమ నిబంధనలు అనుసరించి జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిషలు కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం హరికృష్ణ ,అల్లేరాము, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ , సహాయ కార్యదర్శి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పవిత్ర ,శంకర్ గౌడ్ , ధర్మపురి ప్రెస్ క్లబ్ సభ్యులు పాత శ్రీనివాస్ బొంగురాల రాజేష్, చిలువేరి సురేష్, ముప్పట్ల రాజేందర్, కస్తూరి ప్రవీణ్ , కొండా వినయ్ కుమార్ ,రాజారాం నరేష్ ,చీటి సతీష్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే ఉత్సవ కమిటీలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

-పర్యావరణ రక్షణకు పాటుపడాలి
-డీజే లు, బాణాసంచా పూర్తిగా నిషేదం
-మండపాలు రోడ్లపై ఏర్పాటు చేయొద్దు
-సంభందిత శాఖల ముందస్తు అనుమతులు తప్పనిసరి
-సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపిఎస్

సూర్యాపేట : ఆగస్టు 12(తెలంగాణ పత్రిక)



గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకునే వారు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పి నరసింహా ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపినారు. త్వరలో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఉత్సవ కమిటీలు, యువత ముందస్తు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని భద్రత పరమైన చర్యల దృష్ట్యా పోలీసు శాఖ సూచించే నియమ నిభందనలు పాటించాలని ఎస్పి కోరారు. మట్టి గణపతి ప్రతిమను ప్రతిష్టించి పర్యావరణ రక్షణకు బాధ్యతగా ఉండాలని అన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా చేయవద్దు, డీజే లు పెట్టవద్దు, బాణసంచా పేల్చవద్దు అన్నారు. మండపాల ఏర్పాటుకు ముందస్తుగా అన్ని అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి పవాంఛనీయ సంఘటనలు జరిగిన అనుమతి ఆర్ జి దారులు ఉత్సవ కమిటీ సభ్యులే బాధ్యత వహించాలి. ప్రయాణికులకు, సామాన్యులకు, ఇతర మతస్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా మండపాలు ఏర్పాటు చేయడం మంచిది అని తెలిపినారు. శాంతి సామరస్యాల ప్రతీకగా ఉత్సవాలు ఉండాలని అన్నారు, మండపాల వద్ద నిబంధనలు పాటించాలి, పోలీసు అనుమతులు తీసుకోవాలని కోరారు. శాంతి, సామరస్యానికి మనం పాటుపడాలి, సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకోవాలి, జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుంది, ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## పిల్లలలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ దివ్య ఔషధం

-వీణవంక పిహెచ్సి వైద్యులు డాక్టర్ వరుణ..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 12( తెలంగాణ పత్రిక).



తెలంగాణ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖ అనుసంధానంతో నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో, కళాశాలలో 0బి19 వయసుగల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా వీణవంక పిహెచ్సి వైద్యులు డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్, అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను సిబ్బందితో కలిసి వేయడం జరిగింది. అనంతరం నులిపురుగుల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, సమావేశాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల ఉపయోగంపై డాక్టర్ వరుణ మాట్లాడుతూ.. చిన్నపిల్లల్లో నులిపురుగులు అధికంగా ఏర్పడతాయని, వాటి నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్ర దివ్య ఔషధంగా పనిచేస్తుందని, పిల్లలలో నులిపురుగులు ఉండడం వల్ల, పెరుగుదల నిలిచిపోతుందని, శరీర అభివృద్ధి తగ్గుతుందని, చిన్నపిల్లలలో మానసిక అభివృద్ధి లోపిస్తుందని, ఆకలి మందగించడం, శరీరక రుగ్మతలు పెరిగిపోవడం, ఆహారం ఎంత తిన్నప్పటికీ పిల్లలు పరిణతి చెందకపోవడం వంటి లక్షణాలతో పిల్లలు మందకోడిగా తయారవుతారని, ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన రాష్ట్రంలోని 0-19 వయసుగల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వైద్య సిబ్బంది ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ఈ మాత్రలను ఉపయోగించి పిల్లలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యులు వరుణ, కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి, జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ అశోక్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ విజయ, ఏఎన్ఎం తిరుపతిదేవి ఉపాధ్యాయ బృందం, ఆశాలు కళ్యాణి, రాజేశ్వరి, రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖజానా జువెలర్స్ లో కాల్పుల కలకలం చోరీ కి ప్రయత్నించిన దుండగులు








రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 12, (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి చందానగర్ ఖజానా జువెలరీ లో దోపిడీ కి ప్రయత్నించిన దుండగులు పూర్తి వివరాల్లోకి వెళితే మంగళవారం ఉదయం 10.35 నిమిషాల సమయం లో చందానగర్ ఖజానా జువెలరిలో కాల్పుల కలకలం ఆ ప్రాంతమంత మార్మోగింది అంతేకాకుండా దోపిడీ ప్రయత్నం హడలెత్తించింది ఆరు నుండి ఏడుగురు సభ్యుల గ్యాంగ్ లోపటికి ప్రవేశించి గేటు వద్ద ఉన్న సిబ్బందిని తుపాకులతో బెదిరించి లాకర్ కు సబంధించిన తాలాలు ఇవ్వాలని కోరగా దానికి సిబ్బంది నిరాకరించడం తో దుండుగులు డిప్యూటీ మేనేజర్ పై కాల్పులు జరిపారు అంతే కాకుండా మరి కొంతమంది సిబ్బందిపై దాడులు చేసి లోపట ఉన్నటువంటి సీసీ కెమరాలను సైతం తుపాకీ గుళ్లతో ధ్వంసం చేశారు దుండగులు రెండు రౌండ్లు కాల్పులు జరిపిన ఘటనలో డిప్యూటీ మేనేజర్ కాలికి డల్లెట్ గాయాలయినట్లుగా తెలిసింది ఈ దాడిలో దుండగులు ఆభరణాలకు సంబంధించిన స్టాల్స్ ను విరగొట్టడం జరిగింది అయితే నగల దుఖానంలో నుండి కొన్ని వెండి వస్తువుల్ని ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది అయినప్పటికీ ఎటువంటి ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం కానీ జరగలేదు దీంతో భయందోళనకు గురైన సిబ్బంది స్థానిక చందానగర్ పోలీసులకు సమాచారం అందించడం తో వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు పోలీసులు రాగానే దుండగులు అక్కడినుండి పరారయ్యారు కేసు నమోదు చేసినా చందానగర్ పోలీసులు దుండగుల కోసం గాలిస్తున్నారు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు..

# ఎరువుల కొరత తీర్చాలని బీఆర్ఎస్ ధర్నా

**-గత ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**-తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత**

**నంగునూరు, ఆగస్టు 12(తెలంగాణ పత్రిక):**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, నంగునూరు మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కూతురు రాజిరెడ్డి, వార్డోలు వేణుచక్రవర్తి, అనగోని పరశు రాములు, చెలికాని మల్లేశం, తాళ్ళపల్లి వీరయ్య గౌడ్, చింతల రాంరెడ్డి



ఉల్లి మల్లయ్య, రచ్చ సిద్ధూ, గోనేపల్లి సిద్దేశ్వర్ గౌడ్, శనివారం బాబు, బెదురు తిరుపతి, ఎం డి అజీజ్, దేవులపల్లి కనకయ్య, మ్యాక కనకయ్య, ఆరేపల్లి రాజయ్య, వర్దోలు ఆయిలయ్య తదితరులు ఈ ధర్నాలో మాట్లాడుతూ నంగునూరు మండలం 20 వేల ఎకరాలకు పైగా వరి, మొక్కజొన్న, పత్తి, ఇతర పంటలు సాగయ్యాయని చెప్పారు. ఈ పంటలకు సరిపడా ఎరువులను సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందన్నారు. పంట సాగు అంచనాలను రూపొందించుకొని అందుకు అనుగుణంగా ముందస్తుగా ఎరువులను నిలువ చేయాల్సి ఉండగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఆన్లైన్ నమోదు పేరిట ఒక రైతుకు ఒక ఎకరానికి ఒక బస్తా నిబంధన విధించడం సరైనది కాదన్నారు. డిమాండ్



కు అనుగుణంగా ఎరువులను నిలువ చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇప్పటికే గత ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో రైతులు రుణ విముక్తులు కాలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులందరికీ సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఎరువుల కొరతను తీర్చకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

**కామారెడ్డి ,ఆగస్టు 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాల – జూనియర్ కళాశాలను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంగళవారం సందర్శించారు. పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి,టాయిలెట్స్, త్రాగునీరు వసతి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టిక మరియు డైట్ మెనూను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి



భోజనం చేస్తూ ముచ్చటిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ,చిన్న చిన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.. విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని,అర్థాంతరంగా చదువులు ఆపకూడదని చెప్పారు. చదువు ఒక్కటే మన జీవితాలను మారుస్తుందని, సమాజంలో మనకు గుర్తింపు, గౌరవం ఇస్తుందని తెలిపారు ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని,మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.. కాబట్టి ప్రతీ ఒక్కరూ ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకొని కష్టపడి చదివి రాణించాలని చెప్పారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు







**-చెత్త తొలగించకపోవడంతో ప్రిన్సిపాల్ పై ఆగ్రహం**

**-విచారణ జరిపి పూర్తి నివేదిక ఇవ్వాలని డీఈవోకు ఆదేశం**

**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక):**

సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి మంగళవారం జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.సిద్ధిపేట జిల్లా నాసర్ పుర వార్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. హాజరు రిజిస్టర్ పరిశీలించారు. సెలవు పత్రాలను తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్ పరిశీలించి ప్రతిరోజు ఏలాంటి కేసులు వస్తాయని ఆరా తీశారు. మందులు అందుబాటులో ఉన్నదీ, లేనిదీ ఆరా తీశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. కాళ్ల నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన రోగితో మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని, ప్రతి రోజు 10 నిమిషాలు వ్యాయామం చెయ్యాలని రోగులకు సూచించారు.

**వరద నీరు చేరుతున్న రహదారుల పరిశీలన**

వర్షాలతో చెరువులు పొంగి మత్తడి ద్వారా వెళ్తున్న నీరు రోడ్లపైకి పారుతోంది. ఇలా నీరు చేరుతున్న రోడ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిద్దిపేట పట్టణం నుండి లింగారెడ్డి పల్లి మీదుగా చిన్నకోడూరు వెళ్ళే రహదారిని పరిశీలించారు. ఈ రహదారి వెంబడి 32 వ వార్డ్ లో బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉంది. ఎర్ర చెరువు మత్తడి పొర్లడంతో తాత్కాలిక రహదారి పైకి నీరు చేరి రాకపోకలకు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో బ్రిడ్జి నిర్మాణంలో వేగం పెంచాలని అర్ అండ్ బి అధికారులకు సూచించారు. నీరు రహదారి పైకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లింగారెడ్డి పల్లి తుమ్మల కుంట చెరువు నిండి మత్తడి దూకి ఒకటవ వార్డ్ లో రోడ్లపైకి నీరు కాకుండా తగు చర్యలు తీసుకోవాలని రహదారులు భవనాల శాఖ డీఈని ఆదేశించారు.

**బస్తీ దవాఖాన తనిఖీ**

సిద్దిపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలోని బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఓపి రిజిస్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. మందులు సరిపడే విధంగా అందుబాటులో ఉన్నాయా అని సిబ్బందిని ప్రశ్నించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ను ఆదేశించారు.

**చెత్త తొలగించక పోవడంపై ఆగ్రహం**

సిద్ధిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామ శివారులోని తెలంగాణ సాధారణ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వసతి గృహం లోపల గదులను శుభ్రం చేయకుండా ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో ప్రిన్సిపాల్ విష్ణు వర్ధన్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజూ శుభ్రం చేయకపోతే చెత్తా చెదారం పేరుకు పోతుందని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దగ్గరుండి శానిటరీ సిబ్బందితో శుభ్రం చేయించారు. బయట చెత్తా చెదారం తొలగించకపోతే సీజనల్ వ్యాధులకు మంచి అడ్డగా మారి విద్యార్థులు రోగాల బారిన పడతారని మండిపడ్డారు. ఈ మాత్రం తెలియకుండా విధులు ఎలా నిర్వర్తిస్తున్నారని మండిపడ్డారు. వసతి గృహ నిర్వహణపై పూర్తి విచారణ జరిపి సమాచారాన్ని తీసుకురావాలని డీఈవో శ్రీనివాస్ రెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు. ఇదే ప్రాంగణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో భోజన శాలను పరిశీలించారు. లోపల బండలపై మురికి చేరి జిడ్డుగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. దగ్గరుండి వంట సిబ్బందితో శుభ్రం చేయించారు. వంటగది పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని తరచూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పక్కనే గల తెలంగాణ సామాజిక గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల యొక్క వంటగదిని పరిశీలించారు. వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వంట సిబ్బందికి సూచించారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

నంగునూరు మండలంలోని రాజగోపాలపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు. హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్ పరిశీలించారు. అందరి డిప్యూటేషన్లను రద్దు చేశామని తెలిపారు. ఓపీ రిజిస్టర్ మెడికల్ ఆఫీసర్ మాత్రమే రాయాలని సూచించారు. ఓపీ రిజిస్టర్ ను స్టాఫ్ నర్స్ రాసి మెడిసిన్ అందజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

## ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరిశీలన

**-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.**




**సదాశివపేట ఆగస్టు 12,( తెలంగాణ పత్రిక )**

మంగళవారం రోజున సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న విద్యాబోధనను పరిశీలించి, ఇంటర్నల్ మార్కుల కొరకు విద్యార్థులు వ్రాసినటువంటి రికార్డులను పరిశీలించడం జరిగిందని, ముందు ముందు జరగబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, ప్రతిరోజు ఉదయం 4 గంటలకు నిద్ర మేల్కొని, సబ్జెక్టు వారీగా అన్ని విషయాలు చదివి, అర్థం కాని విషయాలను వెంటనే తరగతిలో సబ్జెక్ట్ టీచర్స్ కు తెలిపి నివృత్తి చేసుకొని, వార్షిక పరీక్షల లో మంచి మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్.ఎం రామకోటయ్య, సిఆర్పిలు రాజేశ్వర్, మల్లేశం మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి ,ఆగస్టు 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మంగళవారం కామారెడ్డి జిల్లాకు చెందిన పిసిసి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందించారు.సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సీఎం కోరినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని సీఎం అడిగి తెల్సుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా, సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## భద్రాచలం నుండి వెంకటాపురం బస్సు సౌకర్యం కల్పించాలి

**-సాధన పల్లి విజయ్ కుమార్**

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 12**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ వెంకటాపురం మండలం ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ భద్రాచలం వెళ్లి ఆర్టీసీ డిపో మేనేజర్ బి తిరుపతి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది మరియు అసిస్టెంట్ మేనేజర్ రామయ్య గారిని కలవడం జరిగింది గత రెండు నెలలుగా ఆర్టీసీ సర్వీసులు లేక వృద్ధులు, అనారోగ్య బారిన పడిన వారు మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రావాలంటే ప్రాణాలు అరచేతులు పెట్టుకొని రావాల్సి వస్తుంది ఎదిర, ఆలు బాక, అబ్బాయి గూడెం, సూర వీడు ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఆలు బాకా పాఠశాలకు రావడం జరుగుతుంది కానీ పాఠశాల సమయంలో బస్సు సౌకర్యం లేక చదువుకోలేక రోజుకు 100 రూపాయలు నుండి 150 రూపాయలు ఖర్చు వస్తుందని పాఠశాలకు రాలేకపోతున్నారని వారు డిమాండ్ చేశారు. ఆర్టిసి డిపో మేనేజర్ గారు వెంటనే స్పందించి నాలుగు బస్సులు వెంకటాపురం కి వేచినారు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భద్రాచలం మాజీ మండల అధ్యక్షులు ములి శెట్టి రామ్మోహన్ నాయుడు,నేటి మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, నాగబాబు గారు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**కామారెడ్డి ,ఆగస్టు 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి మండలం గార్గుల్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి భార్య స్వరూప అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగ వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి విట్టల్ రెడ్డి భార్య స్వరూప కి ప్రభుత్వ తరపు నుండి చికిత్స నిమిత్తం 3 లక్షలరూపాయలు ఎల్. ఓ. సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విట్టల్ రెడ్డి కుటుంబసభ్యులు కృత్జ్ఞతలు తెలియజేసారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# పిఎస్ఆర్ పాఠశాల గేటు వద్ద గిరిజనుల ధర్నా

-బెస్ట్ అవైలబుల్ స్కీం సీట్లకు రూ.15,000 డిమాండ్

-ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా స్కూల్ యాజమాన్యం



పాలకుర్తి, తొర్రూరు (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఉచితంగా రావలసిన సీటు కోసం పాఠశాల యాజమాన్యం మొదట రూ.15,000 కట్టాలి అని షరతు పెట్టడంతో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.తొర్రూరు పట్టణ కేంద్రంలోని పిఎస్ఆర్ పాఠశాల గేటు వద్ద విద్యార్థులతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ గేటు వద్ద బైఠాయించి, నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ...ప్రభుత్వం మాకు ఇచ్చిన హక్కును స్కూల్ యాజమాన్యం పక్కనపెట్టి మా పిల్లలను స్కూలులోకి రానివ్వకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కానీ పాఠశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా డబ్బు అడగడం దౌర్జన్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి డబ్బు డిమాండ్ చేసే యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి అని అన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థులను తక్షణమే చేర్చుకోనీ,గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి అని కోరారు.విషయం తెలుసుకున్న విద్యా శాఖ అధికారులు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# కార్మికుల వేతనాల పెంపు కోరుతూ సంగారెడ్డి కలెక్టర్ ఎదుట సిఐటియు ధర్నా



సంగారెడ్డి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి .మాణిక్యం..

సంగారెడ్డి జిల్లాలోని కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు రూ. 26వేల వేతనం చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రైవేట్ కంపెనీలలో పని చేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతనం 26000 తప్పకుండా చెల్లించాలని కోరుతూ కలెక్టరేట్ ఉన్నత ధర్నా చేసి, ప్రతి సారు ఇచ్చినటువంటి లేబర్ యాక్ట్ ప్రకారం కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని ఆమెకు వినతిపత్రం అందజేయడం జరిగినది. ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన వెనక్కి వస్తున్నాయి కానీ ముందుకు వెళ్లడం లేదని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ గారికి వినతిపత్రం సమర్పించి ధర్నాలో నాయకులు, సిఐటియు యాదగిరి అందరు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కోర్టులో రక్షబంధన్ న్యాయమూర్తికి రాఖీ కట్టిన న్యాయవాదులు



సంగారెడ్డి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టి .మాణిక్యం..

సంగారెడ్డి జిల్లాలోని మంగళవారం జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర న్యాయవాదులకు ర్యాఖీలు కట్టి రక్షబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షబంధన్ అనేది అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీక గాని పేర్కొన్నారు. ఏనాటికి మరువలేని అన్నచెల్లెళ్ల అనుబంధం ఎప్పుడు తీరని ఆప్యాయత లోటు రానివ్వకుండా ఉండాలని ప్రేమతో కట్టుకున్నటువంటి రేఖను అందరు విశ్వసించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో సిటిజన్ చార్ట్ కచ్చితంగా ప్రదర్శించాలి

-రాష్ట్ర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి,ఆగస్టు 12,( తెలంగాణ పట్టిక జిల్లా ప్రతినిధి)

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను కచ్చితంగా ప్రదర్శించాలని రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు.

మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం 2025 పై రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాలలోని సమావేశ మందిరంలో పిఐఓ అధికారులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ చీఫ్ కమిషనర్ మరియు కమిషనర్లకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రా లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ఆర్టిఐ చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన 3 జిల్లాలలో కామారెడ్డి జిల్లా ఒకటని అందుకు అధికారులను అభినందించారు. ఇదే సమయంలో కామారెడ్డి కొత్త జిల్లా కాబట్టి ఆర్టిఐ చట్టం పైన ప్రజలకు మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న పాత కేసులను ఈరోజు ప్రత్యేక విచారణ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ విధులలో పారదర్శకత జవాబుదారీతనం పెంపొందించేందుకు ఆర్టిఐ 2025 చట్టాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని తెలిపారు. చట్టం ఉద్దేశం ప్రకారం దరఖాస్తుదారు అడిగిన విధంగా నిర్ణీత 30 రోజుల సమయంలో పారదర్శకంగా ఖచ్చితమైన సమాచారాన్ని యధాతధంగా అందించాలని సూచించారు. సమాచారం ఇవ్వడానికి తిరస్కరిస్తే సరియైన కారణాన్ని చూపాలని తెలిపారు. ఆర్టిఐ చట్టం గురించి ఎలాంటి భయం లేకుండా ప్రజలు ఏది అడిగితే అది అందించాలని, ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులకు చట్టం ననుసరించి చర్యలు తీసుకొని గరిష్టంగా 25 వేల రూపాయల వరకు ఫైన్ వేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను ప్రదర్శించి వాటిలో ఆ కార్యాలయం ద్వారా అందించే సేవలు, అధికారులు, సిబ్బంది, వివరాలు, ఈ సేవలను ఎన్ని రోజులలో అందిస్తారు తదితర వివరాలను ప్రదర్శించాలని అన్నారు. ప్రపంచంలోనే ఏ మూలలో ఉన్న వారైనా కూడా సమాచారాన్ని సులభంగా తెలుసుకునేందుకు, ప్రపంచంలో అందరికీ అందుబాటులో ఉండేలా ఆయా శాఖల వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. సమాచార హక్కు చట్టం ప్రకారం ఎలాంటి కారణం లేకుండా ఏ ఆఫీస్ నుంచైనా ఏ రూపంలోనైనా సమాచారాన్ని కోరేహక్కు ప్రజలకు ఉందన్నారు. అన్ని కార్యాలయాల్లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిని, ఏపీఐఓ ను నియమించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం పై ప్రతి ఒక్క అధికారి పూర్తి అవగాహన పెంపొందించుకొని ఆర్టిఐ మార్గదర్శకాల ప్రకారం అధికారులు స్పందించి పారదర్శకంగా సమాచారాన్ని అందించాలని అన్నారు. ఈరోజు జిల్లాలో పెండింగ్ లో గల 220 కి పైగా ఆర్.టి.ఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్ లో రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ ప్రత్యేకంగా హియరింగ్ నిర్వహించి పరిష్కరించనున్నారని తెలిపారు. ఈ




సందర్భంగా రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం ఉద్యమాల ఫలితంగా ఏర్పడ్డది ఆర్.టి.ఐ చట్టం అని, ఆర్.టి.ఐ చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పిఐఓలది , ఏపీఐఓ లదేనని, చట్టం ప్రకారం నిర్వర్తించాల్సిన బాధ్యతలను పూర్తిగా తెలుసుకొని దరఖాస్తు దారు కోరిన సమాచారాన్ని స్పష్టంగా నిర్ణీత సమయంలో అందిస్తే దరఖాస్తుదారుకు అధికారుల పైన మరియు ఆర్.టి.ఐ చట్టం పైన గౌరవం పెరుగుతదని అన్నారు. ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్ మోహ్సి నా పర్వీన్ మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం నూతన స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ ఏర్పాటు తర్వాత పెండింగ్లో ఉన్న 18 వేల కేసులలో 2300 పైగా కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. పిఐఓ అధికారులు ఆర్టిఐ చట్టం అమలుపై లేవనెత్తిన సందేశాలకు సమాధానాలు ఇచ్చారు. రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ కమిషనర్ దేశల భూపాల్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం అమలై 20 సంవత్సరాలు పూర్తయిన ఈ సందర్భంగా ఈ సంవత్సరాలలో వచ్చిన కేసులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తు దారు తృప్తి పొందేలా నిర్ణీత సమయంలో సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అడిషనల్ కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్యరెడ్డి, పిఐఓ లు, ఏపీఐఓ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన చట్ట సవరణ చేయాలి

-మున్సిపాలిటీలో లేని నిబంధన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎందుకు ?

-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

భీమదేవరపల్లి మండల ప్రతినిధి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరూ పిల్లల నిబంధన విషయంలో చట్ట సవరణ చేయాలి స్థానిక సంస్థల ఎలక్షన్లలో స్థానిక సర్పంచి, ఎంపిటిసి ,జడ్పిటిసి అభ్యర్థులు ఎంతమంది పిల్లలు ఉన్న స్థానిక సంస్థలలో పోటీ చేయడానికి అవకాశం కల్పించే విధంగా చట్ట సవరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అదే మున్సిపాలిటీలలో లేని నిబంధన స్థానిక సంస్థలలో ఎన్నికల్లో ఎందుకు అని దుయ్యబట్టారు, మున్సిపాలిటీలలో ఉన్న నిబంధనకు అనుకూలంగా స్థానిక సంస్థలు ఎలక్షన్లలో కూడా ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించే విధంగా కీలక నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. స్థానిక ఎన్నికల చట్ట సవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,ప్రజాప్రతినిధులు ప్రభుత్వపై ఒత్తిడి తెచ్చి ప్రజాప్రతినిధులు ఇద్దరు పిల్లలున్న వారే ఎన్నికల్లో పోటీ చేయుటకు అర్హులు అనే నిబంధనలను తొలగించే విధంగా ప్రయత్నాలు చేయాలి.స్థానిక సంస్థలలో పోటీచేయాలనే కోరికను అధిక సంతానం ఉండటం వల్ల చేయలేకపోతున్న వారు చాలా మంది ఉన్నారని ,మున్సిపాలిటీలో కూడా ఇలాంటి నిబంధనలు ఉన్న 2019 మున్సిపాలిటీ చట్ట సవరణ తీసుకురావడం జరిగింది అదేవిధంగా ప్రజాప్రతినిధులు ,ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అన్ని పార్టీల నాయకులు పార్టీలకతీతంగా ఇద్దరు పిల్లల నిబంధనలను సవరణ చేసి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వానికి ఒత్తిడి తేవాలని



కోరుతున్నాం.మునిసిపాలిటీలకు లేని నిబంధన స్థానిక ఎలక్షన్లకు ఎందుకు..? స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని సవరణ చేసిన తర్వాతనే స్థానిక ఎలక్షన్ల నోటిఫికేషన్ విడుదల చేయవసినదిగా ప్రభుత్వానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం.

# రక్తదానం చేయుట కు యువకులు ముందుకు రావాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి,ఆగస్ట్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి అధ్యాపకుల విద్యార్థుల సహకారంతో ఈ కాలేజీ పూర్వ విద్యార్థి కీర్తిశేషులు జెర్సీ బాల్రాజ్ గౌడ్ జ్ఞాపకార్థం కాలేజ్ ఆడిటోరియంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు , అధ్యాపకులకు



అభినందనలు తెలియజేశారు. అవసరమన్న వారికి ఆపదలో రక్త దానం చేసి ప్రాణాలు కాపాడాలని, ముఖ్యంగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రక్తదాన విషయంలో రాష్ట్రంలోనే ముందుండాలని అన్నారు. మన జిల్లాకే కాకుండా చుట్టుపక్కల జిల్లాలకు కూడా రక్తాన్ని అందిస్తున్నామని, మన జిల్లాలోని జిల్లా అధికారులు, మరియు సిబ్బంది తప్పకుండా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ప్రతి ప్రజావాణిలో కోరుచున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం రాజన్న , కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధులు రఘుకుమార్, దస్థిరం, నరసింహం, రమేష్ రెడ్డి, కాలేజీ అధ్యాపకులు శ్రీనివాస్ రావు, సుధాకర్, కీర్తిశేషులు బాలరాజు భార్య, పిల్లలు, విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు.

# రైతు బీమా దరఖాస్తుకు చివరి రోజు గడువు

-రైతు బీమా చేయండి - దీమాగా ఉండండి..

-కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించండి..

-వీణవంక ఏ ఈ ఓ అందె గౌతమి..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 12( తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో కొత్తగా సాగు భూములను పట్టా చేయించుకున్న రైతులందరూ, రైతు బీమా చేయించుకోనే అవకాశం కల్పించింది. రైతు బీమా పై వీణవంక ఏఈఓ అందె గౌతమి మాట్లాడుతూ.. రైతులు బీమా చేయించుకోండి- ధీమాగా ఉండండి.. మీ



కుటుంబానికి ఆర్థిక చేయూతనందించండని కోరుతూ..రైతులు అనుకోని సందర్భంలో ప్రమాదంలో మరణించినట్లయితే, ప్రభుత్వం నుండి ఉచితంగా ఐదు లక్షల వస్తాయని, మీ కుటుంబానికి భద్రతతో పాటుగా, ఆర్థిక భరోసా ఉంటుందని, రైతు బీమా లేని రైతు సోదరులందరూ వెంటనే రైతు బీమా అప్లికేషన్, పట్టదారు పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, మీ ఫోన్ నెంబర్ అప్లికేషన్ కు జత చేస్తూ, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆగస్టు 13 తేదీ సాయంత్రంలోగా అందజేయాలన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సదాశివపేట శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థి అభినందన సభ

సదాశివపేట, ఆగస్టు 12, ( తెలంగాణ పత్రిక )

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏబీవీపీ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి తోట లవణ్ కుమార్ గ మరియు మోటివేశనల్ స్పీకర్ శ్రీనివాస్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విధ్యార్థి సంఘాలనగానే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దర్నాలు, రాస్తారోకోలు చేసి ట్రేడ్ యూనియన్ లుగా కనిపిస్తుంటాయి. కాని విద్యార్థి పరిషత్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడంలో ముందుండడంతోపాటు, విద్యారంగమంతా ఒక కుటుంబమనే భావనను విద్యార్థులలో కలుగ జేస్తున్నది. స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్లు, సాఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కార్పోరేట్ కాలేజీల అక్రమాలు అధిక ఫీజులు, విద్యార్థుల ఆత్మహత్యలు, ప్రభుత్వ విద్యాలలోపేతం తదితర విద్యారంగ సమసయ్యల పరిష్కారం కోసం దర్నాలు, రాస్తారోకోలు, కలెక్టరేట్ ముట్టడి, అసెంబ్లీ సచివాలయ అంచెలంచెల భద్రతలను సైతం చేధించి దుసుకుపోవడం, తుపాకి గుండుకు గుండెను చూపి ఎంతటి తెగింపునైనా ప్రదర్శించడం అనేక సందర్భాలలో విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ప్రదర్శించినారు. విద్యారంగలో అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు బయటపెట్టి విద్యా సంస్థలను






పరిరక్షించిన సందర్భాలనేకం ఉన్నాయని వారు అన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం కోసం ఉత్తమ విద్యార్థి అభినందనసభలు, ప్రతిభా పురస్కారాలు, ఇంజనీరింగ్ విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడం కోసం "సృజన" మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా "నైపుణ్య" మేనేజిమెంట్ విద్యార్థుల కోసం "చేతన" లా విద్యార్థుల కోసం, ధన్వంతరి, యువక్రాంతి క్రీడోత్సవాలు, స్త్రీశక్తి దివస్ హేటిటేజ్ పేరుతో స్పోర్ట్స్, గేమ్స్, కల్చరల్ ఆక్టివిటీస్ లాంటి విభిన్న కార్యక్రమాలను ఏబీవీపీ నిర్వహిస్తున్నది. అన్ని వర్గాల విద్యార్థులకు కార్య విస్తరణ గాను ఏబీవీపీ వివిధ ఆయామాలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తున్నాయి (స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్) పేరుతో జల్, జమీల్, జంగల్, అనే నివాదంతో పర్యావరణ కార్యక్రమాలతో ముందుకు పోతుంది, 370 ఆర్టికల్ రద్దులో ABVP కీలక పాత్ర పోషించింది. విద్యార్థులకు నైపుణ్య కార్యక్రమాలు పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులు భవిష్యత్తు కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించడం జరుగుతుంది. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే సమాజానికి ఉపయోగపడేలాగా వారిని తయారు చేయడం, మెడిసిన్ వాళ్లకు మెడిసిన్ గిరిజన విద్యార్థులకు వనవాసి పేరుతో వారి కార్యక్రమాలు నిర్వహించడం. రాష్ట్రీయ కళా మంచ్ పేరుతో విద్యార్థుల్లో ఉన్న కలలను వెలికి తీయడం ఇలా అనేక కార్యక్రమాలు విద్యార్థి పరిషత్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, సామాజిక సమరసత సాధన కోసం అఖిల భారతీయ విధ్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ ముందు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాజు, నగర కార్యదర్శి కృష్ణ, ఖేల్ కన్వీనర్ వినయ్, నగర సంయుక్త కార్యదర్శులు శివమని, జశ్వంత్, ఉపాధ్యక్షులు మనోజ్, పాండు,నగర హాస్టల్ కన్వీనర్ రాకేష్. కార్యకర్తలు వల్లభ, అమరదీప్,సిద్దార్థ, ఓంకార్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పాలి - బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

నార్సింగి ఆగస్టు 12 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు మండల కేంద్రంలో బిజెపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ 300 మీటర్ల మువ్వెన్నల జెండా పట్టుకున్న విద్యార్థినీ,విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపిస్తూ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.మూడు రంగుల భారీ జెండాతో పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు పట్టణ వాసులు




నాయకులతో ర్యాలీ ఎంతో ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ తిరంగా యాత్రలో కుల మత ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ర్యాలీలో పాల్గొనాలని భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపు నిచ్చారు.ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతీయుల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి,దుబ్బాక అసెంబ్లీ కో కన్వీనర్ గోవింద్,బీజేపీ మండల అధ్యక్షుడు శిర్న చంద్ర శేఖర్,పట్టణ అధ్యక్షుడు నర్సింలు,మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్,శ్రీనివాస్,కిసాన్ మోర్చా హరిబాబు,రమేష్,మండల ఉపాధ్యక్షులు రాకేష్ ప్రశాంత్, నర్సింలు,కోశాధికారి గురు పాదం, నరేష్,రమేష్,స్వామి,లక్ష్మణ్,దుర్గేష్, స్వామి గౌడ్,రాములు,ఆంజనేయులు, శంకర్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించండి

కామారెడ్డి ,ఆగస్టు 12( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపి గౌతమ్ కలిసి, ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు ముఖ్యమైన డిమాండ్లు, సూచనలు సమర్పించారు.

ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రధాన డిమాండ్లు బేస్మెంట్ లెవల్ పేమెంట్ల ఆలస్యం నివారణ నిర్మాణం పూర్తయినా, ఫోటోలు అప్‌లోడ్ చేసినా, నెల రోజులైనా చెల్లింపులు జమ కాని లబ్ధిదారులకు వెంటనే చెల్లింపులు చేయాలి. మునుపటి బేస్‌మెంట్‌ల ఆమోదం పథకం ప్రారంభానికి ముందు నిర్మించిన బేస్‌మెంట్‌లకు ఆమోదం ఇచ్చి చెల్లింపులు విడుదల చేయాలి. చిన్న ప్లాట్లలో జి ప్లస్ వన్ ప్రభుత్వ పరిమితి కంటే చిన్న ప్లాట్లలో కూడా జి ప్లస్ వన్ నిర్మాణం అనుమతించాలి. ప్లాట్ సైజు సడలింపు 400–600 చదరపు అడుగుల పరిమితిలో 20 చదరపు అడుగుల వరకు భిన్నత అనుమతించాలి. అసిస్టెంట్ ఇంజనీర్‌ల నియామకం – ప్రతి మండలానికి ఒక అసిస్టెంట్ ఇంజనీర్‌ను నియమించి పర్యవేక్షణ బలోపేతం చేయాలి. మంజూరైన ఇల్లు ఇంకా నిర్మాణం ప్రారంభించని సందర్భాల్లో, ప్రభుత్వం సంబంధిత వారికి సహకారం అందించడంతో పాటు, ఇతర అర్హుల కుటుంబాలకు కూడా అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రయోజనం అందించాలి చిన్న లోపాల సవరణ నిర్మాణంలో చిన్న లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుతూ చెల్లింపులు విడుదల చేయాలి. పెండింగ్ పేమెంట్ సమస్యల పరిష్కారం – గత ప్రభుత్వ హయాంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించుకున్న లబ్ధిదారులు చెల్లింపులు ఆలస్యం కావడం వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఇటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి వెంటనే పేమెంట్లు విడుదల చేయాలనీ కోరారు.



ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపి గౌతమ్ ఎమ్మెల్యే డిమాండ్లకు సానుకూలంగా స్పందించారు.

## విద్యార్థులకు టై, బెల్టు,బ్యాడ్జిలు సమకూర్చిన ప్రవాస భారతీయుడు కొప్పుల జైవర్ధన్ రెడ్డి

-ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు , బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్....

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని పంజగుల ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దారమోని గణేష్ సమక్షంలో ఆస్ట్రేలియా దేశంలో స్థిరపడిన ముకురాల గ్రామానికి చెందిన కొప్పుల జైవర్ధన్ రెడ్డి అనే ప్రవాస భారతీయుడు సహకారంతో పంజుగుల గ్రామంలో చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్టు,బ్యాడ్జి లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ధారమోని గణేష్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యార్థులకు తనకు తోచిన సహకారాన్ని గత కొద్ది సంవత్సరాలుగా చేస్తున్నానని ఇప్పటికీ దాతల సహాయంతో సుమారు 6 లక్షలకు పైగా ఖర్చుతో పాఠశాలలో మౌలిక వసతుల





కల్పనకు తన వంతుగా కృషి చేశానని ప్రభుత్వ పాఠశాలలు బలంగా ఉంటేనే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యను అభ్యసించి పల్లెల నుండి గ్రామాల నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి ఉద్యోగాలు సాధిస్తారని ఆశాభావంతోనే పంజుగుల్ గ్రామంలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన వరవడితో విద్య అందించే విధంగా సహకరిస్తుంటారని, ఈరోజు పాఠశాల విద్యార్థులకు టై ,బెల్టు ,బాడ్జిని అందించడం కొరకు సహకరించిన కొప్పుల జై వర్ధన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు గ్రామ ప్రజల తరపున,విద్యార్థిని తల్లిదండ్రుల తరపున దారమోని గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి గుత్తి కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం రామేశ్వరయ్య ,ఆంజనేయులు, శివకుమార్, వైడూర్య, మురళి, గ్రామ యువకులు బాలరాజు, శ్యామ్ తదితరులు ఉన్నారు.

## 'మహిళలను పొదుపు సంఘాల్లో చేర్పించాలి'

-ఏపీఎం ప్రసాద్

ఎల్లారెడ్డి, ఆగస్టు12(తెలంగాణ పత్రిక):



గ్రామాల్లో ఉన్న మహిళలను గుర్తించి,వారిని పొదపు సంఘాల్లో చేర్పించాలని ఐకేపీ సదాశివనగర్ ఏపీఎం ప్రసాద్ సూచించారు.మంగళవారం ఐకేపీ కార్యాలయంలో విఓఏల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...సంఘంలో లేని మహిళలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పక్కాగా కొత్త సంఘాలు ఏర్పాటుచేయాలని కోరారు.కిశోరా బాలికల సంఘం,వృద్ధ,దివ్యాంగ నూతన సంఘాలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో సీసీలు అంజయ్య,లింగం,రాములు,నరేందర్ రెడ్డి,కృష్ణాంజలి,సౌజన్య,అకౌంటెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో గాంధీభవన్' వెళుతున్న బీజేపీ నాయకుల అరెస్ట్

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,12 (తెలంగాణ పత్రిక):



హైదరాబాద్లోని పెద్దమ్మ ఆలయం కూల్చివేతకు నిరసనగా 'చలో గాంధీభవన్' ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. మంగళవారం తెల్లవారుజామునే పోలీసులు రంగంలోకి దిగి బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. తమ అరెస్టులు అక్రమమని నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పడిగే దాసు, జనరల్ సెక్రెటరీ గడ్డం నాగరాజు, ఉపాధ్యక్షులు నరేష్ కురుమ, ఉపాధ్యక్షుడు బాలకిషన్, పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమతో ఉత్తమంగా సేవలు అందించాలి

- జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



నార్సింగి ఆగస్టు 12 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ నవ్యశ్రీ తో పాటు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆస్పత్రి రికార్డులను,వైద్యం కోసం వచ్చే అవుట్ పేషెంట్ రికార్డులను ల్యాబ్ రికార్డులను పరిశీలించారు.ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగేలా సిబ్బంది చొరవ చూపాలన్నారు.బాధలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ప్రేమతో ఉత్తమంగా సేవలు అందించాలన్నారు. టీబీ నిర్మూలనకు సూచనల మేరకు సిబ్బంది ప్రత్యేక కృషి చొరవ చూపాలని సూచించారు.ఆరోగ్య కేంద్ర సిబ్బంది పని తీరు పరిశుభ్రత పై ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీ రాం సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రవి కుమార్,డాక్టర్ వైశాలి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నర్మాల గురుకులలో మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 12



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మాల గురుకుల సాంఘిక సంక్షేమ హాస్టల్లో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బాల బాలికలకు సామాజిక భావోద్వేగా పరిస్థితులు సంబంధించిన మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, సి హెచ్ ఓ రమేష్, కళాశాల ప్రిన్సిపల్ ఎం సృజన, ఏఎన్ఎం రజిత, ఎంఎల్ఎన్ పి భారతి, జిఎన్ఎం రమాదేవితో పాటు హాస్టల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విద్యార్థుల పాలిట చదువుల జ్ఞాన సముద్రాలు

**-వీణవంక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి..**

వీణవంక ప్రతినిధి, ఆగస్టు12( తెలంగాణ పత్రిక).



ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక యందు మంగళవారం ఎస్.ఆర్ రంగనాథన్ 133వ జయంతిని పునస్కరించుకొని కళాశాలలో ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ కే రాజిరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని వాటిని భారతదేశంలో ఆధునికరించుటలో వారి యొక్క పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపినారు వారి యొక్క సేవలను గుర్తిస్తూ వారికి భారత ప్రభుత్వం " పద్మశ్రీ" ప్రధానం చేసి సత్కరించింది గ్రంథాలయ విద్యను ప్రపంచంలో చేకూర్చినవారు ఎస్.ఆర్.రంగనాథన్ రూపొందించిన గ్రంథాలయ పంచ సూత్రాలు 1. ఉపయోగం కోసం పుస్తకాలు,2. ప్రతి పుస్తకానికి ఒక చదువరి,3. ప్రతి చదువరికి ఒక పుస్తకం,4. చదువరి సమయం పొదుపు చేయాలి,5. గ్రంథాలయం ఒకసజీవసంస్థఅనితెలిపారు. కళాశాల గ్రంథపాలకులు ఎన్.రామ్ మోహన్ మాట్లాడుతూ..గ్రంథాలయాలతో భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చుఉన్నతలక్ష్యాలనుసాధించవచ్చున్నారు. ఇట్టికార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్ భాస్కర్ శోభన్ బాబు,జయపాల్ రెడ్డి, కరుణ,స్వప్న, శైలజ,కల్పన తో పాటు బోధనేతర సిబ్బంది జమీల్,రాజశేఖర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాంబ్ డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీ చేస్తున్న పోలీసులు



నార్సింగి ఆగస్టు 12 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శాంతి భద్రత ఏర్పాట్లలో భాగంగా మెదక్ బాంబు స్క్వాడ్ ప్రత్యేక టీమ్ పోలీసు శునకాలతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు జాతీయ రహదారి 44 పై నిలిపిన వాహనాలతో పాటు బస్ స్టాప్ పరిసర ప్రాంతాల దుకాణ సముదాయాలను తనిఖీ చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సురక్షితమైన సంతోషకర వాతావరణంలో ప్రజలు వేడుకలు జరుపుకోవడానికి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని స్క్వాడ్ సిబ్బంది తెలిపారు. శాంతి పరిరక్షణ కోసం ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అనుమానాస్పద వస్తువులు వాహనాలు వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని స్థానిక ఎస్ఐ బీమరి సృజన ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నేతలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 12



రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల లో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారాని అరుణ తెలిపారు.కార్యక్రమంలో సంఘం కార్యదర్శి నారాయణ, కార్యవర్గ సభ్యులు సృజన, శంకరమ్మ, రమ, శిరీషా, శేఖర్ రెడ్డి, షౌకత్, తదితరులున్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మఠంపల్లి, ఆగస్టు 12(తెలంగాణ పత్రిక)



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసిందని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు గంగసాని యల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బక్కమంతుల గూడెంలో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను స్థానిక నాయకులతో కలసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చింతారెడ్డి భాస్కర్ రెడ్డి, గ్రామశాఖఅధ్యక్షులు సోమిరెడ్డి గోవిందరెడ్డి, బలుపునూరి వీరారెడ్డి, ముడేం చిన్నరాంరెడ్డి, మాబు తదితరులు పాల్గొన్నారు.

# వినాశనకర విధానాలతో దూరమవుతున్న విద్యా వైద్యం

**-ఉచిత విద్యా వైద్యంకై ప్రజా పోరాటాలే శరణ్యం**

**-ఎ ఐ ఎఫ్ డి వై - ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర సదస్సులో ప్రొఫెసర్ వినాయక రెడ్డి,ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

నర్సంపేట ఆగస్టు 12 తెలంగాణ పత్రిక





పాలకుల వినాశనకర విధానాలతో ప్రజల అభివృద్ధికి ఉచితంగా అందించాల్సిన విద్య వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీగా పేద మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా విద్య, వైద్యం- ప్రభుత్వ రంగం అనే అంశంపై రాష్ట్ర సదస్సు ఎ ఐ ఎఫ్ డి వై - ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి పల్లె మురళి ల అధ్యక్షతన హనుమకొండ ప్రెస్ క్లబ్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ రాష్ట్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ వినాయక రెడ్డి, గాదగోని రవి మాట్లాడుతూ సామాజిక అభివృద్ధి ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని కానీ వాటికి మూల కారణమైన విద్య వైద్యాన్ని వ్యాపారంగా మార్చి పేద మధ్యతరగతి ప్రజానీకానికి అందనంత దూరంలో ఉంచారని ప్రభుత్వ రంగంలో కొనసాగాల్సిన విద్యా వైద్య రంగాలను నీరుగార్చి ప్రైవేటీకరణ పేరుతో పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించి దోచుకునేందుకు పాలకవర్గాలు వీలు కల్పించాలని 1991లో తీసుకువచ్చిన నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతిలిచ్చి ఇష్టానుసారంగా దోచుకునేందుకు విధానా రూపకల్పన చేశారని ఈక్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఆస్పత్రులు పూర్తిగా నీరుగార్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించకుండా పరోక్షంగా ప్రైవేటు విద్యా వైద్య వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతుందని అందులో భాగంగా కష్టజీవులైన పేద మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్యం అందని ద్రాక్షగా మారిందని, కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినా ప్రైవేటు విద్యాసంస్థలను ప్రైవేటు ఆసుపత్రులను పట్టించుకునే నాధుడే లేరని అన్ని వ్యాపారాల కంటే విద్యా వైద్య వ్యాపారం కొన్ని వందల రెట్లు జరుగుతున్నదని ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని విపరీతమైన ఫీజులను దండుకుంటున్న కనీస నిబంధనలను పాటించకపోయిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్లో కనీసం 10 శాతం నిధులను కేటాయించి పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రజల వైద్యానికి తగిన తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యా వైద్య రంగాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పాలకులపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్ వస్కుల మట్టయ్య రాష్ట్ర కార్యదర్శులు వనం సుధాకర్ గడ్డం నాగార్జున బాలికల రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి కుంభ0 సుకన్య నర్ర ప్రతాప్ మంద రవి ఐక్య ప్రజానాట్య జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, పోతుగంటి కాశి, టీ.కుమార్, గడ్డం శ్రీకాంత్, సుల్తానా బేగం, పొలబోయిన రాజు, మార్త నాగరాజు, రజియా బేగం,ఐతమ్ నగేష్, మలోతు సాగర్. ముక్కెర రామస్వామి తదితరులతోపాటు ఆయా సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రహిత సమాజముగా ప్రతిమ ఫౌండేషన్ వికాస తరంగిణి వారి ఆరోగ్య సదస్సు

**-క్యాన్సర్ ముక్త జిల్లా గా వరంగల్ శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి పిలుపు**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 తెలంగాణ పత్రిక





ఆరెపల్లి హనంకొండ, వరంగల్ జిల్లా, ప్రతిమ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ హాస్పటల్ నందు వికాస తరంగిణి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు రాధాకృష్ణ వారి కార్యవర్గ బృందం వివిధ శాఖల కార్యకర్తల ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహస సదస్సు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మెగా క్యాంపును ప్రారంభించడానికి మన జగధాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ స్వామి వారు స్వయంగా హాజరై వ్యాధి గ్రస్తులైన వారికి మొదటి సంతకం చేసి ఘనంగా ప్రారంబం చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రజలు సమాజంలో కలుషితమైన వాతావరణం పరిస్థితి దృష్ట్యా ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని వ్యాధులు మనకి తెలియకనే శరీరంలో ఉంటాయాని అవి గొంతు కావొచ్చు, గర్బాషయం, దీర్ఘ తలనొప్పి, డెంటల్ కావొచ్చు, నోటి క్యాన్సర్, గైనిక్, రొమ్ము, బ్రెయిన్, నోటి క్యాన్సార్, కీళ్ల నొప్పులు, నరాల బలహీనత బోన్ క్యాన్సర్ ఇత్యాధి వ్యాదులు మొధటి దశలోనే గుర్తించి ఇట్టి ఉచిత సేవ ప్రతిమ ఇన్స్టిట్యూట్ వికాస తరంగిణి సంయుక్త ముగా నిర్వహించడం వరంగల్ జిల్లాకే గమనార్హం అని ఇట్టి ఔషాధ చికిత్స వినియోగం చేసుకోవాలని, ఒక వేల క్యాన్సర్ అని నిర్ధారణ ఐతే చికిత్స ఛేయడానికి ప్రతిమ హాస్పటల్ ముందుకు వచ్చిందని వారి యజమాన్యానికి డాక్టర్స్ బృందానికి మంగళాశాషనాలు తెలిపారు ఇంతటి వర్షాలు ప్రతి కూల వాతావరణం వున్నా వయస్సు పైబడిన వికాస తరంగిణి మహిళలు సభ్యులు కార్యకర్తలు కో ఆర్డినేటర్స్ అందరికి మంగళశాషనాలు చెప్పారు, వరంగల్ లో క్యాన్సర్ ముక్త లేని జిల్లా గా చెయ్యాలని చెప్పారు కార్యక్రమ ప్రారంభంలో మొధట హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ అవినాష్ , మాట్లాడుతూ ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్ తెలంగాణ లోనే మొట్టమొదటి ట్రిపుల్ ఎఫ్ టెక్నాలజీ, మూడు వందల పడకలు,క్యాన్సర్ డయాగ్నిక్, గ్రాస్ట్రో ఎంటరాలజీ, డయాలసిస్, ఐసీయు ఎమర్జెన్సీ 24 గంటలు సేవలకై మా ఇన్స్టిట్యూట్ ముందుకు వస్తుందని ఇట్టి సేవ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు, వికాస తరంగిణి అధ్యక్షులు శ్రీ రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క వికాస తరంగిణి కార్య కర్త, ఆచార్య సేవగా, ఆచార్యులవారు ఆనందించే విధముగా, ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఒక్క సంవత్సరం వరుసగా గ్రామ గ్రామాల్లోకి ఇంటింట ప్రజల్లోకి వెల్లి ప్రచారం చెయ్యాలని ఈ క్యాంపు యొక్క వివరాలను అన్ని కరపత్ర పాంప్లెంట్ ద్వారా రోగాల సమాచారం కార్యకర్తలు ప్రచారం చెసి వ్యాధిగ్రాస్త బాధితులను గుర్తించి వారి పేరు రిజిస్ట్రేషన్ చికిత్స తీసుకుని రావాలని సహకరించాలని చెప్పారు చివరగా వచ్చిన అన్ని వివిధ శాఖలకు స్వామి వారు మంగళషాశనాలు తెలిపారు ఆనంతరం కార్యక్రమం ముగిసింది

# ఘనంగా ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జెండాను ఆవిష్కరించిన ఎఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా)



భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి మా అంతం చూసిన స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతో మంది యువ కిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని, నాటి నుంచి నేటి వరకు 89 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఎఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దానిలో భాగంగా నాగర్ కర్నూల్ సిపిఐ లక్ష్మణ సారీ భవనం ఎదుట ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అధ్యక్ష వహించిన నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు-పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని పోరాటం చేసిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన సంఘం ఎఐఎస్ఎఫ్ అని అన్నారు. ఎంతో మంది రాజకీయ వేత్తలను, మేధావులను అందించిన చరిత్ర ఎఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటంలో, హాస్టళ్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని, 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎఐఎస్ఎఫ్ ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలల్లో పాల్గొన్న నాయకులు ఏఐవైఎఫ్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు దేశమని ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లేష్, అభిషేక్, తరుణ్, మల్లికార్జున్, అరుణ్, మధు, ప్రకాష్, నవీన్ తదితరులు ఉన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# గణిత శాస్త్రం సులభ పద్ధతులో నేర్చుకోవాలి

-విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసుదేవరావు...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి).

కల్వకుర్తి మండలంలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసుదేవరావు ఆధ్వర్యంలో గణిత సాధన- సులభమేళకువలు అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించి గణితానికి సంబంధించిన అనేక విషయాలను వివరించారు,గణితంలోని ప్రతి భావనను లోతుగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. కేవలం సూత్రాలను కంఠస్థం చేయకుండా, భావన వెనుక ఉన్న కారణాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని,ప్రతి ఒక్కరూ ఒకే విధంగా నేర్చుకోరు. మీకు బాగా నచ్చే మరియు గణితాన్ని అర్థం



చేసుకోవడానికి సహాయపడే అభ్యాస పద్ధతిని కనుగొనండి. ఉదాహరణకు, మీరు వీడియో పాఠాలు చూడటం, పుస్తకాలు చదవడం లేదా ట్యూటర్‌తో కలిసి పని చేయడం వంటివి చేయవచ్చు అని అనంతరం ప్రతి విద్యార్థికి గణితం వర్క్ బుక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటరమణ గారు మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితము ప్రతి వ్యక్తికి



ఎంతో అవసరమని గణితం లేనిదే మానవ జీవితం లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసులు,ఆనంద్ కుమార్ రెడ్డి, శ్యామల దేవి, జైపాల్,, నరసింహ,నరసింహ గౌడ్,గోపాల్,నారాయణ గౌడ్, యాదయ్య గౌడ్, పాండు, మన్సూర్,ప్రభావతి, దాసు, రాజశ్రీ, ఛాత్రోపాధ్యాయులు ఉన్నారు.

# భారీ వాహనాలకు అనుమతించిన ప్రభుత్వానికి,అధికారులకు ధన్యవాదాలు

-టైగర్ జోన్ పేరుతో కొనసాగుతున్న మిగత ఆంక్షలన్ని ఎత్తివేసి, జన్నారం మండల అభివృద్ధికి సహకరించాలి

-సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికరపు అశోక్

జన్నారం మండల ప్రతినిధి ఆగష్టు 12 (తెలంగాణ పత్రిక)

కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో జన్నారం మండలంలో గత 15 సంవత్సరాలుగా అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయని, ఇందులో భాగంగా జన్నారం మండలంలోకి భారీ వాహనాలను రావడాన్ని నిషేధించడంతో మండలంలోకి భారీ వాహనాలు రాకపోవడం మూలంగా వ్యాపారస్తులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికరపు అశోక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నిబంధనలు ఎత్తివేయాలని సిపిఎం,వ్యాపారస్తులు,ఇతర ప్రజా సంఘాలు,సామాజికవేత్తలు పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అధికారులు సానుకూలంగా స్పందించి జన్నారం మండలంలోకి భారీ వాహనాలను అనుమతిస్తూ, నిర్ణయం చేయడం సంతోషకరమైన విషయం దీనికి ప్రభుత్వానికి,అధికారులకు సిపిఎం జన్నారం మండల



కమిటీ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా టైగర్ జోన్ పేరుతో జన్నారం మండలంలో తీవ్రమైనటువంటి ఆంక్షలు అనేక సంవత్సరాల నుంచి కొనసాగుతున్నాయి. పశువుల మేతపై,వంటకు ఎండు కర్రలు తీసుకు రానియ్యక పోవడం,బొంగు తెచ్చుకోకుండ చేతి వృత్తిదారుల జీవన ఉపాధికి ఆటంకాలు కల్పించడం,వాగులలో, చెరువులల్లో చేపలు పట్టుకోనివ్వకపోవడం,బట్టలు శుభ్రం చేసుకొనివ్వక పోవడం,అటవీ ప్రాంతాల్లో ఉన్న రహదారుల వెంట గ్రామాలకు వెళ్లేవారి పైన నిర్బంధం పెట్టడం, మహిళలను కించపరిచే విధంగా వ్యవహరించడం కొనసాగుతుందన్నారు. ఈ ఆంక్షలను కూడ పూర్తిగా తొలగించాలని సిపిఎం పార్టీ గత 12 సం.రాల నుంచి పోరాటాలు చేస్తూ వస్తుంది.మీడియం బాబురావు సీపీఎం భద్రాచలం ఎంపీ జన్నారం లో పలు సందర్భాల్లో జరిగిన ధర్నాలు, ఊరేగింపులు,బహిరంగ సభల్లో పాల్గొనడం జరిగింది.పలు మార్లు ఛలో మంచిర్యాల కలెక్టరేట్ నిర్వహించడం ఇందులో అప్పటి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొనడం జరిగింది.పోరాటాల సందర్భంగా కనికరం రాజన్న,పోతు శంకర్ తో పాటు 9 మంది పైన అప్పటి ప్రభుత్వం, అధికారులు అక్రమ కేసులు కూడా పెట్టడం ఆ కేసు 8 సం.రాల అనంతరం ఇటీవలనే కొట్టి వెయ్యడం జరిగింది. జన్నారం మండల ప్రజల శ్రేయస్సుకోసం మిగతా ఆంక్షలు ఎత్తి వేయాలని, మండల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను, ఫారెస్ట్ శాఖ అధికారులను ఈ సందర్భంగా సిపిఎం జన్నారం మండల కమిటీ కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కూకటికారి బుచ్చన్న,సీపీఎం సీనియర్ నాయకులు గుడ్ల రాజన్న,అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న,పోతు విజయ,పురుషోత్తం,దుర్గం పోష లింగు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శతవార హనుమాన్ చాలీసా యజ్ఞ మహోత్సవం

-వేములవాడలో భక్తి తరంగాల ఉప్పెన

వేములవాడ, ఆగస్టు,12, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయినా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి సన్నిధిలో మంగళవారం శతవార హనుమాన్ చాలీసా యజ్ఞ మహోత్సవం వైభవంగా జరిగింది. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం జరుగుతున్న చాలీసా పారాయణం 100వ వారానికి చేరుకోగా భక్తుల ఆనందం, ఆధ్యాత్మిక ఉత్సాహం తారాస్థాయికి చేరింది. ఈ సందర్భంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు నుండి శ్రీ భీమేశ్వర ఆలయం వరకు హిందూ ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు నగర సంకీర్తనలో పాల్గొన్నారు. 'శ్రీరామ



జయరామ జయ జయ రామ' ఘోషలతో వీధులు మార్మోగాయి.అనంతరం ఆంజనేయ స్వామి సన్నిధానం ప్రధాన కార్యక్రమంగా 108 సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించగా, మంత్రోచ్చారణల ధ్వనితో ఆకాశమే రణగొణమయ్యింది.భక్తుల హృదయాలు ఆంజనేయ చరణాల ధ్యానంలో లీనమయ్యాయి.పారాయణం అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ జరిగింది.వందలాది మంది భక్తులు భక్తి పరవశంలో ప్రసాదాన్ని ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి నాయకులు మోటూరి మధు, గడప కిషోర్ రావు తదితరులు పాల్గొన్నారు. "హనుమాన్ చాలీసా పారాయణం మనసుకు అపూర్వమైన శాంతి, ధైర్యం ఇస్తుంది." ఈవో రాధా భాయ 100 వారాల నిరంతర పారాయణం నిర్వహించడం ఇది మా జీవితంలో గొప్ప భాగ్యమని హిందూ ఉత్సవ సమితి నాయకులు మోటూరి మధు, గడప కిషోర్ రావు అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంలో భాగంగా గుణాత్మకమైన విద్య అందించడం

# కోసమే తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని

-బోధనాభ్యాసన సామాగ్రి,వేల నిర్వహించడం జరిగింది

-వెల్దుర్తి మండల విద్యాధికారి సీతారాం

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,12 (తెలంగాణ పత్రిక):

విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం కోసమే టిఎల్ఎం మేళా నిర్వహించినట్లు వెల్దుర్తి ఎంఈఓ సీతారాం తెలిపారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం టిఎల్ఎం మేళానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సీతారాం పాల్గొన్నారు. మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన అధ్యాపకులు తయారుచేసిన పరికరాలను మేళాలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సులభంగా విద్య అందించడం కోసం ఉపాధ్యాయులు తయారుచేసిన పరికరాలను ఈ మేళాలో ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. మండల స్థాయిలో జరిగిన ఈ మేళాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధ్యాపకులను జిల్లా స్థాయి మేళాకు పంపిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేత్వంలో భాగంగా గుణాత్మక విద్య అందించడం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు





# సెప్టెంబర్ 1 న సిపిఎస్ రద్దు మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 12



పిఆర్టియు టిఎస్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి పిలుపు మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పెన్షన్ విద్రోహ దినం అయినా సెప్టెంబర్ ఒకటో తేదీన పిఆర్టియు టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టిజేఏసీ జగిత్యాల జిల్లా శాఖ చైర్మన్ నాగేందర్ రెడ్డి కన్వీనర్ రవి బాబు ఆవిష్కరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఓపిఎస్ విధానంను పునరుద్ధరించాలని వారు కోరారు.కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57,58 లను అనుసరించి 2004 సంవత్సరం కు నోటిఫికేషన్ ద్వారా ఎంపిక 2004 తర్వాత ఉద్యోగం పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యూపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. మహా ధర్నాకు వేలాదిగా ఉద్యోగ ఉపాధ్యాయులు తరలి రావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు రాఘవ,సుగుణాకర్ పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజు, భూపాల్ రావు,చంద్రశేఖర్ రెడ్డి రాజేందర్, రత్నాకర్ రావు జమున,చందన,వేణు గోపాల్ రావు, పద్మ ,అనుజ,విజయ్ రావు ఉమేష్,శ్రీనివాస్,ప్రభాకర్,వాజిద్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన తహసీల్దార్

గొల్లపల్లి ఆగస్టు 12తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండల నూతన తహసీల్దార్ గా మహమ్మద్ అబ్దుల్ మజీద్ మంగళవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో పలువురు తహసిల్దార్లను కలెక్టర్ బదిలీ చేయగా బుగ్గరాం తహసిల్దార్ గొల్లపల్లి కి బదిలీ పై వచ్చారు. మహమ్మద్ అబ్దుల్ మజీద్ మంగళవారం రోజు కటకం వరందన్ నుంచి తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు

## బీజేపీ శ్రేణుల అక్రమ అరెస్టులను ఖండించండి

-బానోతు రంగా నాయక్

-బీజేపీ గిరిజన మోర్చా జిల్లా నాయకులు

మఠంపల్లి, ఆగస్టు 12(తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను చూస్తుంటే రజాకార్ల పాలన తలపిస్తుందని హిందువు దేవాలయాలను ధ్వంసం చేయడం తోపాటు హిందువులను అక్రమ అరెస్టులు చేయడం దారుణం అని బి జె పి గిరిజన మోర్చా జిల్లా నాయకుడు బానోతు రంగా నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నిజాం పాలను తలపించేలా కాంగ్రెస్ ప్రభుత్వపాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. హిందువుల దేవాలయాలను పడగొట్టిన, పూజలను అడ్డుకున్న మతోన్మాదులకు అండగా నిలబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాళ్ళ లక్ష్యాన్ని భుజాన ఎత్తుకుంది అని మండిపడ్డారు.తెలంగాణ అంతటా పెద్దమ్మకి పెద్దబోనం అందజేస్తుంటే బంజారా హిల్స్ పెద్దమ్మ గుడి కూల్చేసి,అమ్మవారి విగ్రహాన్ని దొంగతనం చేయడం దారుణమన్నారు. తమ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని కాపాడుకునేందుకు బిజెపి, హిందూ సమాజం ఒక యుద్ధమే చేసింది, విజయం సాధించింది.అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అక్కడ పూజలను అడ్డుకుంటోంది ,బంజారా హిల్స్ పెద్దమ్మ గుడి లో నిర్వహించనున్న కుంకుమార్చన కార్యక్రమానికి జిల్లా నుండి బయలుదేరుతుంటే అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు.

## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

-ముస్తాబాద్ లో ధర్నా చేపట్టిన రైతులు

ముస్తాబాద్ ఆగస్టు 12( తెలంగాణ పత్రిక)



ముస్తాబాద్ మండలంలో యూరియా కోసం రైతులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత వారం పది రోజుల నుండి యూరియా కోసం అరిగోసలు పడుతున్నామని కష్టపడి నాట్లు వేసుకుంటే ఫలితం లేకుండా పోతుందన్నారు.గత పది రోజుల నుంచి యూరియా కేంద్రాల వద్ద ప్రొద్దున్నే వచ్చి పడిగాపులు కాస్తున్న ఏమాత్రం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల ధర్నాకు ప్రతిపక్ష నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు.రైతులు వర్షాలు పడ్డాయని సంతోషంలో నాట్లు వేసుకుంటే యూరియా అందక కష్టాలు పడుతున్నారు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా కొరత లేకుండా చూడాలని అన్నారు.అక్కడికి చేరుకున్న ఆర్ఐ రఘు,వ్యవసాయ అధికారి దుర్గరాజు యూరియా కొరత లేకుండా చూస్తామని,రేపటిలోగా వస్తుందని చెప్పడంతో రైతులు శాంతించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం

GENERAL NEWS

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-బీజేవైఎమ్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్.**

తెలంగాణ పత్రిక ఆగస్టు 13



జహీరాబాద్ లో అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు అప్రమతంగా ఉండాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరు సురక్షితంగా ఉండాలని మాజీ అసెంబ్లీ కన్వీనర్ కన్వీనర్ నరేష్ పాటిల్ కోరారు.

## డీజే లు వాడితే చర్యలు తప్పవు

## సిఐ రామకృష్ణా రెడ్డి



మునగాల - ప్రతినిధి, ఆగస్టు 12, (తెలంగాణ పత్రిక)

వినాయక చవితి, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, పండగలు, పెళ్లిళ్లు సమయాలలో ఎక్కడ కూడా డీజే సౌండ్లు వాడకూడదని మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి అన్నారు. మంగళవారం మునగాల మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో డీజే లు నిర్వహిస్తున్నటువంటి వ్యక్తులను పోలీస్ స్టేషన్ కి పిలిపించి రానున్న వినాయక చవితి, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, పండగలు, పెళ్లిళ్ల సమయాలలో ఎక్కడ కూడా డీజే సౌండ్లు పెట్టకుండా ఉండాలని, డీజే లు పెట్టడం వల్ల వచ్చేటటువంటి అనర్థాలను అందరికీ వివరించి చెప్పడం జరిగింది. ఇకనుంచి ఎవరైనా డిజేలు పెట్టి న ఎడల కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం డీజే నిర్వాహకులు12 మందిని మునగాల తహసిల్దార్ చంద్రశేఖర్ ముందు ఐదు లక్షల పోచికత్తుకు బైండోవర్ చేయనైనది. మండల పరిధిలో గల అన్ని పొలిటికల్ పార్టీల ముఖ్య నాయకులకు, ప్రజాప్రతినిధులు పోలీస్ వారికి సహకరించి మీ గ్రామాలలో డీ జే లు పెట్టకుండా వారికి చెప్పడంతో పాటు ఒకవేళ ఎక్కడైనా డీజేలు పెట్టినట్లయితే వారికి సపోర్టుగా రాకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది

## 10 ఆర్.టి.ఐ కేసులతో హాజరైన వ్యక్తి

కామారెడ్డి, ఆగస్ట్ 12 ( తెలంగాణ పత్రిక )



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో సమాచార కమిషనర్ పర్యటించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సదస్సు నిర్వహించిన తర్వాత ఆర్టిఐ కేసులను ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరిగింది ఇట్టి నిర్వహణలో హైదరాబాదుకు చెందిన అశోక్ కుమార్ 10 కేసులతో హాజరు కావడం జరిగింది. అశోక్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో రెవెన్యూ వ్యవస్థ జవాబుదారీతనం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారాన్ని కూడా సరిగా ఇవ్వలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 10 కేసులలో కూడా ఆర్డిఓ స్థాయిలో వరకు వెళ్లిన తనకు ఎటువంటి న్యాయం జరగలేదని సమాచారం ఇవ్వలేదని అందుకే సెకండ్ ఆపిల్ కు వెళ్లడం జరిగిందని తెలియజేశారు. సామాన్యులకు న్యాయం చేయడానికి వచ్చిన సమాచార హక్కు చట్టాన్ని అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా అమలుపరుస్తున్నారని సామాన్యులకు న్యాయం జరగడంలేదని వాపోయారు. ఉన్నతాధికారుల నుండి స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ సరైన సమాచారం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని పూర్తి సాక్షాలతో సహా కమిషనర్ కు వివరిస్తారని తెలియజేశారు..

## ఎరువుల విక్రయాలను ఖచ్చితంగా నమోదు చేయాలి

కథలాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 12



రైతులకు అవసరమైన సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయి.రైతులకు పంట విస్తీర్ణం ఆధారంగా యూరియాను పంపిణీ చేయాలి.ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా ఆధార్ కార్డుతో నమోదు చేయాలి. కథలాపూర్ మండలం భూషణ్ రావుపేట్ సిరికొండ గ్రామంలో మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా, ఇతర ఎరువుల స్టాక్ వివరాలను, ఎరువుల సరఫరాపై ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా రైతులకు సంబంధించిన భూమి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన ఎరువులు మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు.రికార్డులు పరిశీలించి స్టాక్ ఎంత వచ్చింది,ఎంత సరఫరా చేసాం అన్నది తప్పనిసరి రికార్డ్ చేసుకోగలరని అధికారులను కలెక్టర్ ఆదేశించినారు.రైతులకు ఎవరికైనా ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బందిపై,వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, తహసిల్దార్ లు ఎంపీడీవోలు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో డాక్టర్., ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి వేడుకలు

వాంకిడి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక):-

మండల కేంద్రంలోని వాంకిడి గ్రంథాలయ శాఖ గ్రంథాలయ పితామహుడు డాక్టర్..ఎస్.ఆర్ రంగనాథన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల లైబ్రేరియన్ సదానందం మాట్లాడుతూ.. గ్రంథాలయాలు అనేది జ్ఞానానికి, సమాచారానికి మరియు విజ్ఞానానికి ముఖ్యమైన కేంద్రాలు.ఇవి సమాజంలో చదువు, పరిశోధన మరియు సాంస్కృతిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయి. డాక్టర్.ఎస్.ఆర్ రంగనాథన్ జయంతి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని, రంగనాథన్



భారతీయ లైబ్రరీ సైన్స్ పితామహుడిగా ప్రసిద్ధి చెందిన ఒక ప్రముఖ వ్యక్తి. మరియు కోలన్ వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేశారు, ఇవి గ్రంథాలయ శాస్త్రానికి ముఖ్యమైన సహకారాలు.

ఆయన 1931 లో లైబ్రరీ సైన్స్ యొక్క ఐదు ప్రధాన సూత్రాలు రూపొందించారని 1.పుస్తకాలు ఉపయోగం కోసం. 2.ప్రతి పాఠకునికి అతని పుస్తకం. 3.ప్రతి పుస్తకానికి దాని పాఠకుడు. 4.పాఠకుల సమయాన్ని ఆదా చేయడం.5.గ్రంథాలయం అభివృద్ధి చెందుతున్న జీవి. అనే ఐదు ప్రధాన సూత్రాలు రూపొందించి భారతదేశంలో గ్రంథాలయ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు అని ఈ సందర్భంలో సదానందం రంగానాథన్ ని కొనియాడారు. అనంతరం గ్రంథాలయ దినోత్సవము పురస్కరించుకొనిసదానందం ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రంథాలయ పుస్తక పాఠకులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు ఈసందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులను అమరులైన వారిని స్మరించుకుంటూ నేటి భావితరాలకు వారి యొక్క త్యాగాలను గుర్తు చేస్తూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని 79వ స్వతంత్ర దినోత్సవాన్ని ప్రపంచానికి మన దేశ శక్తిని చాటిన సైనికుల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన ఆపరేషన్ సింధూర విజయం పట్ల గర్వంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాతో దేశభక్తిని చాటుకుందాం అని పిలుపునిచ్చారు అనంతరం జిల్లా కన్వీనర్ మల్లారం



సంతోష్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకు భారతదేశ చరిత్రను ఐక్యతను చాటే విధంగా హర్ ఘర్ కార్యక్రమం చేపట్టి ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు వారి పిలుపు మేరకు ప్రతి ఒక్కరు వారి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ,మాజీ



మండల అధ్యక్షులు గంట అశోక్,మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బి నర్సింలు, కోశాధికారి నాగరాజుగౌడ్, మండల కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ,నాయకులు పత్తి స్వామి, లక్ష్మీపురం రాజు గౌడ్, కల్వకుంట్ల కిషన్ రావు, ఆంజనేయులు, టి స్వామి, మహేష్ యాదవ్, సర్వోత్తమ్, దేవేందర్ యాదవ్, భాష వేణి రవీందర్, కొమిరిశెట్టి రాజు, ఎల్లం,డి నర్సింలు,డి రాజు ,శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ చారి,నరేష్,సంతోష్ తో పాటు నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదం జరిగిన సమాచారం వెంటనే అన్ని శాఖల అధికారులకు అందించాలి





**-ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య రెడ్డీ**

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు12

సంగారెడ్డి జిల్లా ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి: పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్ ప్రతి క్లస్టర్లో అధునాతన పరికరాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు అన్ని చర్యలు వెంటనే చేపట్టాలి ప్రమాదం జరిగిన సమాచారం వెంటనే అన్ని శాఖల అధికారులకు అందించాలి అన్ని క్లస్టర్లలో ప్రమాదకరమైన రసాయనాలు, అగ్నిప్రమాదాలు, పేలుడు ప్రమాదాలు , విష వాయువులు ఉత్పత్తి, నిల్వ లేదా వినియోగం చేసే పరిశ్రమలను గుర్తించాలి హై రిస్క్ కర్మాగారాలలో ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిశ్రమల యాజమాన్యానికి కార్మికులకు అవగాహన కల్పించాలి

సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పరిశ్రమలలో ప్రమాదం జరిగి స్థలాలు తనిఖీ చేయాలి పరిశ్రమలలో ప్రమాదాలు జరిగితే తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాలోని హైరిస్క్ కార్మాగారాలలో భద్రతా ప్రమాణాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై పరిశ్రమలు , కార్మిక శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఐల తో పాటు మిగిలిన క్లస్టర్లలో ఇక్కడ ప్రమాదం జరిగిన ఆయ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇటీవల జరిగిన సిగాచి పరిశ్రమ విషాదం తర్వాత పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో సిగాచి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని క్లస్టర్లలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక బృందాలను 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలన్నారు ప్రమాదం జరిగిందన్న సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద తీవ్రతను తగ్గించడంతోపాటు అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టేలా వివిధ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని హై రిస్క్ కర్మాకారాలు సందర్శించి అంచనా వేసే కమిటీ సభ్యులు ఆయా పరిశ్రమలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన భద్రతా చర్యలు పరిశ్రమ యాజమాన్యం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు సందర్శించిన సమయంలో పరిశ్రమల యాజమాన్యం నుండి కార్మికుల పూర్తి వివరాలు సేకరించి ప్రమాదకర పరిస్థితులపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు పరిశ్రమలు ఉన్నాయా అవి పని చేస్తున్నాయా లేదా సరిచూసుకోవాలన్నారు అత్యవసర పరిస్థితులలో చేపట్టాల్సిన ప్రతిస్పందన చర్యలపై కార్మికులకు పరిశ్రమల యాజమాన్యానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు ప్రమాద నివారణలో భాగంగా సెల్ఫ్ కంప్లైయెన్స్ చెక్లిస్ట్ ను ప్రతి హైరిస్ గా పరిశ్రమలు తప్పనిసరిగా సిద్ధం చేసి చట్టబద్ధ పత్రంగా పరిగణించాలని కలెక్టర్ సూచించారు. ఇందులో ప్లాంట్ లేఅవుట్లు అగ్నిమాపక డ్రాయర్లు నిల్వలో ఉన్న లేదా వినియోగించే రసాయనాల పూర్తి జాబితా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులకు పరిశ్రమల యజమాన్యాలకు వివిధ శాఖల అధికారులకు సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలోని పరిశ్రమలను ప్రత్యేకంగా క్లస్టర్లుగా విభజించి విపత్తు సంసిద్ధత మరియు రక్షణ ప్రణాళికలు సిద్ధం చేయించినట్లు కలెక్టర్ తెలిపారు .భద్రత ప్రమాణాల లో రాజీలేదు: జిల్లాలోని పరిశ్రమలు అన్ని రకాల భద్రతా ప్రమాణాలు అమలు చేసే విధంగా ఆయా శాఖల అధికారులు రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు భద్రతా తనిఖీ ఒక వేధింపు చర్యకాకుండా కార్మికుల భవిష్యత్తు పరిశ్రమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన కార్యక్రమంలో చూడాలని అధికారులకు సూచించారు యజమాన్యాలు అనవసరంగా వేధించద్దని కలెక్టర్ సూచించారు చిన్నచిన్న పెట్టుబడులతో అంతర్నిర్మిత భద్రతా వ్యవస్థలను అభివృద్ధి చేస్తే ప్రామాణాస్తం తగ్గించవచ్చని ఆమె అన్నారు. అన్ని పరిశ్రమలలో పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత ఉపశమన వాల్వులు రియాక్టర్లకు పగిలిపోయే డిస్క్ వంటి లోపాలను వెంటనే సరి చేయాలని యజమాన్యాలను ఆదేశించారు .

**రెండు నెలల్లో తనిఖీ ప్రక్రియ పూర్తి:**

జిల్లా స్థాయి కమిటీలు వెంటనే షెడ్యూలు ప్రకారం తనిఖీలు ప్రారంభించి రెండు నెలలు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలను వెంటనే పరిష్కరించేలా పరిశ్రమల యాజమాన్యంతో సమన్వయం కొనసాగుతుందన్నారు. ఈ సెన్సిటైజేషన్ డ్రైవ్ కేవలం తనిఖీ మాత్రమే కాకుండా పరిశ్రమలో భద్రత సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

**అన్ని పరిశ్రమలు సీసీటీవీలో తప్పనిసరి: ఎస్పీ పరతోష్ పంకజ్.**

జిల్లాలోని అన్ని పరిశ్రమలలో సీసీటీవీలో నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ పరతోష్ పంకజ్ పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు పరిశ్రమల భద్రతలో సిసి టీవీ నిగా కీలకమైన ప్రతి ముఖ్యమైన ప్రదేశంలో కేవలం సక్రమంగా పనిచేయాలన్నారు చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా పుటేజ్ లో నిల్వ చేయడం ద్వారా ప్రమాదా నివారణ దర్యాప్తులో ఇది సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కె. గౌరీ శంకర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తెలంగాణ ఫ్యాక్టరీల డైరెక్టర్ (FAC) , వై. మోహన్ బాబు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తుల్జా నాయక్ ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో ఘనంగా ఎస్సార్ రంగనాథన్ జయంతోత్సవం

హుజురాబాద్ ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)

భారతదేశ గ్రంథాలయ పితామహుడు ఎస్సార్ రంగనాథం 134వ జయంతోత్సవం సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ పరిపాలన అధికారి కె . కనక లక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా రంగనాథం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిదులు గా విచ్చేసిన గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్ మాట్లాడుతూ భారతదేశంలో తమిళనాడులో జన్మించిన ఎస్ఆర్ రంగనాధన్ ప్రపంచ ప్రసిద్ధి పొందటమే కాకుండా భారత దేశ



గ్రంథాలయాల పితామహుడుగా పేరుగాంచి గ్రంథాలయాల అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడి పద్మశ్రీ అవార్డు అందుకున్న వారి సేవలను కొనియాడారు. గ్రంథాలయాలు మానవుని ఉన్నతికి పట్టుకొమ్మలుగా నిలుస్తూ జ్ఞానాభివృద్ధికి తోడ్పడుతూ సమాజంలో ఉన్నతమైన పౌరులుగా ఎదగటానికి ఉపయోగపడటమే కాకుండా గ్రంథ పఠనం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు నిధిగా తోడ్పడుతుందని అన్నారు. అదేవిధంగా తన సేవలకు గుర్తుగా ఉత్తమ లైబ్రేరియన్ అవార్డు పొందిన స్థానిక గ్రంథాలయ అధికారి కె కనక లక్ష్మి కి అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించినారు. అనంతరం గ్రంధాలయ పాఠకులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రత్నం, సందెల వెంకన్న, ఉపాధ్యాయులు కొంపెల్లి సంజీవ్, రిటైర్డ్ టీచర్ తిరుణహరి రమేష్, మహ్మద్ కాలీక్ హుస్సేన్, సీఆర్పీ తాళ్లపల్లి అమరేందర్ గౌడ్, పాత్రికేయులు కిరణ్ కుమార్ మరియు పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను కలిసి

-రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

భీమారం ఆగస్టు 12 తెలంగాణ పత్రిక:

హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వాటర్స్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని మంగళవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి అశోక్ యాదవ్ గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలుపరచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ ..నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని గొర్రెలు మేకలు బర్రెలు 80% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని పాడి పశు వులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు



హక్కులని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు పాడి పశువులకు నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన వృద్ధులకి 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 15 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని బిసి 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలని స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల మరియు విద్యా ఉద్యోగాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని మండలానికి ఒక వారసంత నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ జిల్లాకు ఒక మానస విక్రియ కేంద్రం కేటాయించ లని వినతి పత్రం అందజేశారు. అనంతరం బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గొల్ల కురుమల సమస్యలపై తగిన న్యాయం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సొధాని భూమయ్య యాదవ్, ఎం కె రాజేష్ తదితర పాల్గొన్నారు.

# పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

-21న మణుగూరు లో జరిగే శాంతి ర్యాలీని జయప్రదం చేయండి.

-అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు....

మణుగూరు ఆగష్టు 12,తెలంగాణ పత్రిక.

పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచ శాంతిని కాపాడాలని కోరుతూ, ఈనెల 21 న అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మణుగూరులో నిర్వహించే శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో మణుగూరు స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా అండతో పాలస్తీనీయుల జాతి హననానికి పాల్పడుతూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగే విధంగా ఇజ్రాయిల్ వ్యవహరిస్తుందని ఆరోపించారు. అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పటికే 60 వేల మంది పాలస్తీనీయులు ఇజ్రాయిల్ దాడులలో చంపబడ్డారని, వేలాది మంది క్షతగాత్రులయ్యారని అన్నారు. పాలస్తీనా ను పూర్తిగా



ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి పాలస్తీనీయుల జాతి హననానికి ఇజ్రాయిల్ పాల్పడుతుందన్నారు. దానిలో భాగంగానే మందులు, ఆహారం అందకుండా చేసి అనారోగ్యాలు, ఆకలి చావులకు గురిచేస్తుందన్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు అనే తేడా లేకుండా విచక్షణ రహితంగా దాడులు చేస్తూ మారణ హోమం సృష్టిస్తుందన్నారు. ఇది దుర్మార్గం అన్నారు. ఇజ్రాయిల్ దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. తమ దేశ రక్షణ కోసం, జాతి రక్షణ కోసం పోరాడుతున్న పాలస్తీనాకు ప్రతి ఒక్కరు సంఘీభావం తెలపాలన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, ప్రపంచ శాంతిని కాపాడాలని, భారత్ పై అమెరికా బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న మణుగూరులో జరిగే శాంతి ర్యాలీలో విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, శాంతి కాముకులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ర్యాలీ విజయవంతం కోసం పాలస్తీనా సంఘీభావ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి, కూచిపూడి. బాబు, కుంట. లక్ష్మణ్, జక్కుల. రాజబాబు, సత్తరపల్లి. సాంబశివరావు, వై. పూర్ణచందర్ రావు, ఏ. చంద్రం, పి. కళ్యాణ్ బాబు, ఎండి. సిరాజ్ పాషా,ఎండి. రఫీ, జీవి. రంజిత్, ఆవుల. నరసింహారావు, డి. చెన్నకేశవులు, ఎం.నాగేశ్వరరావు, బొల్లం. రాజు, ఎస్కే. సర్వర్, బి. అప్పయ్య, వి. జానయ్య, సాగర్ యాదవ్, ఎండి. లియాకత్, బియాభాని, బీవీకేఆర్, ఎస్కే. కరీముల్లా బాబా, టి. రామకోటి, పి. లాలయ్య, కే. సత్యనారాయణ, యు. నరసింహారావు, కె.వెంకటేశ్వర్లు, వి. సురేష్, ఎండి. అమినుద్దీన్, ఏం.బిస్వాక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేతలను అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న బీజేపీ

-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్

అవనగల్లు ఆగస్టు 12 తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ అగ్రనేతలను అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న బీజేపీ అందుకు నిరసనగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్ ఆద్వర్యంలో ఆమనగల్లు పట్టణ కేంద్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ద్రిష్టి బొమ్మ దహనం చేశారు. ఓటు చోరిపై ఇండియా కూటమి సంసద్ టూ ఈసి ర్యాలీలో రాహుల్ గాంధీని, మల్లికార్జున ఖర్గే,



ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలను అరెస్ట్ చేసినందుకు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వస్పుల శ్రీకాంత్ మాట్లాడుతూ అరెస్టులకు భయపడే వ్యక్తి రాహుల్ గాంధీ కాదన్నారు. బీసీల కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకి రాష్ట్రంలో బీజేపీ నేతలు మద్దతు..కేంద్రంలో మొండిచెయ్యి చూపారని అన్నారు. పోయిన ఎన్నికల్లో చంద్రబాబు, నితీశ్ కుమార్ అండతో మోడీ ప్రధాని అయ్యారని, వచ్చే ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం,మండల అధ్యక్షులు జగన్,పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య,మాజీ ఎంపీపీ దావా ధనంజయ్య, మాజీ సర్పంచ్ పర్వతాలు,ముఖ్య నాయకులు ఆదివాసీ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్,పెరుమండ్ల వెంకట్ రెడ్డి, యువ నాయకులు అవినాష్ రెడ్డి, గాజుల సురేష్, అలీమ్, కృష్ణ, రాజేందర్, కుమార్, అమనగల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాదర్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కరీం,కాలే మల్లయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్, మహేష్, యువజన కాంగ్రెస్ నాయకులు గద్ద శివ, మైసయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన, శుభ్రమైన విద్యావాతావరణం కల్పించడమే లక్ష్యం అని అందుకోసం ప్రతి పనిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ పాఠశాల ప్రవేశ ద్వారం నుండి డైనింగ్ హాల్ వరకు, అక్కడి నుండి వసతిగృహం వరకు విద్యార్థులు సులభంగా, సురక్షితంగా నడవడానికి అనువుగా పాదచార మార్గం (పాత్‌వే) నిర్మాణానికి సివిల్ విభాగం అధికారులను ఆదేశించారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుపంపిణి

మఠంపల్లి, ఆగస్టు 12(తెలంగాణ పత్రిక )

ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నాయిపాలెం



గ్రామానికి చెందిన మాలోతు పున్నానాయక్ కు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ నియోజకవర్గ అధ్యక్షులు భూక్యా తులసినాయక్, రామచంద్రపురంతండా మాజీ సర్పంచ్ మాలోతు భీముడు నాయక్, పెదవీడు గ్రామ అధ్యక్షులు ఎస్ కె. కరీం, బుర్రి సుబ్బయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రికెట్ పోటీలు ప్రారంభం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షతన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు క్రికెట్ పోటీల



ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అనేవి విద్యార్థుల యొక్క శారీరక, మానసిక వికాసము వినయాన్ని అలవర్చడమే కాకుండా జీవిత భవిష్యత్తును కూడా మలుపు తిప్పడంలో ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ క్రికెట్ పోటీలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ పాక ధర్మపురి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ వై ఆంజనేయులు,టీఎస్ కేసి కోఆర్డినేటర్ శ్రవణ్, ఆదివిష్ణు, కె వి బిక్షమయ్య, శ్రీనివాస్, మనోహర్,నాన్ టీచింగ్ స్టాఫ్ తోపాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులను కులం పేరుతో తిడుతూ,దాడి కి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.

-సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మహేందర్ రెడ్డి.

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 12

శివ్వంపేట మండలం లోని పంబండ గ్రామనికి చెందిన 10 దళిత కుటుంబాలు గత 30 సంవత్సరాల క్రితం నుండి అదే గ్రామంలో సర్వేనెంబర్ 128 లో



బత్తుల వీరయ్య బండమీద పల్లి, దొడ్ల జశ్వంత్ గార్ల దగ్గర 29 గుంటల భూమిని కొనుగోలు చేసి కబ్జాలో ఉండి గుడిసెల నిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తున్నారని,ఈ మధ్యనే ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇల్లు ఎరుపుల జానకికి మంజూరు కావడం జరిగిందని ఇట్టి ఇంటి నిర్మాణాన్ని 128 సర్వే నెంబర్ లో నిర్మాణాన్ని కొనసాగిస్తుండగా అదే గ్రామానికి చెందిన నాగానోల ఆంజనేయులు, మల్లేష్, దశరథ,చిన్న మల్లేష్,పోచయ్య గార్లు ఇతరుల తో వచ్చి ఇట్టి భూమి మాది ఇక్కడ ఉన్న భూమి పై మీకు ఎటువంటి హక్కులు లేవు అన్ని మహిళలు అన్ని చూడకుండా బూతు మాటలు తో పాటూ కులం పేరుతో తిడుతూ దాడులు కు పాల్పడ్డారని అట్టి వ్యక్తులపై విచారణ చేపట్టి వెంటనే ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో దళిత కుటుంబాలతో కలిసి ఆందోళనను తీవ్రతరం చేస్తామని ఆయన అన్నారు. ఇట్టి సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందనరూ ఈ కార్యక్రమంలో నందం సిపిఐ నాయకులు మైసయ్య, భాస్కర్ దశరథ, మంగళ శేఖర్, వెంకటేష్ ,ప్రభాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



మణుగూరు ఆగష్టు 12, తెలంగాణ పత్రిక.

మణుగూరు మండలం శేషగిరి నగర్ గ్రామం మరియు చేపల మార్కెట్ 11.12 వ వార్డులో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పేదలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పేదవారి కలలను నెరవేర్చిన రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ను ప్రజలు దీవిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు. చింతల కృష్ణ రహీం పాషా మహేష్ సీనియర్ నాయకులు పాయం సూరయ్య ప్రసాద్ శ్రీను హసీనా మరియు వార్డ్ ఆఫీసర్ ఝాన్సీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో. రోడ్డుకి విలువైపులా. చెత్తను శుభ్రం చేస్తున్న

**-గ్రామ సెక్రెటరీ. సంజీవని**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లె మండల కేంద్రంలోని,శేషగిరి నగర్ గ్రామపంచాయతీ నందు. పచ్చదనం పరిశుభ్రత. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా. గ్రామ సెక్రటరీ సంజీవిని ఆధ్వర్యంలో. రోడ్డు ఇరువైపులో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగిస్తూ. ఈ వర్షాకాలంలో ప్రజలు. దోమల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఒకటో వార్డు లోని చెత్తనను తొలగించటం జరిగింది. ఆ చెత్తను ట్రాక్టర్ తోనే డంపింగ్ యార్డ్ కు తరలించడం. ఇళ్లల్లో మురికి నీరు. లేకుండా చూసుకోవాలని. పాతబడిన టైర్లు గాని కొబ్బరి బోండాలు గాని. నీరు నిలవ లేకుండా చూడాలని. వాటి వల్ల దోమలు గుడ్లు పెట్టి. మరి ఎక్కువగా దోమలు తయారు అవుతాయని, నీరు లేకుండా చూసుకోవాలని చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. గ్రామ సెక్రెటరీ సంజీవున్ని గ్రామ ప్రజలు అభినందించినారు.

## మార గుడాడి రెడ్డి సంఘం ఎన్నిక

ఎల్లారెడ్డి, ఆగస్టు12(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం తిర్మన్ పల్లి మార గుడాడి రెడ్డి నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా నవీన్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా తిరుపతిరెడ్డి,కార్యదర్శిగా రఘుపతిరెడ్డి,రాజారెడ్డి,కోశాధికారిగా బాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,డైరెక్టర్లుగా శ్రీనివాస్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,బాల్ రెడ్డి, సామాన్ల ఇంచార్జిగా బాల్ రెడ్డిని ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.

## బాక్సింగ్ రింగ్ ను ప్రారంభించిన

**-ఎమ్మెల్యే కూనంనేని,కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**-పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,డిప్యూటీ ఎస్ఓ పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం సిఇఆర్ క్లబ్ లోని ఇండోర్ కోర్టులో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్సింగ్ రింగ్ ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ పాటిల్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం బాక్సింగ్ రింగుకు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసినందుకు, వారిని ప్రత్యేకంగా అభినందించారు. భద్రాద్రి జిల్లా మంచి బాక్సర్లను తయారుచేసి, వారు ఉన్నత శిఖరాలకు అధిరోహించేలా ఈ వేదిక నిలవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో. మున్సిపల్ కమిషనర్. సుజాత. ఎర్ర కామేష్. తదితరులు పాల్గొన్నారు

## కన్నూర్ లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మంగళ చిరంజీవి జన్మదిన వేడుకలు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( ఆగస్ట్ 12 )



కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మంగళ చిరంజీవి జన్మదిన వేడుకలు కన్నూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ చిరంజీవి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాకు మరో జన్మనిచ్చిన తల్లి లాంటిదని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల క్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటానని, రాబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్లలో బీఆర్ఎస్ పార్టీ తరపున నిలబడే అభ్యర్థుల గెలుపు కోసం తాను ఎల్లప్పుడూ కష్టపడుతూనే ఉంటానని రాబోయే గ్రామపంచాయితీ ఎలక్షన్ లలో బీఆర్ఎస్ పార్టీ విజయబేరి మోగించడం ఖాయమని ఆయన అన్నారు. నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి మరియు హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

## గ్రంథాలయ పితామవుడు ఎస్ ర్ రంగనాథన్ 133వ జయంతి ఘనంగా నిర్వహించిన

**-భద్రాద్రి జిల్లా,గ్రంథాలయ సంస్థ చైర్మన్. పసుపులేటి వీరబాబు**

**-గ్రంథాలయ పాలకులకు ఘన సన్మానం**

కొత్తగూడెం ఆర్,ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం లో గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 133 వ జయంతి సందర్భంగా,జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఎస్ ఆర్ రంగనాథన్,చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు,మాట్లాడుతూ గ్రంథాలయంలో వర్గీకరణ సిద్ధాంతమును ప్రవేశపెట్టి పుస్తకాల వర్గీకరణ సులువు తరం చేశారని కొనియాడారు. ఆయన సేవ మరువలేనిదని విద్యార్థిని విద్యార్థులు పాఠకులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రంధా పాలకులు గ్రంథాలయాలకి ఎనలేని సేవ చేస్తున్నారని వారి సేవల వల్ల ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు పొందుతున్నారని అన్నారు. వారు అమూల్యమైన సమయాన్ని గ్రంథాలయాల కోసం కేటాయిస్తున్నారని వారి సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గ్రంథాలయంలో పనిచేసిన గ్రంథ పాలకులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్ , గ్రంధపాలకురాలు జి. మణి మృదుల,విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 2021 సం ఆనాడు ముఖ్యమంత్రి కే.సి.ఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కారణంగా ఇప్పటికీ కోర్టు చుట్టూ తిరుగుతున్న. కాంగ్రెస్ కార్యకర్తలు

**-ఇకనైనా నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించండి**

**-నామినేటెడ్ పోస్టులు కేటాయించాలి.**

**-మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయులై పనిచేసిన. కాంగ్రెస్ కార్యకర్తను గుర్తించండి**

**-దొంగల ముందు నడుస్తున్నారు. నిక్కర్సైన కాంగ్రెస్ కార్యకర్త ని గుర్తించటం లేదు**

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ మరియు కాంగ్రెస్ నాయకులు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం 2021సం లో కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం అనాడు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసిన కారణంగా ఇప్పటికీ కోర్టు చుట్టూ తిరుగుతున్న రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ మరియు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసి బి.ఆర్.ఎస్ పార్టీకి వ్యతిరేకంగా అనునిత్యం కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం ప్రతి ఒక్క కార్యక్రమం చేసుకుంటూ ముందుకు వెళ్లి అనేక కేసులకు గురికావలసివచ్చింది,అనాడు మా మీద ఎవరైతే కేసులు పెట్టిన బి.ఆర్.ఎస్ నాయకులు ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో తిరుగుతూ ఉండటం నిజమైన కాంగ్రెస్ వారికి అధిష్టానం ఎవరు కాంగ్రెస్ పార్టీ కోసం మొదటి నుండి కష్టపడి పనిచేశారు,ఎవరు మద్యలో చేరారో గుర్తించాలి,ఇప్పటికైనా మన రాష్ట్ర ప్రభుత్వం మాపై ఏర్పాటైన కేసులు మొత్తం కొట్టివేయాలని,వేరే దేశం వెళ్లడానికి కూడా వెళ్లలేని పరిస్థితి అని ఏడవల్లి కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జును, కొప్పుల రమేష్ మాదిగ,అంతోటి పాల్,ఏలూరి రాజేష్ కుమార్,పల్లపు వెంకటేశ్వర్లు, కాలం నాగభూషణం,బట్టు గణేష్,దినేష్,వీరు అందరు కూడా ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు ఒక్కొక్కరి మీద ఏడు కేసులు ఉన్నాయి. వీటన్నిటిని గమనించి కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి నిక్కర్సైన కాంతి కాంగ్రెస్ కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని. లేకపోతే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో. కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగిద్దని. కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు. మేము పార్టీని నమ్ముకున్నాము. వాళ్లేమో నాయకుని నమ్ముకున్నారు. అంటే వాళ్ల నాయకుడు ఏ పార్టీలోకి పోతే ఆ పార్టీలోకి వెళ్లి పోతారు. రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా. నిలబడే నిలబడేది కాంగ్రెస్ కార్యకర్త. అలాంటప్పుడు వాళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కాబట్టి ఇకనైనా. కార్యకర్తలను హక్కునా చేర్చుకోవాలని. లేకపోతే పార్టీకి నష్టం జరిగే విధంగా ఉంటుందని వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాదులు అరికల కరుణాకర్,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితది సింగరేణి కార్మికులను మోసం చేసిన 10 ఏళ్ల బహిరంగ చరిత్ర

**-ఇప్పుడు కళ్ళలో మట్టికొట్టే కల్లబొల్లి మాటలు!**

**-సెంట్రల్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ త్యాగరాజన్.**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక )




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సింగరేణి లో,పది సంవత్సరాలు అధికారంలో ఉండి, సింగరేణి గుర్తింపు సంఘం గౌరవాధ్యక్షురాలిగా వ్యవహరించిన కవిత, సింగరేణిని దోచి, నాశనం చేసి, ఇప్పుడు ఇంట్లో పంచాయతీ పెట్టుకుని హెచ్ఎంఎస్, తో పొత్తు అంటూ ప్రెస్ మీట్ పెట్టి కల్లబొల్లి మాటలు చెబితే, కార్మికులు నమ్మే పరిస్థితి లేదు.కవిత, మీ మాటలు మీకే సరిపోవు: సంవత్సరానికి 5 కొత్త బొగ్గు గనులు ఓపెన్ చేస్తామన్న మీరు, 10 ఏళ్లలో ఒక్క కొత్త గని కూడా ఎందుకు తెరవలేదు, ఇంటి కల, పర్క్స్, ఇన్కమ్ టాక్స్ రద్దు: గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఈ హామీలు ఎందుకు నెరవేర్చలేదు? ఇప్పుడు ఎందుకు గొంతెత్తుతున్నారు, రాజకీయ జోక్యం: గత 10 ఏళ్లలో సింగరేణి నిధుల నుండి కార్మికుల 30 వేల కోట్లు దుర్వినియోగం చేసి, ఎమ్మెల్యేలు మంత్రులకు 2 కోట్ల చొప్పున పంచింది టీబీజీకేఎస్. బి ఆర్ ఎస్ కాదా, ఎన్నికల్లో కార్మికుల తీర్పు: ఈ అవినీతి ఫలితమే, కోల్ బెల్ట్లో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను చిత్తుగా ఓడించారు. గుర్తులేదా? గుర్తింపు సంఘం పరాభవం: 10 ఏళ్లు గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీక్స్ , చివరి ఎన్నికల్లో పోటీ కూడా చేయలేని స్థితికి చేరింది అంటే అవినీతి ఎంత దారుణమో కార్మికులకు బాగా తెలుసు. 12/3 సెటిల్మెంట్: 10 ఏళ్లలో మీ ప్రభుత్వం ఏమి చేసింది? 22 వేల కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని మీరు చెబుతారు, కానీ అసెంబ్లీలో “ఒక్క కాంట్రాక్ట్ కార్మికుడు కూడా లేదు” అని కెసిఆర్ చెప్పిన మాట మర్చిపోయారా?

కాంగ్రెస్ ఘనత: దేశంలో ఎక్కడా లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు ?5,000 బోనస్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. హెచ్ఎంఎస్, అవమానం: మొన్నటికి దాకా కేసీఆర్, కవితపై తీవ్రంగా విమర్శలు చేసిన హెచ్ఎంఎస్, నేత కామ్రేడ్ రియాజ్ , ఇప్పుడు కవిత కాళ్ల దగ్గర హెచ్ఎంఎస్, ను తాకట్టు పెట్టడం కార్మికుల గౌరవానికి అవమానం. ౨ ఎస్ టి పి పి,పై అర్హత: కవితకు ఎస్ టి పి పి,గురించి మాట్లాడే హక్కే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప సీఎం భట్టి విక్రమార్క నాయకత్వం, కార్మికుల కృషి వల్లే సింగరేణి ఎన్నడూ లేని రీతిలో రికార్డు స్థాయిలో ఉత్పత్తి, లాభాలు సాధించింది.లాభాల వాటా: పర్మినెంట్ కార్మికులకు మాత్రమే కాదు, కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. భీమా రక్షణ: రూపాయి ఖర్చు లేకుండా పర్మినెంట్ కార్మికులకు ?1 కోటి ప్రమాద భీమా, కాంట్రాక్ట్ కార్మికులకు ?40 లక్షల ప్రమాద భీమా -ఇది కాంగ్రెస్ ఇచ్చిన గౌరవం.వయో పరిమితి పెంపు: 35-40 ఏళ్ల వయో పరిమితి పెంపు కోసం 10 ఏళ్లు బి ఆర్ ఎస్, మోసం చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో 2 నెలల్లోనే పెంచింది.ఈ కార్యక్రమం లో రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కార్పొరేట్ వైస్ ప్రసిడెంట్ పితాంబర్ రావు, కేజీమ్ ఎర్ర వైస్ ప్రసిడెంట్ రజాక్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ లలిత లక్ష్మి మరియు నాయకులు మల్లారపు కొమరయ్య,పోషం శ్రీనివాస్,అశోక్, సైమన్, రాజశేఖర్,శ్రీనివాస్, శంకర్, వెంకటేశ్వర్లు,పవన్,రాయమల్లు తడిరులు పాల్గొన్నారు.

## సమరశీల విద్యార్థి ఉద్యమాల సారధి ఎఐఎస్ఎఫ్

**-మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యడ సృజన్ కుమార్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 12:




విద్యారంగ సమస్యలపై దేశవ్యాప్తంగా సమరశీల ఉద్యమాల సారధి గా విద్యార్థులకు అండగా నిలిచిన ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ మాత్రమే నని మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యడ సృజన్ కుమార్ కొనియాడారు. మంగళవారం రోజున ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గీతభవన్ చౌరస్తాలో ఎఐఎస్ఎఫ్ జెండాను సృజన్ కుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దేశంలోనే మొట్ట మొదటగా ఏర్పడిన ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ మాత్రమేనని, 1936 ఆగస్టు 12 వ తేదిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో నగరంలోని బెనారస్ విశ్వ విద్యాలయంలో చదువు, పొరాడు నినాదంతో, శాంతి అభ్యుదయం,, శాస్రియ సోషలిజం లక్ష్యాలతో ఆవిర్భవించిందని అదశలోనే దేశాన్ని పాలిస్తున్న బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రం కోసం, స్వాతంత్రమే మా జన్మ హక్కని విద్యార్థులను స్వాతంత్ర్య పోరాటంలోకి తీసుకోచ్చి అనేక మందిని బలిధానం చేసిన గొప్ప చరిత్ర కలిగిందని,అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో క్రియ శీలక పాత్ర పోషించిందని అన్నారు. కేంద్రంలో, రాష్టంలో అధికారంలో ఉన్న పాలకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, బడ్జెట్ కేటాయింపుల్లో సరైన నిధులు కేటాయించడం లేదని, ప్రభుత్వ విద్యపై నిర్లక్ష్యం జరుగుతుందని అన్నారు, విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని, కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ, పీజుల నియంత్రణ చట్టం అమలు చేయడం లేదని ఆరోపించారు రానున్న రోజుల్లో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం ప్రగతిశీల మిలిటెంట్ పోరాటాలకు విద్యార్థిలోకం సిద్ధం కావాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, మచ్చ రమేష్,, హేమంత్ మాజీ నాయకులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపెల్లి రాజు, బోనగిరి మహేందర్, తాళ్ళపల్లి లక్ష్మణ్, యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్,నగర నాయకులు కసిరెడ్డి సందీప్, జ్ఞానేశ్వర్, బోయిని విష్ణు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలలో గెలవలేక ఎన్నికల కమిషన్ పై ఆరోపణలు చేయడం ఇండియా కూటమికి తగదు

-కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్నరాజు

కామారెడ్డి ,ఆగస్టు 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వరుసగా ప్రజా క్షేత్రంలో ఓటమి పాలవుతూ తమ తప్పులను తెలుసుకోలేక ఎన్నికల కమిషన్ పై ఇండియా కూటమి, రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఎంపీ లు చేస్తున్న అర్థ రహిత ఆరోపణ లు చేస్తున్నారు ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి జిల్లా కార్యలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ దేశ ప్రయోజనాలే లక్ష్యంగా, ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్న బీజేపీ గత మూడు పార్లమెంట్ ఎన్నికలలో, సగానికి పైగా రాష్ట్రాల్లో ప్రజల మన్ననలు పొంది అధికారంలోకి వస్తే ప్రజల మధ్య కులాల వారిగా మతాల వారిగా చిచ్చు పెడుతూ ఎప్పటికప్పుడు దేశంపై, సైనికులపై, హిందువపై తన అక్కసును కక్కుతూ ప్రజల చీత్కారాలకు గురవుతూ కూడా ప్రజల నాడి పెట్టుకోకుండా ఈవీఎం తప్పు పడుతూ ఇప్పుడు కొత్తగా ఎన్నికల సంఘం పైనే ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీ సారధ్యంలోని కాంగ్రెస్



పార్టీ రాజ్యాంగ బద్ధమైన సంస్థపై ఆరోపణలు చేయటం విడ్డూరం అని అన్నారు. నరేంద్ర మోదీ సారధ్యంలో బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల్లో ఆదరణ రోజు రోజుకి పెరుగుతుండటం వల్లే రాహుల్ గాంధీ, ఇండియా కూటమి పార్టీలు ఎన్నికల సంఘం పై ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. కర్ణాటక, తెలంగాణ లలో గెలిచినప్పు డు ఈవీఎం లపై కానీ, ఎన్నికల సంఘం పై కానీ ఆరోపణలు చేయని కాంగ్రెస్, ఓటమి చెందినప్పుడు మాత్రం ఈవీఎం లపై ఆరోపించడం సిగ్గుచేటు అని అన్నారు. ఎలాంటి అనుమానాలు ఉన్నా లిఖిత పూర్వకంగా రాసి ఇస్తే చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం స్పష్టం చేసినప్పటికీ కావాలనే ఆరోపిస్తూ ప్రజలను, మీడియాను తప్పు తోవ పట్టిస్తున్నారని అన్నారు.

# అక్రమ వెంచర్ నాళాల మూసి వేతతతో చెరువును తలపిస్తున్న రోడ్లు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 12(తెలంగాణ పత్రిక)

రియల్ ఎస్టేట్ వ్యాపారులు నాళాలు మూసివేస్తూ అక్రమంగా వేసిన వెంచర్ వల్ల ఈ రోజు జాహిరాబాద్ పట్టణం అల్గోల్ భరత్ నగర్ రోడ్డు ఈ రోజు కురిసిన వర్షానికి పూర్తిగా జలమయం అయ్యాయి ఆ రోడ్డుపై వాహనాలు కూడా నడవలేని పరిస్థితి ఈ రోజు నెలకొన్నది రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్ ల వల్ల నీటి ప్రవాహానికి వాగుకు కల్వర్టు కు అడ్డంగా గోడ కట్టారని దీన్ని నిర్మూలించాలని వాగును కుదిస్తున్నారని చెప్పిన



అధికారులు పట్టించుకోలేదు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధుల అండదండలతోనే ఈ విదంగా అక్రమ వెంచర్ లు వెలుస్తున్నాయి ఇటువంటి పరిస్థితి వస్తుందని గతంలోనే పత్రికా ముఖాంగా ప్రజలకు అధికారులకు తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా ప్రజలు పూర్తిగా తెలుసుకొని సురక్షితమైన వెంచర్ లను ఎన్నుకొని ప్లాట్లు కొనుగోలు చేయాలని విన్నపం ఈ రోజు ఈ విధంగా ఈ రోడ్డు పూర్తిగా జలమయం అయిందంటే ఇది పూర్తిగా అధికారుల నిరక్షమే ఈ పరిస్థితికి కారణమైన ఇరిగేషన్ మరియు ఆర్-బి అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు

# జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలుగా ఉండాలి..!

-జిల్లా పౌర సంబంధల

-శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్.

మహబూబాబాద్, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)

జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిలుగా ఉండాలని జిల్లా పూర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంయుక్త కలెక్టర్ కార్యాలయంలో గల జిల్లాపౌర సంబంధాల శాఖ కార్యాలయంలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (డి డబ్ల్యూ జె యు) జిల్లా నాయకులు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారుల్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటు చేయడం శు భపరిణామణి, యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. మీరు సమాజంలో అనేక సమస్యలు జర్నలిస్టులుఎదుర్కొంటున్నారని, వారికి చేదోడు వాదోడుగా ఉండడమే కాకుండా తమ వంతు సహకారాన్ని అందించి, మనోధైర్యనే



నింపాలని తెలిపారు. వారిని కలిసిన వారిలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి, వెల్తూరి పూర్ణ చందర్, గౌరవ సలహాదారుడు ధర్మారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య చింతకుంట్ల ఏకాంబరం, కోశాధికారి ఇరుకుల కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు సభ్యులు మిడతపల్లి సురేందర్ తదితరులు ఉన్నారు.

# బైండోవర్ ఉల్లంఘన

-యాభై వేల రూపాయల జరిమానా విధింపు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, మంగళవారం రోజున కొత్తగూడ మండలంలోని, పొగుళ్ల పల్లి శివారు మూడు చెక్కల తండాకు చెందిన, బానోత్ సమ్మయ్య అనే వ్యక్తికి తహసిల్దార్ కె. రాజు యాభై వేల రూపాయలు జరిమానా విధించడంతో, బానోత్ సమ్మయ్య యాభై వేల రూపాయలు చెల్లించాడు. వివరాల్లోకి వెళితే కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి శివారు మూడు చెక్కల తండాకు చెందిన బానోత్ సమ్మయ్య అనే వ్యక్తి, గతంలో నాటు సారా కేసు లలో ముద్దాయిగా ఉండడంతో, అతనిని కొత్తగూడ తహసిల్దార్ ముందు తేదీ 21-06-2024 న బైండోవర్ చేశారు. అయితే సదరు బానోత్ సమ్మయ్య మళ్లీ నాటు సారాయి అమ్ముతూ పట్టుబడటం వలన, బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బైండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద సదరు బానోత్ సమ్మయ్య ను, కొత్తగూడ తహసిల్దార్ కె.రాజు ముందు మంగళవారం రోజున ప్రవేశపెట్టగా, వారు అతనికి యాభై వేల రూపాయల జరిమానా విధించడం తో, బానోత్ సమ్మయ్య యాభై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించాడని, గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ . బిక్షపతి తెలిపారు. తధానంతరం ఆయన మాట్లాడుతూ.. నాటు సారా కేంద్రాలపై, నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర, ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. అలాగే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్. రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్స్ సుధాకర్, బాలకృష్ణ, జాటోత్ కిషోర్, అభిలాష్, భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్ లోపు మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తి చేయాలి

- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 12:

కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం ఇందిరా భవన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో సత్యప్రసన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా స్థాయి, మండల,గ్రామ బ్లాక్ ,కమిటీలు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ లోపు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కొత్తగా పది లక్షలకు పైగా రేషన్ కార్డులు అందజేయడంతో పాటు ,ఉచిత బస్సు, ఉచిత కరెంటు, సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కష్టపడాలని కోరారు అదేవిధంగా జనాభాలో సగభాగం ఉన్న మహిళలు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని స్థానిక సంస్థలలో 50% మహిళా ప్రతినిధులు ఉన్నట్లుగా శాసనసభలో, పార్లమెంటులో 50శాతం మహిళ సభ్యులు ఉండేటట్లు ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని కోరారు జిల్లాలో నామినేటెడ్ పదవుల్లో 50% పదవులు మహిళలకు కేటాయించాలని మహిళా కాంగ్రెస్ లో కష్టపడ్డ మహిళా నేతలను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికలలో టికెట్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తా నని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో గాజుల సుకన్య కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్,రాష్ట్ర మహిళా కార్యదర్శి వంగల కళ్యాణి,కరీంనగర్ జిల్లా పట్టణ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు,కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ సభ్యులు,మండల కమిటీలు ,బ్లాక్ కమిటీలు పట్టణ కమిటీలు బూత్ కమిటీల మెంబర్స్ పాల్గొన్నారు.

# మునగాల తహసీల్దార్ చంద్రశేఖర్ కి రాజ్యాంగ పుస్తకం బహుకరణ



మునగాల - ప్రతినిధి, ఆగస్టు 12, (తెలంగాణ పత్రిక)

మునగాల తహసీల్దార్ చంద్రశేఖర్ కి బహుజన నాయకులు, సామజిక కార్యకర్త రాయిరాల సుమన్ భారత రాజ్యాంగ పుస్తకాన్ని బహుకరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ గా బాధ్యతలు స్వికరించిన చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని రైతుల సమస్యలు తెలియజేసి వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, భూ భారతి ద్వారా పెండింగ్ లో ఉన్న రైతుల భూములకి పట్టాలు వీలైనంత త్వరగా అందించాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సామాజిక కార్యకర్తలు గా తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమం లో బీసీ ఉద్యమ నాయకులు పచ్చిపాల రామకృష్ణ, జనసేన మండల నాయకులు బాదే అంజి, బడేటి సాయిరాం, కాలే భార్గవ్, చిర్రా వీరబాబు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుడుని పరామర్శించిన పదవ తరగతి మిత్ర బృందం



ఆమనగల్లు అక్టోబర్ 12 తెలంగాణ పత్రిక

బాల్యమిత్రుడు కోట్ల వెంకటేష్ మాతృమూర్తి పరమపదించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పదవ తరగతి మిత్ర బృందం. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల పరిధిలోని కోట్ల వెంకటేష్ మాతృమూర్తి పరమపదించిన విషయం తెలుసుకుని తామున్నామని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించిన చిన్ననాటి మిత్రబృందం. ఈ కార్యక్రమంలో మల్లెపల్లి జగన్, డాక్టర్ యాదయ్య, ప్రదీప్ కుమార్, సూర్య ప్రకాష్, పి వెంకటేష్ పోలీస్ , రమేష్ గుప్తా, నేనావత్ లక్ష్మణ్, బలిజరమేష్ డాక్టర్ పర్వతాలు, సామల వెంకటేష్, మేడిశెట్టి శ్రీధర్, మల్లెకిడి శివాజీ,నేనావత్ దశరథ్, కృష్ణ పెరుమాళ్ళ, గుర్రం సురేష్, ఆమనగంటి సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుల పోరం జిల్లా అధ్యక్షులుగా పుట్టల జానయ్య

తెలంగాణ పత్రిక,వేములపల్లి ఆగస్టు 12:



దళిత జర్నలిస్టుల ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షులుగ వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్టల జానయ్య ను నియమిస్తున్నట్టు దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.డేవిడ్ రాజ్ కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ జానయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అహర్నిశలు కష్టపడి జిల్లాలోని దళిత జర్నలిస్టుల సమస్యలపై అణువణువు పోరాడుతూ అందరినీ ఏకతాటిపై తీసుకువస్తానని అన్నారు. సెప్టెంబర్ లో జరగబోయే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి తన వంతు సహాయంగా కష్టపడతానని అన్నారు.

# రోడ్డు ఇబ్బందులను తీర్చిన కాంగ్రెస్ యువ నాయకుడు

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 12(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల్ పరిధిలో గల పైడిగుమ్మల్ కాంగ్రెస్ యువ నాయకుడు బి సుమన్ ఆధ్వర్యంలో గ్రామ యువకుల సహకారంతో సేవలో నేను ముందుంటానని వారికి తోచిన సాయంతో రోడ్డు పై గతుకుల రోడ్లతో అవస్థలు చూసిన యువకులు గ్రామములో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పలు చోట్ల రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. ఎన్నో ఏండ్లుగా మరమ్మతులకు నోచుకోని కోహీర్ నుండి పైడిగుమ్మల్ వెళ్లే ప్రధాన రహదారుల్లోని గుంతల్లో ఇటీవల కురిసిన వర్షాలకు నీళ్లు చేరడంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గ్రామ ప్రజల వాహనాదారుల కష్టాలను చూసి కాంగ్రెస్ యువ నాయకుడు అక్కడక్కడ రోడ్డుపై జెసిపి తో పాటికలు తీసి నీటి గుంటలలో నీరు నిలవకుండా కాలులోకి ప్రవహించే విధంగా చేయించినరు అలాగే గ్రామ యువకులు వారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పైడిగుమ్మల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సి ప్రశాంత్ దండు లక్ష్మణ్ తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం కార్యదర్శి కాడి కరుణాకర్ కాంగ్రెస్ యువ నాయకుడు కాడి వినయ్ కుమార్ వార్డ్ మెంబర్ మధుకర్ వార్డ్ మెంబర్ మొగులయ్య ఫాష నర్సింగ్ రావు చీమల ప్రేమ్ కుమార్ మోహన్ బడే వినయ్ కుమార్ బడే శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మానవతాన్ని చాటుకున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్



జహీరాబాద్ ప్రతినిధి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ డిపో తాండూర్ బీడీ10 సర్వీస్ బస్ నంబర్ టీఎస్15జెడ్ 0008 లో ప్రయాణికులు బస్ లో పర్స్ మరియు ఫోన్ మరిచిపోయారు ఫోన్ పోగొట్టుకున్న ఫోన్ విలువ దాదాపు 18000/-మరియు పర్స్ లో 2500/- నగదు రూపాయలు కలవుడీపో సిబ్బంది ఫోన్ చేసి ప్రయాణికులకు రిటర్న్ ఇచ్చేశారు ఖాసీమ్ ఎంప్లాయ్ ఐడి 237262 జహీరాబాద్ డిపో డ్రైవర్ తాండూర్ డిపో లో సెక్యూరిటీ రూం లో ఇచ్చారు ఆ ప్రయాణికులు డ్రైవర్ యొక్క మానవత్వానికీ ధన్యవాదములు తెలియచేసారు.

## భక్తిశ్రద్ధలతో మంగళ గౌరీ వ్రతం

నేరేడుచర్ల ఆగస్టు 12 తెలంగాణ పత్రిక



నేరేడుచర్లలోని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం శ్రావణమాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళ గౌరీ వ్రతాన్ని జరుపుకున్నారు. ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో మొదట ఆంజనేయ స్వామి కి ప్రత్యేక అభిషేకాలు చేసి అనంతరం ఆలయమండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త రాచకొండ విజయ్ సహకారంతో ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను పరివేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, పులిజాల వెంకటరమణారావు,ఉప్పల కృపాకర్, మా శెట్టి సైదయ్య, రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, గెల్లీ లక్ష్మీనారాయణ, చింతకుంట్ల శ్రీనివాస రావు, పొనుగోటి జంగారావు,కొణతం విజయలక్ష్మి, పొనుగోటిశోభ, తాటికొండ పూలమ్మ, పార్వతి, కందిబండ శోభ, గెల్లి చంద్రకళ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

-కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్....

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



ఓట్ల చోరీ పై ఆధారాలతో సహా నిరూపించి దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపీలను పోలీసులు అరెస్ట్ చేయడం అక్రమం..అప్రజాస్వామికమని డీసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్ ఖండించారు. ఎన్నికల సంఘాన్ని కలిసి ఓట్ల చోరీపై వినతి పత్రం ఇస్తామని శాంతి యుతంగా వెళ్తున్న ఎంపీలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్యగా విమర్శించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేసి ఓట్ల చోరీ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా భారత్ జోడో , నఫ్రత్ చోడో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ ఓట్ల చోరీ పై పోరాటం చేస్తున్నారు. శాంతియుత ర్యాలీ ద్వారా ఈసీ కి వినతి పత్రం సమర్పించాలని భావించిన మా నాయకులను అరెస్ట్ చేయడం సరికాదు దీనికి బీజేపీ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు అని నిజాముద్దీన్ వ్యాఖ్యానించారు.

## చెర్లపాలెంలో సత్తమ్మ కుటుంబానికి పరామర్శ.. ఆర్థిక సహాయం అందజేత

పాలకుర్తి,తొర్రూరు (తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :



తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామంలో మేకపోతుల సత్తమ్మ చనిపోవడంతో బాధలో ఉన్న కుటుంబాన్ని, ప్రమాదవశత్తు గాయపడిన గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గజ్జి దర్గయ్యను జిల్లా సీనియర్ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజాసేవలో ముందుంటూ ప్రతి ఒక్కరికి తోచిన సహాయం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చిట్టిమల్ల మహేష్, దేవరకొండ శ్రీనివాస్, ఎద్దు మహేష్, హరికృష్ణ, ధర్మారపు శ్రీనివాస్, రామ్మోహన్ రెడ్డి, సింగరపు యాకన్న, యాకుబ్ రెడ్డి, ఎనమాల రాకేష్, కృష్ణ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన రీజనల్ డైరెక్టర్ ఝాన్సీ రాణి

కామారెడ్డి, ఆగస్టు 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ రాణి కామారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము కలెక్టరేట్ కామారెడ్డి నీ మంగళవారం సందర్శించారు ఈ సందర్భంగా శాఖలోని వివిధ శాఖలను సందర్శించి శాఖ పనితీరును అమలు చేయుచున్న పథకాలను పై సమీక్ష నిర్వహించారు కామారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల ఆధ్వర్యంలో లోని ఐదు సిడిపిఓ ప్రాజెక్టుల అధికారులతో మాట్లాడి వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకున్నారు వారికి తగు సూచనలు చేయడం జరిగింది కామారెడ్డి నందుగల



డ్రైవర్స్ కాలనీ వన్ అంగన్వాడీ కేంద్రాన్ని రాజీవ్ నగర్ అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది తదుపరి సఖి కేంద్రం( వన్ స్టాప్ సెంటర్) ను సందర్శించి సఖి కేంద్ర నిర్వాణకై సిబ్బందితో సమీక్ష జరిపినారు సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు నూతనంగా నిర్మించుచున్న సఖి భవన నిర్మాణం పనితీరును పరిశీలించినారు చివరగా ప్రభుత్వ బాలికల వసతి గృహమును సందర్శించినారు చిల్డ్రన్ హోమ్ లోని బాలికలతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు బాలికలకు భోజన వసతి ఆరోగ్య సదుపాయాల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూపరిండెంట్ ని ఆదేశించినారు ఈ సందర్భంగా ఆర్జెడి ఝాన్సీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరు సంతృప్తిగా ఉందని తెలపడం జరిగింది.

## వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయండి

-మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు...

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 12:



రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేయాలని కోరుతూ బిజెపి నేతలు మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతి పత్రం సమర్పించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి మున్సిపల్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా రోడ్లు , వీధి వాహనాలు దీపాలు , తాగునీటి సౌకర్యలను కల్పించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా వినాయకులు తరలి వెళ్లే రహదారులపై దృష్టి సారించాలని , ఆ రహదారుల స్థితిగతులను తెలుసుకొని , ముఖ్యంగా గుంతల రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చడానికి చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు ఈ సందర్భంగా కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు మంజుల - రమేష్ , తాజా మాజీ కార్పొరేటర్లు వంగల శ్రీదేవి-పవన్ , కొలగాని శ్రీనివాస్ , కాసర్ల ఆనంద్ , దురిశెట్టి అనుప్ , బండ సుమా- రమణారెడ్డి , కొలిపాక అంజయ్య , రాపర్తి ప్రసాద్,, కొలిపాక శ్రీనివాస్ , నాగసముద్రం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం నాయకులు నిరసన

-తాసిల్దార్ క్షమాపణ చెప్పాలని

-సిపిఎం మండల కార్యదర్శి గౌరీ డిమాండ్

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,12 (తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వెళ్లిన తమపై దృష్టిగా ప్రవర్తించిన తహశీల్దార్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు గౌరీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యాలయం ముందు బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలో చెరువులు కుంటలు కబ్జా అవుతున్నాయని సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేసిన తమకు సంబంధం లేదంటూ చెప్పడమే కాకుండా, తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని గౌరీ ఆరోపించారు. తహశిల్దార్ క్షమాపణ చెప్పేవరకు కార్యాలయం ముందే కూర్చుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గౌరీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరేంద్ర, రైతు సంఘం నాయకులు రాములు, సిపిఎం మండల కమిటీ నాయకులు సాయిలు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ముస్తాబాద్ ఆగష్టు 12(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు(30,00,000) రూపాయల చెక్కులు అందజేశామని దీని ద్వారా 90 మంది లబ్ధిపొందారని అన్నారు.పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం పేద మధ్య తరగతి మరియు సకల జనులకు న్యాయం చేకూరుస్తుంది అని అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డికి,మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## తూప్రాన్ పోలీస్ స్టేషన్ రైటర్ సాయిబాబాకు రివార్డ్ అందించి

-తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్



వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,12(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ డివిజన్ పరిధిలో అత్యుత్తమ సేవలు అందించిన తూప్రాన్ పోలీస్ స్టేషన్ రైటర్ సాయిబాబాను డిఎస్పి నరేందర్ గౌడ్ మంగళవారం రివార్డ్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, ప్రజల భద్రత, చట్టవ్యవస్థ పరిరక్షణలో క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేసే సిబ్బంది అందరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగ కృష్ణ, రామాయంపేట సిఐ వెంకటరాజుగౌడ్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, తూప్రాన్ ఎస్సై శివానందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎం ను సన్మానిస్తున్న తహసిల్దార్ ముప్పుకృష్ణ

-మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి

-తాసిల్దార్ ముప్పుకృష్ణ

నల్లబెల్లి ఆగష్టు 12 తెలంగాణ పత్రిక

మహిళా సంఘాలు సమాజంలోని అన్ని రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని నల్లబెల్లి తాసిల్దార్ ముప్పుకృష్ణ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మదర్ తెరిసా మహిళా సమాఖ్య నూతన పాలక మండలి తోపాటు ఇటీవల ఏపిఎం గా విధుల్లో చేరిన సుధాకర్ ను తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి భట్టి సాంబయ్య ఆధ్వర్యంలో సన్మానించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ నేడు అంతరిక్షంలోని ప్రయాణించే దశగా వెళ్తున్న మహిళామణులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు తమకు తాముగా లక్ష్యసాధన వైపు ముందుకు సాగాలన్నారు. అనంతరం నూతన పాలకమండలి అధ్యక్షురాలు జంగిలి మమత. కార్యదర్శి ఈర్ల స్వప్న. కోశాధికారి ముత్యాల మౌనిక తోపాటు ఇటీవల విధుల్లో చేరిన ఏపీఎం సుధాకర్ ను తాసిల్దార్ ముప్పు కృష్ణ చేతుల మీదుగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం




సిబ్బంది తోపాటు దళిత విద్యావంతుల వేదిక సభ్యులు తాసిల్దార్ ముప్పుకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల గ్రామైక్య సంఘాల సభ్యులు సి ఏ లు తదితరులు పాల్గొన్నారు..

# పాలకీడు ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డ్ పంపిణి

**-బహుకరణ దాత బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి**

**-ముఖ్య అతిథులు ఎం ఈ ఓ ఇంజమూరి కాటయ్య**

పాలక వీడు: ఆగస్టు 12 తెలంగాణ పత్రిక



పాలకీడు మండల కేంద్రంలో ఎంపీ,పీఎస్ పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచి బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి, స్కూల్ పిల్లలకు ఐడి కార్డ్, టై బెల్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతను మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ పిల్లలకు హై స్కూల్ పిల్లలకు కార్పొరేట్ స్కూల్ కు దీటుగా గవర్నమెంట్ స్కూల్లో కూడా విద్య బోధిస్తున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. చదువు విషయంలో పిల్లలకి ఎప్పుడు నా వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. ఇదే కాకుండా పిల్లలకి ఏ విధమైనటువంటి సహకారమైన చేయటానికి నేను ముందుంటాను అని హామీ ఇచ్చారు. ముందు ముందు రోజులలో స్కూల్లో పిల్లలు ఎక్కువ మంది వచ్చే విధంగా చూడాలని ఎంఈఓ కి తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు బాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు, అటెండర్స్ పేపర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నందు వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలి.

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగష్టు 12 (తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ఈ విద్యా సంవత్సరం నుండి యూజీ మరియు పీజీ కోర్సులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్‌లో అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా అందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థుల వసతి కోసం జరుగుతున్న సివిల్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యూనివర్సిటీలో విద్యనభ్యసించేందుకు సుదూర గ్రామాలు, పట్టణాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు రానున్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా హాస్టల్ గదులు, శానిటేషన్, తాగునీరు, భోజనశాల, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమయానుకూలంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి అనుకూల వాతావరణం నెలకొల్పడమే కాకుండా, వారి ఆరోగ్యం మరియు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా, యూనివర్సిటీ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా విస్తృత0గా ప్లాంటేషన్ చేపట్టాలని, హాస్టల్ పరిసరాలను శుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్‌లో యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులు,ఉపాధ్యాయులు, పరిశోధకులకు ఇది ఒక ఉత్తమ విద్యా వాతావరణం అందించేలాగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కరపత్రాలు పంచి, పోస్టర్ లు అతికించిన యువకుల చేతులకే సంకెళ్లు వేసారు

తెలంగాణ భవన్, హైదరాబాద్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కాంగ్రెస్ పార్టీ విధానాలను నినాదాలుగా మలిచి, గొంతెత్తి ఊరూరా తిరిగి ప్రచారం చేసిన గొంతులనే నొక్కేస్తున్నరు. ఒడ్డెక్కేదాక ఓడమల్లన్న ఒడ్డెక్కిన తర్వాత బోడ మల్లన్న అన్నట్టుంది. కాంగ్రెస్ పార్టీ వ్యవహారం. నిరుద్యోగులను బీఆర్ఎస్ పార్టీ ఏజెంట్ లు అన్నవాళ్ల దవడ పళ్ళు రాలగొట్టాలి. కుండ పగిలితే పగిలింది కానీ కుక్క బుద్ధి బయట పడ్డట్టు, అధికారం చేతిలో పెట్టాక కాంగ్రెస్ బుద్ధి బయట పడింది. డీఎస్సీ పూర్తిగా డిస్ట్రిబ్యూషన్ సెలెక్షన్ కమిటీ గా మారిపోయింది. స్పోర్ట్స్ కోటాలో జరిగిన అవినీతే ఇందుకు నిదర్శనం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ జ్యాలెండర్ లో పండగలు పబ్బాలు, పంచాంగాలు తప్ప ఉద్యోగాలు లేనే లేవు. గాంధేయ మార్గంలో గాంధీ భవన్ వద్ద శాంతియుత నిరసన తెలుపుతున్న ఉద్యోగార్థులను అక్రమంగా అరెస్ట్ చేసి తమపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాల ఈరోజు హైదరాబాదులో గాంధీ భవన్ వద్ద నిరసన తెలుపుతున్న నిరుద్యోగ యువకులను అత్యంత అమానవీయంగా అరెస్ట్ చేసి, అక్రమ కేసులు బనాయించడం పైన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, నాంపల్లి పోలీస్ స్టేషన్ లో అరెస్టైన వాళ్ళను కలిసి పరామర్శించడం జరిగింది. అనంతరం హైదరాబాద్, తెలంగాణ భవన్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారం పోతుందో అన్న భయంతో అధికారంలోకి రావడానికి ప్రపంచంలో ఉన్న హామీలన్నీ ఇచ్చారు. నిరుద్యోగ యువతీ, యువకులను ఎన్నికల సామగ్రి లాగా వినియోగించుకున్నారు. ఎన్నికలు కాగానే ఒక మైకును , ప్రచార వాహనాన్ని వాడుకొని పక్కన పడేసినట్టు పడేసారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల భర్తీ, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, బాలికలకు స్కూటీలు అని నోటికొచ్చిన హామీ ఇచ్చి ఎన్నికల్లో చేతి గుర్తుకే ఓటు వేయించుకొని, ఇప్పుడు మొండి చేతిలో చూపిస్తున్నారు. ప్రభుత్వం వచ్చి రెండేళ్ల అవుతున్నప్పటికీ, ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్న నిరుద్యోగ యువతకు రాజకీయ పార్టీలను అంట కడుతూ అవమానించడం దారుణం. నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేస్తామని అధికారంలోకి వచ్చి, కాంగ్రెస్ పార్టీలో రాజకీయ నిరుద్యోగులు ఉద్యోగాలు పొందారు. దీంతో అసలు ఉద్యోగులను గాలికి వదిలేశారు. ఈ రోజు తమ న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గాంధేయ మార్గంలో గాంధీ భవన్ వద్ద శాంతియుత నిరసనకు వెళ్తే సంఘ విద్రోహ శక్తులను అణిచివేసినట్టు అణిచివేసి అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లకు తరలించడమే ఇందుకు నిదర్శనం.వాళ్ళు చేసిన పాపం ఏంటి, మీ కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చెయ్యడమే వాళ్ళు చేసిన నేరమా, మీకు అధికారం కట్టబెట్టడానికి ఊరూరా బస్సు యాత్రలు, పాదయాత్రలు చేసి ప్రజలను మీ వైపు తిప్పడమే వాళ్ళు చేసిన పాపమా? తెలంగాణ సమాజానికి చెప్పాలి. 2 లక్షల ఉద్యోగాల సంగతి ఏంటని అడిగితే 40, 50, 60, 70 వేలు అని మీడియా ముందు మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి వేలం పాట పాడినట్టు పాడుతున్నారు. కానీ, తెర వెనకాల సర్కారు వారి పాట నడుస్తుంది. కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు పెట్టి, రిజల్ట్ ఇస్తే ఆకరికి అపాయింట్మెంట్ కాగితాలు ఇచ్చి 40 వేల ఉద్యోగాలు మేమే ఇచ్చామని చెప్పుకోవడం నిజంగా సిగ్గుచేటు. నిరుద్యోగులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పెయిడ్ ఆర్టిస్టులు అని అవహేళన చేస్తాళ్ళు, మరి మీరెన్ని డబ్బులు ఇస్తే మీకోసం పనిచేసారో చెప్పాలి. నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న వీళ్లు పెయిడ్ ఆర్టిస్టులు కాదు వీళ్ల పబ్లిక్ ఆక్టివిస్ట్ లు. అసలు! కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి పెయిడ్ ఆర్టిస్టులు వాళ్ళ ఆస్తుల చిట్టా, అకౌంట్ ల బాగోతం బయటకి ఇస్తే పెయిడ్ ఆర్టిస్టులు ఎవరో బయట పడుతది. ఉద్యోగాల కోసం పోరాడుతున్న యువతను బీ ఆర్ ఎస్ పార్టీ ఏజెంట్ లు అని ఎవరైనా అంటే రెండు చెంపలు వాయించాలి. అధికార పార్టీ మొద్దు నిద్రలో ఉంటే బాధితులు ప్రధాన ప్రతిపక్ష పార్టీ దగ్గరికి వెళ్ళడం సహజం, అది ప్రజల హక్కు దాన్ని కాలరాయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. రాష్ట్రంలో ఎవరికి ఎక్కడ ఏ అన్యాయం జరిగినా అక్కడ గులాబి జెండా, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. పర్సంటేజీల మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగ సమస్యలను పరిష్కారం చెయ్యడం మీద పెడితే బాగుంటుంది. కానీ, ప్రతీ దాంట్లో కమిషన్ లు దొబ్బడం మీదనే మొత్తం దృష్టి కేంద్రీకరించారు. ప్రతీ పనిలో 30% పర్సంటేజ్ తీసుకుంటున్నారు. కాంట్రాక్టర్ల బిల్లులు మొదలు ఆకరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లో కూడా కమిషన్ లు దండుకోవడమే. ఉద్యోగాల విషయంలో కూడా గ్రూప్ లో, డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో కూడా గోల్ మాల్ చేసారు. డీఎస్సీ పూర్తిగా డిస్ట్రిబ్యూషన్ సెలెక్షన్ కమిటీ గా మారిపోయింది. డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో జరిగిన




అవకతవకలు బయటకి తీసి అసలైన అర్హులకు ఉద్యోగాలు ఇవ్వాలంటే ఇప్పటివరకు ప్రభుత్వం నుండి చలనం లేదు. గ్రూప్1 అంశంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత లేక ఆగం పట్టిస్తుంది. ఆకరికి గురుకులాల సీట్లు అమ్ముకుంటున్న దౌర్భాగ్యమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కానీ నిరుద్యోగ విద్యార్థులను పెయిడ్ ఆర్టిస్టులు అని అనడం సిగ్గుచేటు. నిరుద్యోగుల సమస్యలను ఎత్తిచూపుతున్న జర్నలిస్ట్ లను నకిలీ జర్నలిస్ట్ ల ముద్రలు వేస్తున్నారు. ప్రెస్ క్లబ్ లను క్లబ్ పబ్ లు అని అవమానించాడు. కానీ, ఇంతవరకు మీడియా పెద్దలు సైతం అలా అనడం ఏంటని నిలదీయకపోవడం దారుణం. ఆ రోజు తమ ప్రభుత్వం రావడానికి కృషి చేసి నిరుద్యోగ యువత నాడు దేవుళ్ళ లెక్క చూశారు. కానీ, నేడు మాకిచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నిస్తే దయ్యాల లెక్క చూస్తున్నారు. నాడు అసెంబ్లీలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , హరీష్ రావు జాబ్ జ్యాలెండర్ పై చర్చకు పట్టుబడితే డిప్యూటీ సీఎం బట్టి దాటవేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తుందని నమ్మకం లేక అశోక్ నగర్ ఖాళీ అవుతుంది. ఇప్పటికైనా వెంటనే జాబ్ లతో కూడిన జాబ్ జ్యాలెండర్ విడుదల చెయ్యాలి. అర్హులైన నిరుద్యోగులకు అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల లోపే నిరుద్యోగ భృతి ఇవ్వాలి. జీవో 46, 29 పై పోరాడుతున్న సందర్భంగా ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు తొలగించాలి. దోమల గోడ, నాంపల్లి, అబ్జల్ గంజ్ లో అక్రమంగా అరెస్ట్ చెయ్యబడిన నిరుద్యోగ యువతపై ఎలాంటి అక్రమ కేసులు బనాయించకుండా వదిలేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఏనుగుల రాకేష్ రెడ్డి బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు

# ఎంపీడీవో చిత్రపటం ముందు శ్రద్ధాంజలి ఘటిస్తున్న సిబ్బంది

**-మృతి చెందిన ఎంపీడీవోకు ఘన నివాళి**

నల్లబెల్లి ఆగస్టు 12 తెలంగాణ పత్రిక

గతంలో నల్లబెల్లి ఎంపీడీవో గా విధులు నిర్వర్తించి ప్రస్తుతం మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం ఎంపీడీవో గా విధులు నిర్వర్తిస్తున్న తీగల శంకర్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందడంతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఎంపీడీవో రవి తో పాటు సిబ్బంది ఘన నివాళి అర్పించారు. అనంతరం ఎంపీడీవో రవి మాట్లాడుతూ మృతి చెందిన ఎంపీడీవో శంకర్ కుటుంబాని కి భగవంతుడు ధైర్యాన్ని నింపాలని ఆయన కోరారు రెండు నిమిషాలు మౌనం పాటించి మృతి చెందిన ఎంపీడీవో చిత్రపటం ముందు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్ అబిద్ అలీ ఈజిఎస్ ఏపీవో వెంకటనారాయణ కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు..

# గ్రంథాలయంకు పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు




సత్తుపల్లి, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)

ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్ లో గల బండి పార్థసారధి రెడ్డి గ్రంథాలయం కు డిఎస్ సి , సివిల్స్, బీఈడీ విద్యార్థిని, విద్యార్థుల కు విజ్ఞాన పరమైన రీడింగ్ బుక్స్ ను మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకుర్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామం లో ఇటీవల మరణించిన కీ.శే. లు పాలకుర్తి నాగేశ్వరరావు కుటుంబాన్ని మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరామర్శించారు. అనంతరం నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల, పట్టణ, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# డ్రైనేజి పనులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామం లో అంబేద్కర్ కాలనీ నుండి నర్సింగ్ కాలేజీ వరకు నిర్మాణం జరుగుతున్న డ్రైనేజి పనులను మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం, పట్టణం, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థినులకు పుస్తకాలు అందజేసిన మట్టా దంపతులు



సత్తుపల్లి, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని కిష్టారం గ్రామం వద్ద గల ప్రభుత్వ జూనియర్ నర్సింగ్ కాలేజీ విద్యార్థినలకు ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుస్తకాలు అందజేశారు. అనంతరం ఇటీవల నర్సింగ్ కోర్స్ పరీక్ష ఫలితాలలో 94% సాధించిన సందర్భంగా నర్సింగ్ విద్యార్థినులను, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ని ఉపాధ్యాయులను అభినంధించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లైఫ్ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణ పరిధిలోని కాకర్లపల్లి రోడ్ లో షేక్ ఖాసీం ఓల్డ్ కిడ్స్ కేర్ హాస్పిటల్ నందు నూతన లైఫ్ కేర్ హాస్పిటల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొహమ్మద్ ఖాదర్ కుటుంబాన్ని పరామర్శించిన

**-టీజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్**

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 12(తెలంగాణ పత్రిక)



హెూతి బి గ్రామానికి చెందిన మొహమ్మద్ ఖాదర్ అనారోగ్యంతో ఈరోజు పొద్దున మృతి చెందగా విషయం తెలుసుకొని హెూతి బి గ్రామంలో వారి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

## పంచాయతీ కార్యదర్శి కి అండగా నిలిచిన పే బ్యాక్ సొసైటీ



జైపూర్ ఆగస్టు 12 తెలంగాణ పత్రిక:

జైపూర్ మండలం టేకుమట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణి గత నెల 25వ తారీఖున రోడ్డు ప్రమాదంలో గాయపడింది శ్రావణి చికిత్స కోసం జిల్లాలో గల ప్రభుత్వ ఉద్యోగులు తమ వంతు ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారుదమంగళవారం రోజున శ్రావణిని వాళ్ల స్వగృహంలో పరామర్శించిన సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్ రావు పే బ్యాక్ సొసైటీ సభ్యుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పే బ్యాక్ సొసైటీ, మంచిర్యాల జిల్లా వ్యవస్థాపకులు దాసరి వెంకట రమణ, జాడి రామ్ కుమార్ మాట్లాడుతూ.. ఆపద సమయంలో శ్రావణి చికిత్స కోసం మద్దతుగా నిలిచిన జిల్లాలోని ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో మంది ఉద్యోగులు తమ దాతృత్వం చాటారని, వారి ఆర్థిక సహాయం వల్లనే శ్రావణి తగిన సమయంలో మంచి చికిత్స పొందగలిగారని వాళ్ళ సహాయం మరువలేనిదని చెప్పారు. ఈ దాతృత్వ కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యోగులు శాఖలకు అతీతంగా స్పందించారని, వేరే జిల్లాల్లో పని చేస్తున్న ఉద్యోగులు సైతం ముందుకు వచ్చారని హర్షం వ్యక్తం చేశారు. ఇక ముందు కూడా మంచిర్యాల జిల్లాలో పని చేస్తున్న ఏ ఉద్యోగికి అయినా సరే ఆపద వచ్చినప్పుడు పే బ్యాక్ సొసైటీ ఖచ్చితంగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ దాసరి నరేందర్, పంచాయతీ కార్యదర్శులు సుమన్, సాయి మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## భీమవరం బ్రిడ్జిని సందర్శించిన- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**-నీటి ప్రవాహం పై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 12:





మూసి నీటి ప్రవాహం వల్ల కేతేపల్లి మండలం భీమారం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే పై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు.మంగళవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి మూసి డ్యామ్ ను సందర్శించారు.నీటిపారుదల శాఖ ,ఇంజనీరింగ్ అధికారులతో మూసి ప్రాజెక్టు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, అలాగే ప్రాజెక్టు వద్ద ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా గేట్లకు సంబంధించి, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.ప్రస్తుతం ప్రాజెక్టు నుండి బయటికి పంపిస్తున్న నీటి వివరాలను అడగగా 13000 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామం వద్ద ఉన్న లో లెవెల్ కాజ్ వే ను తనిఖీ చేశారు.మూసి నుండి ఎక్కువ నీరు విడుదల చేసినా, లేదా ఎగువ ప్రాంతాలలో కురిసే వర్షం కారణంగా నీటి ప్రవాహం ఎక్కువైతే కాజ్ వే పై నుండి నీరు ప్రవహిస్తుందని, 20 వేల క్యూసెక్కులు మూసి నుండి వదిలినప్పుడు మాత్రమే సమస్య ఉత్పన్నం అవుతుందని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్,ఎస్ పి లు స్పందిస్తూ భీమారం లో లెవెల్ కాజ్ వే గుండా ప్రయాణం చేసే వారిని అవసరమైతే ముందుగానే అప్రమత్తం చేయాలని,భీమారం, కొప్పోలు నుండి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వరద ప్రవాహం పెరిగినప్పుడు అవసరమైతే కాజ్ వే పై రాకపోకలు నిలిపివేసి పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మూసి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ .వెంకటరమణ, డిఇ చంద్రశేఖర్, జేఈ లు కీర్తి,కేతేపల్లి డి ఇ వాణి, ఎంపిడిఓ శ్రీనివాస సాగర్, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

## సెక్యూరిటీ అధికారులు జాగ్రత్తలు పాటించాలి

**-భద్రత, పరిరక్షణ గురించి అవగాహన కల్పించిన డిఎస్పి రవీందర్ రెడ్డి.**

మణుగూరు ఆగష్టు 12, తెలంగాణ పత్రిక.





సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్ కాలనీలలో అధికారులు, కార్మికులు నివాసముండే ప్రాంతాల్లో చోరీలతో పాటు నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి కోరారు. మంగళవారం డిఎస్పి కార్యాలయంలో జరిగిన హెవీ వాటర్ ప్లాంట్, బి టి పి ఎస్ సింగరేణి సెక్యూరిటీ అధికారులు పోలీసు సిబ్బంది అత్యవసర సమావేశంలో ముఖ్య అతిథిగా డిఎస్పి రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం సెక్యూరిటీ సిబ్బందితో పర్యవేక్షించాలని, కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని సూచించారు. అలాగే ఇటీవల హెవీ వాటర్ ప్లాంట్ కాలనీలో చోరీలు విఫలయత్నానికి సంబంధించిన ఘటనల గురించి ఈ సందర్భంగా చర్చించారు., తాళాలు వేసిన ఇళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రాత్రి సమయంలో విధులు నిర్వర్తించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండే విధంగా ఇంచార్జులు ప్రత్యేక చర్యలు చూసుకోవాలని పేర్కొన్నారు. సింగరేణి, బీటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్ పరిధిలో మరియు కాలనీలలో అత్యాధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని డీఎస్పీ రవీందర్ రెడ్డికోరారు. కార్యక్రమంలో హెవీ వాటర్ ప్లాంట్, బి టి పి ఎస్, సింగరేణి సెక్యూరిటీ అధికారులు, అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, మణుగూరు సిఐ పాటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఔషాద మొక్కలతోనే అందరికి ఆరోగ్యం

**-రిటైర్డ్ ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రఫీయుద్దీన్**

గరిడేపల్లి ఆగస్టు 12, తెలంగాణ పత్రిక





గరిడేపల్లి మండల కేంద్రంలో ని గడ్డిపల్లి గ్రామం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోముఖ్య అతిథిగా రిటైర్డ్ పారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమూద్ రఫియుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ ఔషద మొక్కలతోనే అందరికి ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థిని విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఔషద మొక్కలను పెంచు విధానం వాటిని ఎలా కాపాడు కోవాలి,మన చుట్టుపక్కల ఉన్న మొక్కలను ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశాలను విద్యార్థులు నిత్యం ఊయోగించే మొక్కల ఉపయోగాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించే యంగ్ ఎంగ్ ఎర్త్ లీడర్స్, స్కూల్ ఎర్త్ క్లబ్ కమిటీలో పనితీరును వారు చేసే కార్యక్రమాల గురించి కూటమి నాయకులకు గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. నాగరాజు, విష్ణువర్ధన్, శ్రావణ్ కుమార్, శివకృష్ణ, మల్లికార్జున్ రెడ్డి, ప్రమీల, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, స్కూల్ ఎర్త్ క్లబ్, ఎంగ్ ఎర్త్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాన్కూర్ గ్రామ పంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

**-డి. వెంకటేశ్వరరావు**

జైపూర్ ఆగస్టు 12 తెలంగాణ పత్రిక :





జైపూర్ మండలంలోని కాన్కూర్ గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి ఈ సందర్భంగా ఆయన మంగళవారం రోజున వాడ వాడల తిరుగుతూ గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, రోడ్డు ప్రక్కన పిచ్చి మొక్కలు చూసి పంచాయితీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రతీరోజూ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శి కి సూచించడం జరిగింది. షాపుల యజమానులు ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను రోడ్డు ప్రక్కన పడవేయవద్దని, డస్ట్ బిన్ వాడాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ లో కంపోస్టు ఎరువు తయారు చేయాలని, స్మశాన వాటిక పరిశుభ్రంగా ఉంచాలని, పల్లె ప్రకృతి వనం మొక్కలను సంరక్షించాలని సూచించారు. త్రాగు నీటి వాటర్ ట్యాంకు లను పరిశీలించి క్లోరినేషన్ చేయించి శుభ్రమైన నీటిని మాత్రమే సరఫరా చేయాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా సరిపడా బ్లీచింగ్ పౌడర్, బై లార్వా నిల్వ ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి సూచించడం జరిగింది. అనంతరం, గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంను సందర్శించి ఓటర్ లిస్టు మెర్జింగ్ ప్రక్రియను పరిశీలించి తప్పులు లేకుండా మెర్జింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, పి ఎ ఐ డేటాను పంచాయితి కార్యదర్శుల సంతకంతో సేకరించాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా పంచాయితి అధికారి డి. వేంకటేశ్వర రావు, ఎంపీఓ శ్రీపతి బాపు రావు, ఇందారం పంచాయతీ కార్యదర్శి ఏ.సుమన్, కాన్కూర్ పంచాయతీ కార్యదర్శి బి.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.